www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 21 శనివారం | జూన్, 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 276
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

పెళ్లి కాకుండానే 100 మందికి పైగా సంతానం

◆ టెలిగ్రామ్ సీఈఓ పావెల్ దురోవ్



4

కారుణ్య మరణానికి యూకే గ్రీన్ సిగ్నల్..!

◆ బిల్లుకు యూకే పార్లమెంట్ ఆమోదం

2

పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయా?

◆ ఇరాన్,ఇజ్రాయిల్ యుద్ధం

9

నేస్తాల అక్షర యజ్ఞం

10

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హోటల్‌కు రమ్మన్నాడు?

నటి శ్రీరెడ్డి ఆరోపణ

2

ఏపీలో 3 రోజులు వర్షాలు

◆ వాతావరణ శాఖ హెచ్చరిక

2

కాస్మెటిక్ సర్జరీ వికటించి గాయని మృతి

మొజాంబిక్ గాయని, ఇన్ఫ్లుయెన్సర్ మృతి

2

యోగాంధ్రకు ప్రధాని మోదీ

2

- ◆ యోగాంధ్రలో మోదీ పాల్గొననున్న అద్భుత వేడుక
- ◆ విశాఖ: యోగా కారిడార్‌తో చరిత్ర సృష్టికి సిద్ధం
- ◆ భోగాపురం వరకు 26 కిలోమీటర్ల యోగా మార్గం
- ◆ 3 లక్షల మంది పాల్గొనబోతున్న మహా కార్యక్రమం
- ◆ "ఒక భూమి.. ఒక ఆరోగ్యం" యోగా 2025 థీమ్
- ◆ గిన్నిస్ రికార్డుల బాటలో విశాఖ యోగా వేడుక
- ◆ పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేసిన ఏపీ సర్కార్
- ◆ పీఎంకు సీఎం,డిప్యూటీ సీఎం ఘనస్వాగతం

విశాఖపట్నం నవభూమి బ్యూరో: యోగా అనేది కేవలం శరీర వ్యాయమమే కాదు.. ఇప్పుడు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్న ఒక ఘనమైన కార్యక్రమం. యోగా సంగం 2025 పేరుతో ఆయుష్ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోన్న యోగా వేడుకకు భారత్ సిద్ధమైంది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు భారత్‌లో లక్షకు పైగా వేదికలు, కొన్ని లక్షల మంది ఈ వేడుకలో పాల్గొనేందుకు తరలి వస్తున్నారు. చరిత్ర గర్వగా చెప్పుకునేలా శ్వాస, శరీరం, సఖ్యత ఒకే గొడుగు కిందకు రానున్నాయి.

కొండాపై హైకమాండ్ గుస్సా!?

2

- ◆ కొండా మురళికి వ్యతిరేకంగా ఒక్కటైన ఎమ్మెల్యేలు
- ◆ మురళి వ్యాఖ్యలపై చర్యలకు అధిష్టానానికి ఫిర్యాదు
- ◆ వరంగల్ కాంగ్రెస్‌లో ముసలంపై సీఎం ఆరా
- ◆ కొండా వ్యాఖ్యలు,సమావేశంపై నివేదిక కోరిన ఇన్‌ఛార్జి

వరంగల్-నవభూమిబ్యూరో

తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వరంగల్ జిల్లాలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. పార్టీ నేతలు కొండా మురళీకి వ్యతిరే కంగా సమావేశం అయ్యారు. హైకమాండ్‌కు మురళీ పైన ఫిర్యాదు చేసారు. పార్టీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఢిల్లీలో ఉన్న సీఎం ఈ పరిణామాల పైన ఆరా తీసినట్లు సమాచారం. అటు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్ ఈ వ్యాఖ్యలు.. సమావేశాల పైన నివేదిక కోరినట్లు తెలుస్తోంది. ఇటు మురళీ పై పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్

ఈఎన్సీ అనిల్‌పై బదిలీ వేటు

మేడిగడ్డ కుంగుబాటు ఎఫెక్ట్

2

- ● నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ (జనరల్) జి. అనిల్ కుమార్ బదిలీ
- ● ఎలాంటి పోస్టింగ్ చూపకుండా ప్రభుత్వానికి రిపోర్ట్ చేయాలని ఆదేశం
- ● మేడిగడ్డ బ్యారేజీ గ్రౌటింగ్ అంశంలో ప్రభుత్వ ఆగ్రహమే కారణం
- ● అనిల్‌కుమార్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సర్కార్

హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ జి.అనిల్ కుమార్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయనకు తదుపరి పోస్టింగ్ ఎక్కడా కేటాయించకుండా, తక్షణమే ప్రభుత్వానికి రిపోర్టు చేయాల్సిందిగా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆకస్మిక బదిలీ వెనుక మేడిగడ్డ ఆనకట్ట గ్రౌటింగ్‌కు సంబంధించిన వివాదమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీకి గ్రౌటింగ్ పనులు చేపట్టడం వల్ల, నిర్మాణానికి సంబంధించిన సమగ్రమైన పరీక్షలు నిర్వహించేందుకు వీలు లేకుండా పోయిందని జాతీయ ఆనకట్టల భద్రతా అథారిటీ (ఎన్డీఎస్ఏ) నిపుణుల కమిటీ తన తుది నివేదికలో స్పష్టం చేసినట్లు సమాచారం. ఎవరి ఆదేశాల మేరకు ఈ గ్రౌటింగ్ పనులు చేపట్టారనే అంశంపై ప్రభుత్వం అనిల్ కుమార్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ అంశం ముఖ్యమంత్రి, మంత్రుల స్థాయి సమావేశంలో కూడా చర్చకు వచ్చినట్లు

స్విస్ బ్యాంకుల్లో మూడింతలు పెరిగిన భారతీయుల డబ్బు..

2

- ● 2021 తర్వాత తొలిసారిగా.. తాజా నివేదిక వెల్లడి
- ● స్విస్ బ్యాంకుల్లో భారతీయుల నగదు డిపాజిట్లు 37,600 కోట్లు
- ● ఆర్థిక సంస్థల ద్వారా వచ్చిన నిధులే వృద్ధే పెరుగుదలకు కారణం

స్విట్జర్లాండ్-నవభూమిబ్యూరో: స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లు మూడు రెట్లు పెరిగినట్టు తాజా నివేదిక వెల్లడించింది. స్విట్జర్లాండ్ కేంద్ర బ్యాంక్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.., 2024లో స్విస్ బ్యాంకుల్లో భారతీయుల నగదు డిపాజిట్లు మూడింతలు పెరిగి 3.5 బిలియన్ స్విస్ ఫ్రాంకులకు (సుమారు 37,600 కోట్లకు) చేరింది. ఈ పెరుగుదలకు ప్రధానంగా స్థానిక శాఖలు, ఇతర ఆర్థిక సంస్థల ద్వారా వచ్చిన నిధులే వృద్ధే కారణం. అయితే, ప్రత్యక్షంగా కస్టమర్ ఖాతాలలో ఉన్న నగదు కేవలం 11 శాతం మాత్రమే పెరిగి 346 మిలియన్ స్విస్ ఫ్రాంకులు (సుమారు 3,675 కోట్లు)లిలికి చేరుకుంది. ఇది మొత్తం నిధులలో దాదాపు పదో వంతు మాత్రమే.

స్విస్ గణాంకాల ప్రకారం 2023లో భారతీయుల డిపాజిట్లు గణనీయంగా తగ్గి.. ఇప్పుడు తిరిగి పెరుగుదల నమోదుచేశాయి. 2023లో వ్యక్తులు, కంపెనీలు స్విస్ బ్యాంకుల్లో దాచుకున్న నగదు 70 శాతం తగ్గి, నాలుగేళ్ల కనిష్ఠం 1.04 బిలియన్ స్విస్ ఫ్రాంకులకు పడిపోయింది. కానీ 2024లో ఈ మొత్తం మళ్లీ

బల్కంపేట ఎల్లమ్మకు నీతా అంబానీ కోటి విరాళం

2

- ● ఆలయ బ్యాంక్ ఖాతాలో జమ అయిన విరాళం మొత్తం
- ● ఈ ఏడాది ఏప్రిల్ 23న ఆలయాన్ని దర్శించిన నీతా అంబానీ తల్లి, సోదరి
- ● దేవస్థానం అభివృద్ధికి సహకరించాలని కోరిన అప్పటి ఈఓ
- ● విరాళం సొమ్ముతో నిత్యాన్నదానం ఏర్పాటు చేస్తామన్న ప్రస్తుత ఈఓ

హైదరాబాద్-నవభూమిబ్యూరో: హైదరాబాద్‌లోని ప్రసిద్ధ బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ దేవస్థానానికి రిలయన్స్ ఇండస్ట్రీస్

యుద్ధం..అనర్థం

2

- ● ఉక్రెయిన్‌తో యుద్ధం - రష్యా ఆర్థిక సంక్షోభానికి నాంది
- ● అంతర్జాతీయ ఆంక్షల దెబ్బ - దిగజారుతున్న ఆదాయం
- ● ద్రవ్యోల్బణం అదుపులోకి రాకపోవడం - ప్రజలపై భారం
- ● వడ్డీ రేట్ల పెంపు - పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం
- ● మందగించిన ఆర్థిక వృద్ధి - డేటాలో స్పష్టమైన సంకేతాలు
- ● రక్షణ ఖర్చుల పెరుగుదల - సామాజిక రంగాల తక్కువ ప్రాధాన్యత
- ● విదేశీ పెట్టుబడులకు చెక్ - వ్యాపార వాతావరణం మందగింపు
- ● మానవ వనరుల వలస - కార్మికుల కొరతతో పరిశ్రమలకు దెబ్బ
- ● కేంద్ర బ్యాంక్ ఆస్తుల ఫ్రీజ్ - రష్యా ఆర్థిక విధానాలకు అడ్డంకి
- ● భవిష్యత్ పట్ల ఆందోళన - రష్యా తిరిగి కోలుకోవడం కష్టమేనా?

మాస్కో-నవభూమిబ్యూరో

రష్యా ఆర్థిక వ్యవస్థ సంక్షోభపు అంచుల్లోకి చేరుకుంది. 2022 నుండి ఉక్రెయిన్‌పై సైనిక దాడితో విరుచుకుపడుతోంది రష్యా. ప్రస్తుతం రష్యా ఆర్థిక వ్యవస్థ గడ్డు పరిస్థితుల్లో ఉందని దేశ ఆర్థిక మంత్రి మాగ్జిమ్ రెషెట్నికోవ్ తెలిపారు. సెయింట్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక వేదికలో ఆయన ఈ కీలక విషయాలను వెల్లడించారు. దీనిపై రష్యా త్వరితగతిన చర్యలు తీసుకోకపోతే ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుందని తర్వాత తిరిగి లేవడం కష్టమని హెచ్చరించారు.

మహమ్మారి నుండి రష్యన్ ఆర్థిక వ్యవస్థ మాంద్యం వైపు అడుగులు వేస్తూనే ఉంది. గత మూడు సంవత్సరాలుగా రెండు దేశాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. దీనికి తోడు ప్రపంచ దేశాలు విధించిన ఆంక్షల వల్ల ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా ప్రభావితం కావడం మొదలైంది. ఉక్రెయిన్‌తో యుద్ధం వల్ల ద్రవ్యోల్బణం బాగా పెరిగింది. ఈ యుద్ధం కారణంగా ద్రవ్యోల్బణం అదుపులో ఉండేదుకు వడ్డీ రేట్లు పెంచడం జరిగింది. అయినా సరే ద్రవ్యోల్బణం 2024లో 9.5 శాతం ఉండగా.. 2025లో 9.8 శాతంగా ఉంది.

కాగా 2022 తర్వాత ఈ నెలలో రష్యా వడ్డీ రేట్లను తగ్గించింది. దీని వల్ల రుణం తీసుకునే ఖర్చు 21

ఏపీలో మహిళలకు ఉచిత బస్సు

- ● ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రారంభం
- ● ఎన్నికల హామీగా ఇచ్చిన సూపర్ సిక్స్‌లో మరోహామీ అమలు దిశగా అడుగులు
- ● పీఎం ఈ-బస్ పథకం కింద 750 బస్సులకు కేంద్రం ఆర్థిక సహకారం
- ● రాష్ట్రంలో 11 ప్రధాన నగరాల్లో విద్యుత్ బస్సుల వినియోగానికి సన్నాహాలు
- ● సీఎస్ విజయానంద్ నేతృత్వంలో ఆరుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీ
- ● బస్సుల కొనుగోలు ప్రక్రియను ఆగస్టు 15లోపు పూర్తి చేయాలని లక్ష్యం

అమరావతి-నవభూమిబ్యూరో

ఏపీలో కూటమి ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన మరో సూపర్ సిక్స్ హామీ అమలుకు సిద్ధమవుతోంది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తామన్న హామీని అమలు చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి ఈ కీలక సూపర్ సిక్స్ పథకం అమలు చేస్తామని ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రకటన కూడా చేశారు. ఈ నేపథ్యంలో పథకం అమలుకు ముందే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పీఎం ఈ-బస్ సేవా పథకం కింద రాష్ట్రాలకు విద్యుత్ బస్సులు సమకూర్చుకునేందుకు కేంద్రం సాయం చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 11 నగరాల్లో విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకోసం సీఎస్ విజయానంద్ అధ్యక్షతన మరో ఆరుగురు సభ్యులతో కలిపి ఓ స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఇంధన, మున్సిపల్, రవాణా, ఆర్థిక, పరిశ్రమల శాఖల కార్యదర్శులకు ఇందులో చోటు కల్పించింది. ఈ స్టీరింగ్ కమిటీ రాష్ట్రంలోని 11 నగరాల్లో విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టే అంశంపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటుంది. రాష్ట్రానికి కేంద్రం కేటాయించిన 750 విద్యుత్ బస్సుల్ని కొనుగోలు చేసేందుకు ఈ కమిటీ ప్రతిపాదనలు చేయనుంది.

వీటి ఆధారంగా కేంద్రం బస్సుల కేటాయింపుకు ఆమోద ముద్ర వేస్తుంది. అనంతరం ఈ బస్సుల్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం సాయంతో కొనుగోలు చేస్తుంది. ఈ మొత్తం ప్రక్రియను ఆగస్టు 15 లోపు అంటే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమల్లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

ఏపీ సర్కార్‌కు ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీసులు

2

- ◆ కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసిన దారుణం
- ◆ అప్పు తిరిగి చెల్లించలేదన్న ఆరోపణతో దాడి
- ◆ పిల్లల సమక్షంలోనే మహిళపై మానవత్వహీనంగా ప్రవర్తన
- ◆ మీడియా కథనాల ఆధారంగా ఎన్‌హెచ్‌ఆర్సీ సుమోటో విచారణ
- ◆ ఏపీ సీఎస్, డీజీపీకి మానవ హక్కుల కమిషన్ నోటీసులు
- ◆ 2 వారాల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశం
- ◆ ప్రభుత్వ స్పందనతో నిందితుడి అరెస్టు, 5 లక్షల పరిహారం

కుప్పం-నవభూమి ప్రతినిధి: ఏపీలోని చిత్తూరు జిల్లా కుప్పంలో తాజాగా ఓ మహిళ భర్త అప్పు తీర్చలేదనే కారణంతో ఆమెను ఓ వడ్డీ వ్యాపారి చెట్టుకు కట్టేసి ఆమె పిల్లల ముందే కొట్టిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై ప్రభుత్వం అదే రోజు స్పందించి చర్యలు తీసుకున్నా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఈ ఘటనపై ఏపీ సర్కార్ కు జాతీయ మానవహక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ దారుణంపై వివరణ ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ నెల 16న కుప్పం మండలం నారాయణపురం గ్రామంలో తన భర్త రుణం తిరిగి చెల్లించకపోవడంతో వడ్డీ వ్యాపారి ఒక మహిళను చెట్టుకు కట్టేసి ప్రజల సమక్షంలో కొట్టాడని మీడియా లో వచ్చిన కథనాలను జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా విచారణకు స్వీకరించింది. మీడియా కథనాలను జాతీయ మానవ హక్కుల కమిషన్ స్వయంగా పరిశీలించినట్లు పీఐబీ ఓ ప్రకటనలో తెలిపింది. మీడియా కథనాలు వాస్తవం అయితే తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘన జరిగినట్లేనని కమిషన్ తెలిపింది. ఈ నేపథ్యంలో కుప్పం ఘటనపై రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీష్ గుప్తాకు నోటీసులు జారీ చేసింది.

బాధితురాలి భర్త దాదాపు మూడు సంవత్సరాల క్రితం స్థానిక వడ్డీ వ్యాపారి నుండి రూ.80,000 అప్పు తీసుకున్నాడు. కానీ దానిని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యాడు. అతను గ్రామంలోని ఇతరుల నుంచి కూడా అప్పులు తీసుకున్నాడు. అతను అప్పులు తిరిగి చెల్లించలేక గ్రామాన్ని వదిలి

ఆర్టీఏలో కమాండ్ కంట్రోల్ సెంటర్.. ఇకపై ఈజీగా ప్రజా రవాణా వాహనాల ట్రాకింగ్!

హైదరాబాద్-నవభూమి: ప్రజా రవాణాలో భాగమైన పలు వాహనాల కదలికలను ఎప్పటికప్పుడు పసిగట్టేందుకు.. పోలీస్ కమాండ్ కంట్రోల్ తరహాలో ఆర్టీఏలో కూడా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఖైరతాబాద్‌లోని రవాణా కమిషనర్ కార్యాలయంలో ఈ సెంటర్ ఏర్పాటుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. మహిళా ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని పటిష్ట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని గతంలోనే ప్రతిపాదించారు. దీంతో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు, దాని పర్యావసానాలపై రవాణాశాఖ దృష్టి సారించింది.

'వెహికల్ లోకేషన్ ట్రాకింగ్ వ్యవస్థ' ద్వారా వాహనాల కదలికలను ఈ కమాండ్ కంట్రల్ సెంటర్ నుంచి నమోదు చేస్తారు. ఏవైనా ఇబ్బందిరకర పరిస్థితులు తలెత్తినప్పుడు ఆ వివరాల ఆధారంగా చర్యలు తీసుకొనేందుకు అవకాశం ఉంటుంది. అలాగే ప్రయాణికుల భద్రతకు ప్రమాదం వాటిల్లినట్లు తెలిసినా వెంటనే అప్రమత్తమయ్యేందుకు అవకాశం ఉంటుందని ఆర్టీఏకు చెందిన అధికారులు చెప్పారు. ఆర్టీసీ బస్సులతోపాటు, ప్రైవేట్ బస్సులు, వ్యాన్లు, క్యాబ్లు, మ్యాక్సిక్యాబులు, మినీబస్సులు తదితర అన్ని కేటగిరీలకు చెందిన వాహనాలను ఆర్టీఏ నిఘా చట్రంలోకి తేనున్నారు. రవాణాశాఖలో నమోదైన ప్రతి ప్రజారవాణా వాహనాన్ని ఈజీగా ట్రాక్ చేసేందుకు ఈ సెంటర్ పని చేస్తుందని అధికారులు అంటున్నారు.



రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో కొనసాగుతున్న ప్రవేశాలు..

హైదరాబాద్-నవభూమి: తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో ప్రవేశాల ప్రక్రియ ప్రస్తుతం చురుగ్గా కొనసాగుతోంది. ఆరో తరగతితో పాటు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో కూడా సీట్లు అందుబాటులో ఉన్నాయని మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారి వెల్లడించారు. ఈ ఆధునిక ప్రభుత్వ విద్యా సంస్థలు గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ విద్యను అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాయి. విద్యార్థులు తమకు సమీపంలోని మోడల్ స్కూళ్లను సందర్శించి.. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవాలని ఆయన సూచించారు. వినూత్న అభ్యాస విధానాలు..

విద్యారంగంలో వెనుకబడిన బ్లాకులలో ఉన్నత స్థాయి విద్యను అందుబాటులోకి తీసుకురావడం మోడల్ స్కూళ్ల ప్రత్యేకత. ఈ పాఠశాలలు కేవలం అకడమిక్ పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల సమగ్ర వికాసంపై దృష్టి పెడతాయి. బోధనా ప్రమాణాలను మెరుగుపరచడంలో భాగంగా.. ఆరో తరగతి, ఏడో తరగతి, ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా ఇంగ్లీష్ గ్రామర్ కోర్సును బోధిస్తున్నామని అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారి తెలిపారు. ఈ కోర్సు కోసం ప్రత్యేకంగా తయారు చేసిన పుస్తకాలను అందిస్తామని కూడా ఆయన పేర్కొన్నారు. ఆంగ్ల భాషలో పట్టు సాధించడం ద్వారా విద్యార్థులు ఉన్నత విద్యలో, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలలో మెరుగైన స్థానాన్ని పొందగలరు. మోడల్ స్కూళ్లలో అర్హత కలిగిన, అంకితభావం గల ఉపాధ్యాయులు ఉంటారు. తరగతి గదులు ఆధునిక సౌకర్యాలతో కూడి ఉంటాయి. ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, విశాలమైన ఆటస్థలాలు కూడా అందుబాటులో ఉంటాయి. ఇవి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యను అందిస్తాయి. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇది ఒక సువర్ణావకాశం. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది. మోడల్ స్కూళ్లు ఈ లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్యను పెంచడం ద్వారా.. ప్రభుత్వ విద్య పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలని ప్రభుత్వం ఆశిస్తోంది. చాలా మంది తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు అధిక ఫీజులు చెల్లించాల్సి వస్తుందని ఆందోళన చెందుతుంటారు. మోడల్ స్కూళ్లు వారికి నాణ్యమైన, సరసమైన విద్యను అందించే ప్రత్యామ్నాయాన్ని అందిస్తున్నాయి. పాఠశాల విద్యతో పాటు, మోడల్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు కూడా జరుగుతున్నాయి. ఇది విద్యార్థులు తమ పదవ తరగతి తర్వాత ఉన్నత విద్యను కొనసాగించడానికి ఒక మార్గాన్ని అందిస్తుంది. ఈ పాఠశాలల్లో అందించే సమగ్ర విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు విద్యార్థులను భవిష్యత్తులో వివిధ పోటీ పరీక్షలకు, ఉన్నత విద్యా సంస్థలలో ప్రవేశానికి సన్నద్ధం చేస్తాయి. తెలంగాణలో విద్యాభివృద్ధికి, ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించడానికి మోడల్ స్కూళ్లు ఒక ముఖ్యమైన సాధనంగా నిలుస్తున్నాయి.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నేనే..

అజారుద్దీన్ సంచలన ప్రకటన

హైదరాబాద్-నవభూమి: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల మరణించడంతో ఆ స్థానం ఖాళీ అయిన సంగతి తెలిసిందే. ఆరు నెలల్లోపు దీనికి ఉప ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పట్లో జూబ్లీహిల్స్ ఎన్నిక ఉండదని ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ అధికార పార్టీ సహా.. ఇతర పార్టీ నేతలు కూడా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై గురి పెట్టారు. ఆయా పార్టీలకు చెందిన పలువురు అభ్యర్థులు.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీ చేసేది తామే అని ఎవరికి వారు ప్రకటించుకుంటున్నారు. ఇలా ఉండగా.. తాజాగా ఈ జాబితాలోకి అజారుద్దీన్ కూడా చేరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయబోయేది తానే అని ఆయన స్వయంగా ప్రకటించుకున్నారు. ఈక్రమంలో గురువారం నాడు అజారుద్దీన్ బంజారాహిల్స్‌లోని తన నివాసంలో మీడియాతో ముచ్చటించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ చేసేది తానే అని స్పష్టం చేశారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో .. తనకు చివరి క్షణంలో టికెట్ కేటాయించారని గుర్తు చేసుకున్నారు. అయినా సరే.. తాను తీవ్రంగా కృషి చేసి.. చాలా తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయానని తెలిపారు. అలానే 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కూడా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో.. కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ ఓట్లు వచ్చింది జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచే అని తెలిపారు. ఈ సందర్భంగా అజారుద్దీన్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు తాను తీవ్రంగా ప్రయత్నిస్తున్నాను అని తెలిపారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్లీ చాలా బలంగా ఉందని.. రానున్న ఉప ఎన్నికలో పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకే వస్తుందని.. తప్పకుండా విజయం సాధిస్తానని అజారుద్దీన్ ధీమా వ్యక్తం చేశారు. అజరుద్దీన్ ప్రకటనపై టీపీసీసీ నేత మహేశ్‌కుమార్ స్పందిస్తూ ఆయనకు అలా చెప్పుకునే అవకాశముందని, పార్టీ మాత్రం ఎవరినీ నిర్ణయించలేదన్నారు.

బల్కంపేట ఎల్లమ్మకు నీతా అంబానీ కోటి విరాళం

(1వపేజీ తరువాయి) అధినేత ముఖేశ్ అంబానీ అర్ధాంగి నీతా అంబానీ కోటి రూపాయల భారీ విరాళాన్ని అందజేశారు. ఈ విరాళం బుధవారం నాడు దేవస్థానం బ్యాంక్ ఖాతాలో జమ అయింది.

ఈ ఏడాది ఏప్రిల్ 23న నీతా అంబానీ తల్లి పూర్ణిమ దలాల్, సోదరి మమతా దలాల్ బల్కంపేట ఆలయాన్ని సందర్శించారు. ఆ సమయంలో వారు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ సందర్భంగా అప్పటి ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) కృష్ణ వారికి ఆలయ ప్రాముఖ్యతను, విశిష్టతను వివరించారు. దేవస్థానం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించాలని ఆయన వారిని కోరారు. ఆలయ యాజమాన్యం చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన నీతా అంబానీ, ఇప్పుడు రూ. కోటి విరాళాన్ని అందించారు. ఈ విరాళం మొత్తాన్ని బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీతో ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆలయ ఈఓ మహేందర్‌గౌడ్ తెలిపారు.

కారుణ్య మరణానికి యూకే గ్రీన్ సిగ్నల్..!

లండన్-నవభూమి: యూకే ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. తీవ్ర అనారోగ్యానికి గురై.. ఎలాంటి చికిత్సకు స్పందించని వారికి కారుణ్య మరణం (యూథనేషియా) కల్పిస్తూ తీసుకొచ్చిన బిల్లుకు యూకే పార్లమెంట్ ఆమోదం తెలిపింది. యూకే పార్లమెంటులో ఈ బిల్లును ప్రవేశ పెట్టగా 314 మంది బిల్లును సమర్థించగా.. 291 మంది బిల్లును వ్యతిరేకించారు. దీంతో యూథనేషియా బిల్లు యూకే పార్లమెంట్ లో ఆమోదం పొందింది.

యూకే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తీవ్ర అనారోగ్యంతో బాధపడే 18 ఏళ్లు నిండిన వ్యక్తులు కారుణ్య మరణం(యూథనేషియా)

పొందేందుకు హక్కును కల్పిస్తూ తీసుకొచ్చిన బిల్లుకు యూకే పార్లమెంట్ ఆమోదం తెలిపింది. దీంతో ఈ బిల్లు హౌజ్ ఆఫ్ లార్డ్స్ సభకు వెళ్లింది. ఇక్కడ కూడా బిల్లుకు ఆమోదం లభిస్తే చట్టంగా మారుతుంది.

యూకేలో 18 ఏళ్లు పైబడిన రోగులు మరో 6 నెలల్లో మృతి చెందబోయో రోగులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని బిల్లులో పేర్కొన్నారు. ఈ బిల్లు తాజాగా యూకే పార్లమెంటులో ప్రవేశపెట్టగా 314 మంది బిల్లును సమర్థించగా.. 291 మంది బిల్లును వ్యతిరేకించారు. దీంతో యూథనేషియా బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందింది. ఈ బిల్లు ప్రకారం 18 ఏళ్లు నిండి.. 6 నెలల కంటే ఎక్కువ రోజులు జీవించే అవకాశం లేని వాళ్లు యూథనేషియాకు అప్లై చేసుకోవచ్చని బిల్లు సారాంశం.

పార్లమెంటులో ఈ బిల్లు ఆమోదం పొందగా.. ఈ బిల్లు హౌజ్ ఆఫ్ లార్డ్స్ సభకు వెళ్లింది. ఇక్కడ కూడా బిల్లుకు ఆమోదం లభిస్తే చట్టంగా మారుతుంది.

ఏపీలో మూడురోజులు వర్షాలు

అమరావతి-నవభూమి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించి మూడు వారాలు గడుస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు మాత్రం కురవలేదు. ఇప్పటికే వర్షాలు అనుకున్న దానికంటే ఎక్కువగా నమోదు అవుతాయని భావించినప్పటికీ చాలా ప్రాంతాలలో వర్షపాతం తక్కువగా నమోదయింది. ముఖ్యంగా కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో వర్షపాతం తక్కువగా నమోదయింది. ఏపీలో వర్షాలు అయితే తాజాగా రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తుంది. రానున్న రోజుల్లో రాష్ట్రం లోని మూడు ప్రాంతాలలో వర్షాలకు అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

ఆంధ్రప్రదేశ్ తో పాటు యానంలో కూడా రానున్న మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ జిల్లాలలో తేలికపాటి వర్షాలు రేపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి కృష్ణ, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పలనాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలలో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ మేరకు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తమ అధికారిక ఖాతా ద్వారా వెల్లడించింది. ఉత్తర, దక్షిణ కోస్తాలలో వాతావరణం ఇలా ఉత్తర కోస్తా, యానంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు ఒకటి రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈరోజు రేపు దక్షిణ కోస్తాలో కూడా తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. 40 నుండి

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హోటల్‌కు రమ్మన్నాడు?

- ఆ మాజీ ఎమ్మెల్యే పార్క్ హయత్ హోటల్‌లో పడుకోమని పిలిచాడు..
- నటి శ్రీ రెడ్డి సంచలన వ్యాఖ్యలు.. వీడియో వైరల్
- ఆర్మూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేపై శ్రీరెడ్డి ఆరోపణలు

హైదరాబాద్-నవభూమి: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపుతోంది. ఈ కేసులో తెలుగు రాష్ట్రాల్లోని పలువురు ప్రముఖుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించిన పాత వీడియోలు, ఇంటర్వ్యూలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారుతున్నాయి. తాజాగా టాలీవుడ్ నటి శ్రీ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అవుతున్నాయి. టాలీవుడ్ నటి శ్రీ రెడ్డి ఎప్పుడూ సంచలనాలకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది. ఆమె గతంలో చాలా సార్లు సంచలన వ్యాఖ్యలు చేసి మీడియాలో నిలిచింది. ఆర్మూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై ఆమె చేసిన ఆరోపణలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. ప్రస్తుతం నెట్టింట ఎక్కడ చూసినా ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించి పాత వీడియోలు, ఇంటర్వ్యూలు బయట వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పై నటి శ్రీ రెడ్డి ఓ టీవీ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూ ట్రెండింగ్ లోకి వచ్చింది. అయితే ఈ వీడియోలో నటి శ్రీ రెడ్డి.. మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై సంచలన ఆరోపణలు చేసింది.

" జీవన్ రెడ్డి ఒక ఫ్రాడ్. నన్ను వేధించాడు. తన వెనుక చాలా మంది ఉన్నారు. అమ్మాయిలను ఎప్పుడూ పార్క్ హయత్ హోటల్ కు రావాలని ఇన్ వైట్ చేసాడు. వెళ్లి కలిశాను. నేను స్లీపింగ్ ప్రొడ్యూసర్ అని చెప్పాడు. సినిమాల్లో బ్లాక్ మనీ పెడతాం. టాలీవుడ్ పెద్ద పెద్ద హీరోలంతా మేం చెప్పింది చేయాల్సి ఉంటుంది. మేం అధికారంలో ఉన్నాం కాబట్టి చేయాల్సిందే" అని శ్రీ రెడ్డి సంచలన ఆరోపణలు చేసింది.

ఆరోజు తాను కంఫర్ట్‌గా లేనని.. ఆయనను గుడ్డిగా నమ్మి పడుకోలేను కాబట్టి టైమ్ అడిగానని శ్రీ రెడ్డి తెలిపింది. తన ఫ్రెండ్స్ కూడా వెళ్లారని పేర్కొంది. అలా చాలా మంది అమ్మాయిలను వాడుకున్నారని శ్రీ రెడ్డి చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి. ఈ విషయంపై మాజీ ఎమ్మెల్యే ఏ విధంగా స్పందిస్తారో చూడాలి.

స్విస్ బ్యాంకుల్లో మూడింతలు పెరిగిన భారతీయుల డబ్బు..

(1వపేజీ తరువాయి) భారీగా పెరగడం గమనార్హం. 2021 తర్వాత అత్యధిక స్థాయిలో పెరగడం ఇదే మొదటిసారి. ఆ ఏడాది భారతీయుల బ్యాలెన్సులు 14 ఏళ్ల గరిష్ఠాన్ని తాకాయి. ఏకంగా 3.83 బిలియన్ స్విస్ ఫ్రాంకులకు చేరుకున్నాయి.

స్విస్ నేషనల్ బ్యాంకు గణాంకాల ప్రకారం కస్టమర్ డిపాజిట్లు 346 మిలియన్ స్విస్ ఫ్రాంకులు (2022లో 310 మిలియన్ల నుంచి స్వల్ప పెరుగుదల), ఇతర బ్యాంకుల ద్వారా 3.02 బిలియన్ ఫ్రాంకులు (2022లో 427 మిలియన్లు), అలాగే, ట్రస్ట్‌లు లేదా నిధులు ద్వారా 41 మిలియన్ ఫ్రాంకులు (2022లో 10 మిలియన్లు), బాండ్లు, సెక్యూరిటీల రూపంలో 135 మిలియన్ ఫ్రాంకులు (2022లో 293 మిలియన్లు ఉండగా.. 2024లో భారీగా పడిపోయింది)

2006లో దాదాపు 6.5 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లతో రికార్డు స్థాయికి చేరుకుని.. కొన్నేళ్లు మినహా 2011, 2013, 2017, 2020, 2021, 2022 , 2023 సంవత్సరాలతో సహా ఆ తర్వాత నుంచి తగ్గుముఖం పట్టింది. %హాచీదీ% ప్రకారం.. వ్యక్తులు, బ్యాంకులు, సంస్థల డిపాజిట్‌లతో సహా స్విస్ బ్యాంకులలోని భారతీయ కస్టమర్ల అన్ని రకాల నిధులను పరిగణనలోకి తీసుకుంటుంది. ఇందులో భారత్‌లో స్విస్ బ్యాంకుల శాఖల డేటా, అలాగే డిపాజిట్‌లు కానివి కూడా ఉన్నాయి. మరోవైపు, స్విస్ బ్యాంకులలో భారతీయులకు అత్యంత నమ్మకమైన బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్ స్థానిక బ్యాంకింగ్ గణాంకాలు దాదాపు 6 శాతం పెరుగుదలను నమోదుచేశాయి. కాగా, స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకొచ్చి.. పేదలకు పంచుతామని 2014 ఎన్నికల్లో బీజేపీ ప్రచారం చేసిన విషయం తెలిసిందే.

స్విస్ నేషనల్ బ్యాంక్ తెలిపిన గణాంకాలు అధికారికంగా బ్యాంకులు నివేదించినవి మాత్రమే. ఇవి నల్లధనానికి సంబంధించినవి కావు. అలాగే, ఈ గణాంకాలు ఇతర దేశాల సంస్థల పేర్లపై ఉన్న ఖాతాలను లేదా ఎన్ఆర్ఐల ఖాతాలను కూడా పరిగణనలోకి తీసుకోవు. బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్స్ (%దీ×ూ%) గణాంకాలు కూడా విడుదలయ్యాయి, ఇవి వ్యక్తుల డిపాజిట్లకు మరింత ఆధారం. ఈ లెక్కల ప్రకారం.. 2024లో భారతీయుల డిపాజిట్లు సుమారు 6 శాతం పెరిగి 74.8 మిలియన్ డాలర్లు (రూ. 650 కోట్లు)కి చేరాయి. 2023లో 25%, 2022లో 18%, 2021లో 8% తగ్గితే.. 2020లో 39% పెరిగింది. 2007లో గరిష్టంగా 2.3 బిలియన్ డాలర్లు (రూ. 9,000 కోట్లు) కావడం విశేషం.

యుద్ధం..అనర్థం

(1వపేజీ తరువాయి) శాతం నుండి 20 శాతానికి తగ్గింది. అయినప్పటికీ వ్యాపారవేత్తలు రుణాలు తీసుకోవడానికి వెనుకాడుతున్నారు. రష్యాలో అధిక వడ్డీ రేట్లు దేశంలో కొత్త పెట్టుబడులను నిరోధిస్తున్నాయని తెలుస్తోంది. తద్వారా దేశ ఆర్థిక వృద్ధి మందగిస్తోందని వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు.

2025 మొదటి త్రైమాసికంలో రష్యా ఆర్థిక వృద్ధి 1.4%కి పడిపోయింది. ఇది 2024లో 4.5% ఉండగా.. 2021లో 4.3% నుండి తగ్గింది. ఉక్రెయిన్ యుద్ధంపై విధించిన పాశ్చాత్య ఆంక్షల కారణంగా ఈ పతనం ఏర్పడింది. ఇది అధిక వ్యయంతో పాటుగా రష్యా ఆర్థిక సంక్షోభానికి దారితీసింది. 2025 నాటికి రష్యా రక్షణ వ్యయం దాని జీడీపీలో 8% మించిపోతుందని అంచనా వేశారు. ఇది సోవియట్ కాలం తర్వాత అత్యధిక స్థాయి అని గణాంకాలు చెబుతున్నాయి

ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా.. 2023లో రష్యా తన రక్షణ వ్యయాన్ని భారీగా పెంచింది. 2025లో రష్యన్ పార్లమెంట్ రూ. 10 లక్షల 67 వేల కోట్ల (126 బిలియన్ డాలర్లు) రక్షణ బడ్జెట్‌ను ఆమోదించింది. బడ్జెట్‌లో ఎక్కువ భాగం రక్షణ రంగానికి ఖర్చు చేస్తే, విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు వంటి ప్రాథమిక విషయాలకు డబ్బు ఎక్కడి నుంచి వస్తుందని పలువురు విశ్లేషకులు చెబుతున్నారు. దీనివల్ల విద్య, ఆరోగ్య సంరక్షణపై ఖర్చు తగ్గుతోందని నివేదికలు చెబుతున్నాయి.

ఈ పరిస్థితులు ఇలా ఉంటే.. 2022 ఉక్రెయిన్ దాడి తర్వాత రష్యన్ సెంట్రల్ బ్యాంక్‌కు చెందిన 300 బిలియన్ల డాలర్ల ఆస్తులను ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలు దేశాలు స్తంభింపజేశాయి. రష్యా సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ ఎల్విరా నబియుల్లినా మాట్లాడుతూ.. ఇక్కడి వ్యాపార పరిస్థితులు చూస్తుంటే.. మనం ఇప్పటికే మాంద్యం అంచున ఉన్నామని సూచిస్తున్నాయని అన్నారు. ఇక రష్యాలో అతిపెద్ద బ్యాంకు స్బేర్‌బ్యాంక్ మొదటి డిప్యూటీ సీఈఓ అలెగ్జాండర్ వేద్యాఖిన్ ఈ వారం రాయిటర్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. రష్యా యొక్క కఠినమైన ద్రవ్య విధానం ఆర్థిక వ్యవస్థకు మాంద్యం ప్రమాదాన్ని కలిగిస్తుందన్నారు.

దేశంలో బంగాళాదుంపలు, ఉల్లిపాయలు, ఇతర కూరగాయలు, గుడ్ల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. యుద్ధం కారణంగా చాలా మంది పౌరులు దేశం విడిచివెళ్లిపోతున్నారు. దీని వల్ల కార్మికుల కొరత ఏర్పడింది. మెరుగైన అవకాశాల కోసం ప్రజలు కూడా వలసపోతున్నారు. ఇది ఉత్పత్తిని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ఉక్రెయిన్‌పై దాడి కారణంగా 2024 వరకు 45 కి పైగా దేశాలు రష్యాపై ఆంక్షలు విధించాయి. రష్యా ఆర్థిక వ్యవస్థ చమురు, గ్యాస్ ఎగుమతిపై ఎక్కువగా ఆధారపడి ఉన్నందున ఎగుమతుల నుండి వచ్చే ఆదాయం పలు దేశాల ఆంక్షలతో భారీగా తగ్గింది. ఇవన్నీ రష్యా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడానికి కారణం అవుతున్నాయి.

యోగాంధ్రకు ప్రధాని మోదీ

(1వపేజీ తరువాయి) "ఒక భూమి.. ఒక ఆరోగ్యం కోసం యోగా" అనేది ఈ ఏడాది యోగా థీమ్‌గా ఉంది. ఇక ఈ సారి అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ప్రధాని నరేంద్ర మోదీ యోగాంధ్ర కార్యక్రమంలో స్వయంగా పాల్గొని యోగాసనాలు వేయనున్నారు. విశాఖలోని ఆర్కే బీచ్ నుంచి 26 కిలోమీటర్ల పొడవున అంటే భోగాపురం వరకు యోగా కారిడార్‌ను తయారు చేసింది ఏపీ ప్రభుత్వం.

విశాఖ చేరుకున్న మోడీ-బాబు, పవన్ ఘనస్వాగతం..!"

దాదాపు 3 లక్షల మంది యోగాసనాలు వేస్తారు. వరల్డ్ రికార్డులతో పాటు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో కూడా ఈ వేడుకకు చోటు దక్కనుంది.

ఏపీ సర్కార్‌కు ఎన్‌హెచ్ఆర్సీ నోటీసులు

(1వపేజీ తరువాయి) వెళ్లిపోయాడు. అప్పటి నుండి అతని భార్య రోజువారీ కూలీగా పనిచేస్తూ తనను, ముగ్గురు పిల్లలను పోషించుకుంటోంది. అలాగే వాయిదాలలో అప్పుల్ని చెల్లిస్తోంది. ఇదే క్రమంలో కుమారుడి స్కూల్లో టీసీ తీసుకునేందుకు వచ్చిన ఆమెను పట్టుకుని మునిస్వామి అనే వ్యాపారి చెట్టుకు కట్టేసి ఆమె పిల్లల ముందే కొట్టాడు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన ప్రభుత్వం నిందితుల్ని అరెస్టు చేసి ఆమెకు 5 లక్షలు పరిహారం కూడా ఇచ్చింది.

కొండాపై హైకమాండ్ గుస్సా!

(1వపేజీ తరువాయి) మురళీ వ్యాఖ్యలతో ఒక్క సారిగా నేతల మధ్య విభేదాలు బయటకు వచ్చాయి. మురళీ తాజాగా చేసిన వ్యాఖ్యల పైన పార్టీ నేతలు సమావేశమయ్యారు. జిల్లాలోని ఇతర ఎమ్మెల్యేలు ఒక్కటయ్యారు. వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో భేటీ అయిన నేతలు తాజా వ్యాఖ్యలు.. భవిష్యత్ కార్యాచరణ పైన చర్చించారు. వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే నాగరాజు, వరంగల్ ఎంపీ కావ్య హాజరైనట్లు తెలుస్తోంది. ఇష్టారీతిన మాట్లాడడం సరికాదని నాయిని రాజేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీసీ కార్డు అడ్డం పెట్టుకుని పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరించొద్దని సూచించారు. ఈ పరిణా ల పైన హైకమాండ్ ఫోకస్ చేసి ఇప్పటికైనా ఆలోచన చేయాలని కోరారు. అటు వరంగల్ జిల్లాలోని పార్టీ నేతల పై కొండా మురళీ చేసిన వ్యాఖ్యలను కొందరు నేతలు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్ కు ఫిర్యాదు చేసారు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తో మీనాక్షి మాట్లాడినట్ల

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 | హైదరాబాద్ శనివారం 21 జూన్ 2025

చరిత్రలోనే అతిపెద్ద డేటా లీక్.. 16 బిలియన్ల పాస్‌వర్డ్‌లు హ్యాకర్ల చేతికి

న్యూఢిల్లీ-నవభూమి: డేటా లీక్ ప్రస్తుతం అతిపెద్ద సమస్యగా మారింది. తాజాగా ఇంటర్నెట్ చరిత్రలోనే అతిపెద్ద డేటా లీక్ వెలుగులోకి వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 16 బిలియన్ల పాస్‌వర్డ్‌లు లీకైనట్లు తేలింది. చరిత్రలో అతిపెద్ద డేటా ఉల్లంఘనలో ఇది ఒకటని సైబర్ భద్రతా పరిశోధకులు తెలిపారు. ఫోర్బ్స్‌లోని ఓ నివేదిక ప్రకారం.. ఆపిల్ ఫేస్‌బుక్, గూగుల్, గిట్‌హబ్, టెలిగ్రామ్ సహా వివిధ ప్రభుత్వ వెబ్‌సైట్ల యూజర్ల లాగిన్ వివరాలు హ్యాకర్ల చేతికి చేరాయి. అంతేకాదు వివిధ రకాల సామాజిక మాధ్యమాల యూజర్లకు సంబంధించిన వివరాలు కూడా లీకైనట్లు తేలింది.గతంలో 184 మిలియన్ల యూజర్ల లాగిన్ వివరాలు,

పాస్‌వర్డ్‌లు లీకైనట్లు సైబర్ సెక్యూరిటీ నిపుణులు తెలిపారు. ఇప్పుడు 16 బిలియన్‌ల లాగిన్ వివరాలు లీకైనట్లు వెల్లడించారు. అంతేకాదు, సైబర్ భద్రతా పరిశోధకులు మొత్తం 30 డేటాసెట్‌లను కూడా కనుగొన్నారు. ఒక్కో డేటాసెట్‌లో 3.5 బిలియన్ రికార్డులు ఉన్నట్లు గుర్తించారు. ఇందులో సోషల్ మీడియా, డెవలపర్ పోర్టల్స్, అనేక ప్రధాన కంపెనీల ఖాతాల లాగిన్ ఆధారాలు ఉన్నాయి. ఆయా సంస్థలకు చెందిన ఖాతాల్లో 2025 ప్రారంభం నుంచి లాగిన్ ఖాతాల వివరాలు డేటాసెట్‌లో రికార్డ్ అవుతున్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ డేటా లీక్ వెనుక అనేక గ్రూపుల ప్రమేయం ఉందని సైబర్ భద్రతా పరిశోధకులు భావిస్తున్నారు.

సర్కార్ బడులకు పూర్వ వైభవం

నాటి వైభవం, నేటి సవాళ్లు, రేపటి ఆశలు

ఒకప్పుడు సమాజంలోని అన్ని వర్గాలకూ విద్యాప్రదాయినిగా నిలిచిన ప్రభుత్వ పాఠశాలలు, నేడు వెలవెలబోతున్నాయి. వేలాది మంది పిల్లలతో కళకళలాడిన బడులు ఇప్పుడు అరకొర సంఖ్యతో కునారిల్లుతున్నాయి. కానీ, చరిత్రను తిరగేస్తే, ఉన్నత స్థానాలకు ఎదిగిన ఎందరో మహానుభావులు ప్రభుత్వ బడుల్లోనే ఓనమాలు దిద్దారు. ఈ నాటి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఉన్నతోద్యోగులు, దిగ్గజ వ్యాపారవేత్తలు సైతం సర్కారు బడుల ఆణిముత్యాలే. అలాంటి అపురూప విద్యా మందిరాలకు మళ్లీ పూర్వ వైభవం తీసుకురావడం మనందరి సామూహిక బాధ్యత. ఇది కేవలం ప్రభుత్వ ప్రయత్నాలతోనే సాధ్యం కాదు, ప్రజల భాగస్వామ్యం, ప్రత్యేకించి అధికారుల, ఉపాధ్యాయుల ఆదర్శప్రాయమైన చర్యలు అనివార్యం.ఒకానొక కాలంలో, గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలందరికీ ప్రభుత్వ పాఠశాలలే ఏకైక విద్యావకాశంగా ఉండేవి. పెద్ద పట్టణాల్లో సైతం ఒకటి, రెండు ప్రైవేటు పాఠశాలలు ఉన్నా, అత్యధిక మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లోనే చదువుకునేవారు. ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా అందరూ ఒకే చోట, ఒకే కుటుంబంలా కలిసిమెలిసి విద్యను అభ్యసించేవారు. అప్పటి పాఠశాలల్లో నాణ్యమైన బోధన, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యకు పెద్ద పీట వేసేవారు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పేవారు మాత్రమే కాదు, విద్యార్థులకు మార్గదర్శకులుగా, స్నేహితులుగా, తత్వవేత్తలుగా వ్యవహరించేవారు. సమాజంలో ఉపాధ్యాయులకు ఒక ప్రత్యేక గౌరవం ఉండేది. ప్రభుత్వ పాఠశాలలు విద్యాలయాలుగానే కాకుండా, సమాజంలో సాంస్కృతిక, సామాజిక కేంద్రాలుగా కూడా నిలిచాయి. పండుగలు, జాతీయ దినోత్సవాలు, ఆటల పోటీలు ఉత్సాహంగా జరిగేవి.కాలక్రమేణా, ప్రైవేటు పాఠశాలల విస్తరణ, వాటి మార్కెటింగ్ వ్యూహాలు, మరియు తల్లిదండ్రుల్లో పెరిగిన "స్టేటస్ సింబల్" ధోరణి ప్రభుత్వ పాఠశాలల ప్రాభవాన్ని క్రమంగా తగ్గించాయి. ఆంగ్ల మాధ్యమం పట్ల వ్యామోహం, ప్రైవేటు పాఠశాలల్లో కనిపించే ఆకర్షణీయమైన మౌలిక సదుపాయాలు ప్రభుత్వ బడులను వెనక్కి నెట్టేశాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల లేమి, ఉపాధ్యాయుల కొరత, మరియు కొన్నిచోట్ల బోధనా ప్రమాణాల క్షీణత వంటి కారణాలు కూడా విద్యార్థుల సంఖ్య తగ్గడానికి దోహదపడ్డాయి. అయితే, ఇది మొత్తం వ్యవస్థకు సంబంధించిన సమస్యే తప్ప, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన చేసే ఉపాధ్యాయులు లేరని కాదు. నేటికీ ఎందరో సమర్థులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ వంతు కృషి చేస్తున్నారు.సర్కార్ బడులకు పూర్వ వైభవం తీసుకురావాలంటే, ఇది ఒక బహుముఖ వ్యూహం ద్వారా మాత్రమే సాధ్యపడుతుంది. ప్రభుత్వ చిత్తశుద్ధి, ఉపాధ్యాయుల నిబద్ధత, మరియు ప్రజల భాగస్వామ్యం కలిస్తేనే ఈ మార్పు సాధ్యం.మౌలిక సదుపాయాల కల్పన: ఆధునిక డిజిటల్ తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, ఆట స్థలాలు, పరిశుభ్రమైన టాయిలెట్లు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి.ఉపాధ్యాయుల నియామకం, శిక్షణ: అర్హులైన ఉపాధ్యాయులను తగిన సంఖ్యలో నియమించాలి. వారికి నిరంతరం ఆధునిక బోధనా పద్ధతుల్లో శిక్షణ ఇవ్వాలి. బోధనేతర పనుల భారం తగ్గించి, బోధనపై దృష్టి పెట్టేలా చూడాలి.ఆంగ్ల మాధ్యమ బోధన: ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఆంగ్ల మాధ్యమ బోధనను మెరుగుపరచాలి.

కార్యక్రమాల అమలు: మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి.పర్యవేక్షణ: బోధనా ప్రమాణాలను పర్యవేక్షించడానికి, విద్యార్థుల అభ్యసనాన్ని అంచనా వేయడానికి పటిష్టమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.ఉపాధ్యాయులు సర్కార్ బడులకు పూర్వ వైభవం తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తారు. ఇటీవల కొంతమంది ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి ఆదర్శంగా నిలుస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా కల్వలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మూడు రోజుల్లోనే 65 నుంచి 130కి చేరడం ఈ సానుకూల మార్పునకు నిదర్శనం. ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎస్‌కే సయ్యద్, వీఆర్ఏ పెసర మహేష్, నవోదయ పాఠశాలలో గెస్ట్ లెక్చరర్ పెద్దారపు సంపత్ వంటి వారు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం నిజంగా స్ఫూర్తిదాయకం. సిద్దిపేట జిల్లా ఆకునూరు గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు అందె అశోక్ తన కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం కూడా అభినందనీయం. గ్రామ, మండల స్థాయిలలోని అధికారులు, ఉపాధ్యాయులు తమ పిల్లలను అక్కడి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించిన పక్షంలో స్థానికులకు ఆచరణాత్మక స్ఫూర్తి కలుగుతుంది. ఇది ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకాన్ని పెంచుతుంది.ప్రజలు చైతన్యవంతులై, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికి ముందుకు రావాలి. ప్రభుత్వ పాఠశాలల్లో లభించే మంచి విద్య, అర్హులైన ఉపాధ్యాయులు, ఉచిత సదుపాయాలు వంటి ప్రయోజనాలను గుర్తించాలి. స్థానిక ప్రజలు, పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకోవచ్చు. దాతలు, ఎన్ఆర్ఐలు పాఠశాలల

అంతర్జాతీయ యోగా దినోత్సవం

ఒక ప్రపంచ ఉద్యమం - సంపూర్ణ ఆరోగ్యం

శారీరక, మానసిక ఆరోగ్యం అందించే యోగా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతోంది. దీని మూలాలన్నీ భారత్‌లోనే ఉన్నాయి. వేదకాలం నుంచే భారతదేశంలో యోగా ఉంది.స్వామి వివేకానంద (1863-1902) పశ్చిమ దేశాలకు యోగాను పరిచయం చేసి వ్యాప్తిలోకి తెచ్చారు.నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం చేసిన సూచనతో జూన్ 21ని 'అంతర్జాతీయ యోగా దే'గా ఐక్యరాజ్యసమితి 2015లో ప్రకటించింది.యోగా దినోత్సవం: శరీరం, మనస్సుల సంపూర్ణ ఆరోగ్యం కోసం ఒక ప్రపంచ వేడుకప్రతి సంవత్సరం జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం, ప్రాచీన భారతీయ జ్ఞాన సంపదను ప్రపంచానికి అందించే ఒక గొప్ప అవకాశం. ఐక్యరాజ్యసమితి 2014లో జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. 'యోగా' అనే పదం సంస్కృత పదం 'యుజ్' నుండి ఉద్భవించింది, దీని అర్థం 'కలపడం' లేదా 'ఐక్యం చేయడం'. ఇది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు, శరీరం, మనస్సు, ఆత్మల మధ్య సామరస్యాన్ని సాధించే ఒక జీవన విధానం.

యోగా దినోత్సవ ప్రాముఖ్యత

యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం వెనుక అనేక ముఖ్యమైన కారణాలు ఉన్నాయి:

ఆరోగ్యం పట్ల అవగాహన: ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. యోగా దినోత్సవం ప్రజలకు యోగా ఆచరించడం ద్వారా పొందే శారీరక, మానసిక ప్రయోజనాల గురించి అవగాహన కల్పిస్తుంది.

మానసిక ప్రశాంతత: యోగా కేవలం శరీరానికి

మాత్రమే కాకుండా, మనస్సుకు కూడా ప్రశాంతతను అందిస్తుంది. ధ్యానం, ప్రాణాయామం వంటివి ఒత్తిడిని తగ్గించి, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ దినోత్సవం ప్రజలకు మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో గుర్తుచేస్తుంది.

ప్రపంచ ఐక్యత: యోగా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువస్తుంది. జాతి, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసి యోగా సాధన చేయడం ఐక్యతకు ప్రతీక.సాంస్కృతిక వారసత్వం: యోగా భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వంలో ఒక భాగం. ఈ దినోత్సవం ద్వారా భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి మరింత చేరువ అవుతాయి.

యోగా వల్ల కలిగే ప్రయోజనాలు

యోగాను క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు అపారం:

శారీరక ఆరోగ్యం: కండరాల బలాన్ని పెంచుతుంది, శరీర సౌలభ్యాన్ని (%ఖీశ్రీవఞఅఎఅశ్రీఱ%) మెరుగుపరుస్తుంది, జీర్ణక్రియను క్రమబద్ధీకరిస్తుంది, బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది.

మానసిక ఆరోగ్యం: ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది, ఏకాగ్రతను పెంచుతుంది, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది, నిద్రలేమి సమస్యలను దూరం చేస్తుంది.

ఆధ్యాత్మిక అభివృద్ధి: స్వీయ-అవగాహనను పెంచుతుంది, అంతర్గత శాంతిని పొందేందుకు సహాయపడుతుంది.

జూన్ 21 ప్రాముఖ్యత

జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఎంచుకోవడానికి ఒక కారణం ఉంది. ఇది ఉత్తరార్ధగోళంలో అతి పొడవైన రోజు . ఈ రోజును యోగా సాధనకు శుభప్రదంగా భావిస్తారు, ఎందుకంటే ఇది సూర్యుని శక్తి గరిష్ట స్థాయికి చేరే సమయం.

యోగా దినోత్సవం అనేది ఒక రోజు వేడుక మాత్రమే కాదు, యోగాను మన దైనందిన జీవితంలో భాగం చేసుకోవడానికి ఒక స్ఫూర్తి. ఇది ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి ఒక బలమైన వేదిక.

అనేక దేశాలకు యోగా ఎలా విస్తరించింది?

యోగాను పశ్చిమ దేశాలకు పరిచయం చేసిన వ్యక్తిగా స్వామీ వివేకానందకు పేరుంది.

1893లో షికాగో వేదికగా జరిగిన ప్రపంచ మత సమ్మేళనంలో ప్రసంగించేందుకు అమెరికా వెళ్లిన స్వామీ వివేకానంద భారత్ ప్రతిష్ఠ, హిందూ మతం గురించి తన ఉపన్యాసాలలో వివరించారు.

1896లో అమెరికాలోని మన్‌హటన్ నగరంలో ఆయన 'రాజ యోగా' పుస్తకాన్ని ఆవిష్కరించారు. యోగా ప్రాముఖ్యతను పశ్చిమ దేశాలు తెలుసుకునేందుకు ఆ పుస్తకం ఎంతగానో దోహదపడింది.ఆ తర్వాత భారత్ నుంచి అనేక మంది యోగా గురువులు, టీచర్లు అమెరికా, యూరప్ దేశాలకు వెళ్లారు.

ప్రపంచ వ్యాప్తంగా యోగా ఉద్యమం:

యోగా ఇప్పుడిక భారత్‌దే కాదు. అమెరికా, యూరప్, ఆసియా దేశాల ప్రజలు సైతం యోగాన్ని ఒక ఆరోగ్య మార్గంగా స్వీకరించారు. పాఠశాలలలో, సంస్థలలో, సైనిక శిక్షణలలో కూడా యోగాను భాగం చేస్తున్న దేశాల సంఖ్య పెరుగుతోంది.

భవిష్యత్తు దృష్టిలో యోగా పాత్ర:

కొవిడ్-19 మహమ్మారి సమయంలో యోగా ఎలా శరీరానికి, మనస్సుకు సహాయపడిందో ప్రపంచం చూశింది. మానవాళి శ్రమ, ఒత్తిడి, అనారోగ్యాలను ఎదుర్కొనే మార్గంగా యోగా ఒక స్థిరమైన పరిష్కారంగా మారుతున్నది.భవిష్యత్తులో, వాతావరణ మార్పులు, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి కారణంగా మరింత మంది యోగా వైపు అడుగులు వేయవలసిన అవసరం ఉంటుంది.

మధ్యతరగతి: విలాస జీవితం - అప్పుచేసి ఆనందం

మధ్యతరగతి అంటే ఒకప్పుడు "రుణవలయంలో చిక్కుకుని పైకి ఎగబాకలేక, కిందకు దిగజారలేక నడుమన పడి నలిగేది" అనే నిర్వచనం ఈ రోజుల్లో చెల్లదు. దేశ ఆర్థిక వ్యవస్థలో వినియోగంలో సింహభాగాన్ని కలిగి ఉంది ఈ వర్గమే. ఆదాయంలో ఎంతో కొంత మిగులు ఉన్నా, ఆధునిక మధ్యతరగతి తమ కోరికల వెంట పరుగులు పెడుతోంది. ఇది విలాస వస్తువులు, విదేశీ ప్రయాణాలు, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై అధిక వ్యయానికి దారితీస్తోంది. సులభమైన రుణాలు, క్రెడిట్ కార్డుల లభ్యత ఈ కొనుగోళ్ల జోరుకు మరింత ఊతమిస్తున్నాయి.

వినియోగ ధోరణుల్లో అసమతుల్యత

మధ్యతరగతి వినియోగం గణనీయంగా పెరిగిందన్నది వాస్తవం. అయితే, ఈ వ్యయ విస్తరణలో సమతూకం మరియు హేతుబద్ధత లోపిస్తున్నాయి. నిత్యావసర సరుకుల కొనుగోలులో కనిపించే పొదుపు ఆలోచన, ఖరీదైన కార్ల కొనుగోలులో కనిపించదు. ఇంట్లో ఒక చిన్న ఎలక్ట్రికల్ పనికి అయ్యే ఖర్చు గురించి ఆలోచించేవారు, విదేశీ ప్రయాణాలకు మాత్రం వెనుకాడటం లేదు. ఆదాయాలు పెద్దగా పెరగకపోయినా, సులభ వాయిదాలు మరియు రుణ సదుపాయాలు ఈ విపరీత ధోరణికి ఆజ్యం పోస్తున్నాయి. వినోదం, విహారం, సరదా ఆహారం వంటి అత్యవసరం కాని ఖర్చులలో మధ్యతరగతి వాటా మూడోవంతు వరకు ఉండటం ఈ అసమతుల్యతకు నిదర్శనం.

స్థిరమైన ఆదాయం - పెరుగుతున్న ఆకాంక్షలు

గత పదేళ్లుగా మధ్యతరగతి ఆదాయాలు పెద్దగా పెరగలేదని ఆదాయపు పన్ను గణాంకాలు సూచిస్తున్నాయి. ఏడాదికి సగటున 10.5 లక్షల రూపాయల వద్ద స్థిరంగా ఉన్నాయని తెలుస్తోంది. ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే, నిజానికి ఆదాయాలు సగానికి పడిపోయినట్టే లెక్క. అంటే, ఆదాయాలు పెరగకపోయినా, ప్రజల ఆకాంక్షలు మాత్రం ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ వ్యత్యాసం అప్పుల భారాన్ని గణనీయంగా పెంచుతోంది. పొదుపులో కొంత వృద్ధి కనిపించినా, పెరుగుతున్న అప్పుల ముందు అది చాలా తక్కువగా ఉంది.

అప్పుల భారం - ఆందోళనలో ఆర్బీఐ

కుటుంబ రుణాల స్థాయి పెరుగుదల పట్ల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ఆందోళన వ్యక్తం చేస్తోంది. స్థూల దేశీయోత్పత్తి లో కుట ుంబ రుణాల వాటా 41% దాటింది. ఇందులో సింహభాగం, అంటే దాదాపు మూడింట ఒక వంతు గృహ రుణాలు కాగా, గృహేతర రుణాల వాటా కూడా గణనీయంగా పెరుగుతోంది. విహారయాత్రలు వంటివి కూడా ఈ రుణాల జాబితాలోకి వచ్చి చేరాయి. పుణ్యమా అని ప్రజలు తమకు నచ్చిన దేశాలకు వెళ్లి వస్తున్నారు.

ఆధునిక మధ్యతరగతి తత్వం: సౌకర్యం, అప్పుల పప్పుకూడు..మధ్యతరగతిలో ఒక వస్తువు అమ్మకపు ధర కన్నా దాని ఉపయోగ విలువకే ప్రాధాన్యమిచ్చే తత్వం పెరుగుతోంది. తమ ఆర్థిక స్థోమతకు మించి సౌకర్యం, సౌలభ్యాలకే పెద్దపీట వేస్తున్నారు. ఒకప్పుడు సంపన్నులకు మాత్రమే పరిమితమైన విలాస వస్తువులు ఇప్పుడు మధ్యతరగతి చేతిలో కూడా దర్శనమిస్తున్నాయి. ఇది "అప్పుచేసి పప్పుకూడు" అన్న విధానానికి నిదర్శనం. ఈ జిలుగువెలుగుల వెనుక అప్పుల భారం, మానసిక ఒత్తిళ్లు వంటి సమస్యల నీడలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

భవిష్యత్ సవాళ్లు: ఏఐ, ఉద్యోగ భద్రత

ఆకాంక్షలు, ఆదాయాల మధ్య పెరుగుతున్న వ్యత్యాసాలు, అప్పుల భారం మధ్యతరగతిని సతమతం చేస్తున్న ప్రధాన కారణాలు. దీనికి తోడు, కృత్రిమ మేధ పెరుగుదలతో ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది. అనేక కంపెనీలు ఉద్యోగ కోతలు విధిస్తున్న వార్తలు తరచుగా వినిపిస్తున్నాయి. నూతన సాంకేతిక యుగంలో చదువుల ప్రాసంగికత తగ్గిపోతోంది. ఈ హెచ్చరికలను సకాలంలో గుర్తించి, కొత్త నైపుణ్యాలను నేర్చుకోకపోతే మధ్యతరగతికి మరిన్ని సమస్యలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

వడ్డీ భారం: అధిక వడ్డీ రేట్లు, సుదీర్ఘ కాల రుణాల వల్ల అసలు కంటే వడ్డీనే ఎక్కువగా చెల్లించాల్సి వస్తుంది.

ఆర్థిక ఒత్తిడి: EMIల భారం వ్యక్తిగత ఆర్థిక స్వేచ్ఛను హరించివేస్తుంది. అనుకోని ఖర్చులు లేదా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు, అదనపు అప్పుల వైపు మొగ్గాల్సి వస్తుంది.

పొదుపు లేకపోవడం: రుణాల చెల్లింపులకే ఆదాయంలో ఎక్కువ భాగం సరిపోవడంతో, భవిష్యత్ అవసరాల కోసం పొదుపు చేయలేకపోతున్నారు. ఇది రిటైర్‌మెంట్ ప్రణాళికలు, పిల్లల విద్య, వైద్య ఖర్చులు వంటి వాటిపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

ఆస్తుల తాకట్టు: కొందరు రుణాల కోసం తమ ఆస్తులను తాకట్టు పెట్టడం వల్ల అవి కోల్పోయే ప్రమాదం ఉంది.సమతూకం, హేతుబద్ధతను పెంచుకోవడం ఎలా?మధ్యతరగతి తమ వ్యయ విధానాలలో సమతూకం, హేతుబద్ధతను అలవర్చుకోవడం అత్యవసరం. దీనికి కొన్ని మార్గాలు:

బడ్జెట్ ప్రణాళిక: నెలవారీ ఆదాయం, వ్యయాలను ట్రాక్ చేయడం ద్వారా అనవసర ఖర్చులను గుర్తించి, వాటిని తగ్గించుకోవచ్చు. "అత్యవసరం, అవసరం, విలాసం" అనే మూడు కేటగిరీలుగా ఖర్చులను విభజించుకోవడం మంచిది.

అవసరాల గుర్తింపు: వస్తువుల కొనుగోలులో "కావాలి" మరియు "అవసరం" మధ్య వ్యత్యాసాన్ని గుర్తించడం చాలా ముఖ్యం. తాహతుకు మించి ఖర్చు చేయడాన్ని నివారించాలి.సులభ రుణాల పట్ల జాగ్రత్త: క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలు వంటి వాటిని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఉపయోగించాలి. ఇవి సులభంగా లభిస్తున్నాయని ఇష్టానుసారం ఖర్చు చేయడం సరికాదు. క్రెడిట్ స్కోర్ దెబ్బతినకుండా చూసుకోవాలి.దీర్ఘకాలిక ఆలోచన: తక్షణ ఆనందం కంటే భవిష్యత్ ఆర్థిక భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. పొదుపు, పెట్టుబడుల ప్రాముఖ్యతను గుర్తించాలి.

వినోద వ్యయాలపై నియంత్రణ: వినోదం, విహారం కోసం చేసే ఖర్చులు మొత్తం ఆదాయంలో ఒక పరిమితికి మించకుండా చూసుకోవాలి.

నూతన ప్రావీణ్యాలు - భవిష్యత్తుకు భరోసా

ఆధునిక సాంకేతిక యుగంలో, ముఖ్యంగా కృత్రిమ మేధ విస్తరణ నేపథ్యంలో, ఉద్యోగ మార్కెట్ వేగంగా మారుతోంది. ఈ మార్పులను అందిపుచ్చుకోకపోతే మధ్యతరగతి మరిన్ని సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

యోగా: మతాతీతమైన శారీరక, మానసిక విజ్ఞానం

భక్తి

యోగా భారత ఉపఖండానికి అంకితం చేయబడిన ఒక ప్రాచీన విజ్ఞానం. వేల సంవత్సరాల క్రితమే ఈ గొప్ప సాధన భారతీయులకు సుపరిచితమని అనేక చారిత్రక, పురావస్తు ఆధారాలు స్పష్టం చేస్తున్నాయి. క్రీస్తుపూర్వం 2500 నాటి సింధు నాగరికతకు చెందిన మొహెంజదారో శిథిలాలలో లభించిన మట్టి ముద్రలపై యోగాసన భంగిమల్లో తపస్సు చేస్తున్న సాధకుల బొమ్మలు కనిపిస్తాయి. ఋగ్వేదం, ఉపనిషత్తులు, భగవద్గీత వంటి ప్రాచీన గ్రంథాలు యోగ సాధన ప్రయోజనాలను, మార్గాలను విపులంగా చర్చించాయి. అయితే, కాలక్రమేణా యోగాకు కొన్ని అశాస్త్రీయ విశ్వాసాలు అంటుకున్నాయి. ఈ వ్యాసం యోగాకు మతంతో సంబంధం లేదని, అది ఒక సార్వత్రిక శారీరక, మానసిక విజ్ఞానమని శాస్త్రీయ దృక్పథంతో వివరిస్తుంది.యోగా: కేవలం ఒక మతానికి పరిమితం కాదుకొందరు పొరపాటుగా భావిస్తున్నట్లు, యోగా కేవలం సనాతన ధర్మానికి (హిందూ మతానికి) సంబంధించినది కాదు. దాని మూలాలు భారతదేశంలో ఉన్నప్పటికీ, యోగా ఒక విశ్వవ్యాప్త సాధన. వివిధ మతాలకు చెందిన వారు సైతం దీనిని ఆచరిస్తారు. వైదికేతరమైన జైన, బౌద్ధ అనుయాయులు సైతం యోగాభ్యాసం చేస్తారు. తాంత్రిక బౌద్ధ శాఖ అయిన వజ్రయానంలో యోగాసనాలకు, ప్రాణాయామానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. బౌద్ధ గ్రంథమైన లిలి'దీర్ఘనికాయం'లిలిలో వీటి ప్రస్తావనలు స్పష్టంగా కనిపిస్తాయి. అంతేకాదు, ఇస్లామ్ మతానికి చెందిన సూఫీలు, దర్వేషీలు కూడా శారీరక, మానసిక ఏకాగ్రత కోసం యోగా సాధన చేస్తారని చరిత్రకారులు పేర్కొంటారు.పతంజలి మహర్షి రచించిన 'యోగ సూత్రాలు' యోగాను ఎనిమిది అంగాలతో కూడిన ఒక సమగ్ర సాధనగా రూపొందించాయి. వేదాలను ప్రమాణాలుగా భావించే భారతీయ షట్ (ఆరు) ఆస్తిక దర్శనాలలో యోగ దర్శనం ఒకటి. ఈ యోగ సిద్ధాంతానికి 'సేశ్వర సాంఖ్యం' అనే పేరు కూడా ఉంది. ఇక్కడ 'యోగ' అనే మాటకు 'ఉపాయం, కూర్పు, కలయిక' అనే సాధారణ అర్థాలు ఉన్నాయి. ఇది కేవలం దైవం, మోక్షం వంటి భావనలకు మాత్రమే పరిమితం కాదని, స్వయం వికాసం, ఆరోగ్యకరమైన జీవనం కోసం ఒక మార్గం అని అర్థం చేసుకోవాలి

అష్టాంగ యోగం: ఒక సమగ్ర సాధన

పతంజలి మహర్షి తన లిలి'అష్టాంగ యోగం'లిలిలో చిత్తవృత్తులను నిరోధించడమే యోగమని వివరిస్తూ ఎనిమిది అంగాలను పేర్కొన్నాడు. అవి:యమ: నైతిక నియమాలు (అహింస, సత్యం, అస్తేయం, బ్రహ్మచర్యం, అపరిగ్రహం).

నియమ: ఆత్మానుశాసనం (శౌచం, సంతోషం, తపస్సు, స్వాధ్యాయం, ఈశ్వర ప్రణిధానం).

ఆసన: శరీరాన్ని ఒకే స్థితిలో నిశ్చలంగా ఉంచగలగడం. ఇది శారీరక స్థిరత్వం, సౌలభ్యాన్ని అందిస్తుంది.ప్రాణాయామ: శ్వాసను నియంత్రించడం (ప్రాణవాయువును వివిధ రకాలుగా బిగబట్టి, వదులుతూ చేసే నియంత్రణ).

ప్రత్యాహార: ఇంద్రియాలను, మనస్సును విషయ వాంఛల నుండి దూరంగా ఉంచడం.

ధారణ: మనస్సును ఒకే విషయంపై ఏకాగ్రతతో కేంద్రీకరించడం (ఉదాహరణకు, కనుబొమల మధ్య ప్రదేశం లేదా ముక్కు కొనపై దృష్టి పెట్టడం).

ధ్యాన: మనస్సును నిరంతరం ఒకే విషయం మీద లగ్నం చెయ్యడం, ఏకాగ్రతను కొనసాగించడం.

సమాధి: ధ్యానం కూడా ఆగిపోయి, సాధకుడు, ధ్యానించే విషయం, ధ్యానం... ఈ మూడూ ఒకటైన స్థితి. ఇది ఒక ఉన్నతమైన మానసిక ప్రశాంతత దశ.

ఈ ఎనిమిది అంగాలలో మొదటి అయిదు బహిరంగ సాధనలు కాగా, మిగిలిన మూడు అంతరంగ సాధనలు. యమ, నియమాలు నైతిక క్రమశిక్షణను అందిస్తే, ఆసన ప్రాణాయామాలు శరీరారోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

శాస్త్రీయ దృక్పథంలో యోగా ప్రయోజనాలు

యోగా సాధన ద్వారా దైవ స్వరూపం అవగతమవుతుందని, పలు సిద్ధులు, అతీంద్రియ శక్తులు లభిస్తాయని యోగ సూత్రాలలో పేర్కొన్న కొన్ని విషయాలను కొందరు విశ్వసిస్తారు. అయితే, వీటికి శాస్త్రీయ ఆధారాలను మాత్రం ఎవరూ చూపలేరు. విజ్ఞులు, శాస్త్రవేత్తలు వీటిని కేవలం అంధ విశ్వాసాలుగా కొట్టిపారేస్తారు.అయినప్పటికీ, యోగా మన శారీరక, మానసిక ఆరోగ్యాలకు ప్రయోజనకరమని శాస్త్రీయంగా నిరూపితమైంది. ఆధునిక వైద్య విజ్ఞాన శాస్త్రవేత్తల అధ్యయనాలు యోగా వల్ల కలిగే అనేక ప్రయోజనాలను ధృవీకరించాయి:శారీరక ఆరోగ్యం: యోగాసనాల వల్ల వివిధ శరీరావయవాలకు, మెదడుకూ రక్తప్రసరణ మెరుగుపడుతుంది. ఇది అనేక శారీరక రుగ్మతలను తగ్గించడంలో సహాయపడుతుంది. ప్రాణాయామం శ్వాసకోశాలను శుభ్రపరుస్తుంది, రక్తశుద్ధిని మెరుగుపరుస్తుంది. గుండె పనితీరును బలపరుస్తుంది.మానసిక ఆరోగ్యం: ధారణ ద్వారా జ్ఞాపకశక్తి, ఏకాగ్రత మెరుగవుతాయి. ధ్యానం చిత్తశుద్ధిని, మానసిక ప్రశాంతతను చేకూరుస్తుంది. ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యల నుండి ఉపశమనం పొందడానికి యోగా ఎం

ఢిల్లీ మెట్రోలో పాము అంటూ పుకారు.. మహిళల కోచ్‌లో గందరగోళం

ఢిల్లీ-నవభూమి: మెట్రో మరోసారి వార్తల్లో నిలిచింది. కొన్ని అసభ్యకర ఘటనలతో ఇటీవలే ఢిల్లీ మెట్రో తరచూ వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. నిత్యం రద్దీగా ఉండే మెట్రో రైలులో ప్రయాణికుల చేష్టలు, అక్కడ చోటుచేసుకునే వింత పోకడలకు సంబంధించిన వీడియోలు తరచూ సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. అసభ్యకర చేష్టలు, ముద్దుసీన్లు, డ్యాన్స్ రీల్స్, ఘర్షణలు వంటి వీడియోలు చర్చకు దారితీశాయి. తాజాగా ఢిల్లీ మెట్రో రైలులో గందరగోళ పరిస్థితి నెలకొంది.మహిళల కోచ్‌లో పామ్ ఉందంటూ పుకారు రావడంతో ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఈ పుకారుతో మహిళలు గట్టిగట్టిగా కేకలు వేస్తూ, సీట్లపై దూకుతూ బీభత్సం సృష్టించారు. అందులోని ఒ ప్రయాణికుడు ఈ తతంగాన్నంతా వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయగా.. అదికాస్తా వైరల్‌గా మారింది. అయితే, వైరల్ వీడియోలో పాము మాత్రం కనిపించలేదు. సంఘటన జరిగిన ఖచ్చితమైన ప్రదేశం కూడా తెలియదు. మెట్రో రైలులో గందరగోళానికి సంబంధించిన వీడియో మాత్రం వైరల్ అవుతోంది.

మీకు ఓటు హక్కు లేదా?

15 రోజుల్లోనే ఓటర్ ఐడీ కార్డులు

న్యూఢిల్లీ-నవభూమి:కేంద్ర ఎన్నికల సంఘం.. కొత్త ఓటర్ ఐడీ కార్డుల విషయంలో కీలక అప్‌డేట్ వెల్లడించింది. ఇకపై ఓటర్లకు కొత్త ఓటరు కార్డులను కేవలం 15 రోజుల్లోగా జారీ చేయనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇప్పటివరకు అప్లై చేసుకున్న తర్వాత.. ఎలక్టర్ ఫొటో ఐడెంటిటీ కార్డ్ (%జూ×జ%) ఓటర్లకు చేరేందుకు నెల రోజులకు పైగా సమయం పట్టేది. దీని వల్ల ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేవారు ఎక్కువ రోజులు వేచి ఉండకుండా వారికి త్వరగా ఓటర్ కార్డు.. మంజూరు చేసే ప్రక్రియలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. ఇకపై కొత్త ఓటర్లతోపాటు.. ఇప్పటికే ఓటరుగా నమోదై వివరాల్లో మార్పులు, చేర్పులు చేసుకున్న ఓటర్లకు కూడా కొత్త ఓటరు కార్డులను 15 రోజుల్లోగా అందించనున్నారు. దీనికోసం కొత్త సిస్టమ్ ఆఫ్ ఆపరేషన్స్‌ను తీసుకువచ్చినట్లు ఈసీ తెలిపింది.

ఈ క్రమంలోనే ఓటర్ కార్డు, సవరణల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి.. కార్డు అందేవరకు అన్ని వివరాలను ఎప్పటికప్పుడు మనం ట్రాక్ చేసుకునే అవకాశాన్ని కూడా కల్పించినట్లు వెల్లడించింది. ఎలక్షన్ ఆఫీసర్ ఎపిక్ జనరేట్ చేసినప్పటినుంచి పోస్ట్ ద్వారా దరఖాస్తుదారుడికి కార్డు డెలివరీ అయ్యేవరకు ప్రతి దశలోనూ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఎస్ఎమ్ఎస్ ద్వారా సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించనున్నారు. ఓటర్ ఐడీ కార్డులను సజావుగా డెలివరీ చేసేందుకు వీలుగా ఎన్నికల సంఘం ఈసీఐనెట్ ప్లాట్‌ఫామ్‌లో ప్రత్యేక ఐటీ మాడ్యూల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇది పోస్టల్ విభాగం ఏపీఐతో అనుసంధానమై పనిచేస్తుందని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

కొత్త ఓటర్ ఐడీ కార్డు అప్లై చేసుకునే విధానం

ఎన్‌వీఎస్‌పీ వెబ్‌సైట్ లోకి వెళ్లి.. ఫోన్ నంబర్, ఈ-మెయిల్ ఐడీతో సైన్‌అప్ కావాలి.

క్రియేట్ అకౌంట్‌పై క్లిక్ చేసి పేరు, పాస్‌వర్డ్ ఎంటర్ చేసి.. పాస్‌వర్డ్‌ను నిర్ధారించుకోవాలి.

ఆ తర్వాత మెయిల్ ఐడీకి ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీని ఎంటర్ చేసి వివరాలను ధృవీకరించుకోవాలి.

అనంతరం మొబైల్ నంబర్, పాస్‌వర్డ్, క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి ఓటీపీతో లాగిన్ కావాలి.

కొత్తగా నమోదు చేసుకునేవారు ఫారం-6 వ్యక్తిగత వివరాలు, చిరునామా వంటివి నమోదు చేయాలి.

అడిగిన పత్రాలను అప్‌లోడ్ చేసి మరోసారి వివరాలను సరిచూసుకుని సబ్మిట్ చేయాలి.

అప్లికేషన్ స్టేటస్ తెలుసుకునే విధానం

ఎన్‌వీఎస్‌పీ పోర్టల్ (https://voters.eci.gov.in)లో మొబైల్ నంబర్, పాస్‌వర్డ్, క్యాప్చా నమోదు చేసి ఓటీపీతో లాగిన్ కావాలి.

ట్రాక్ అప్లికేషన్ స్టేటస్‌పై క్లిక్ చేసి.. అప్లై చేసినపుడు ఎస్ఎమ్ఎస్‌లో వచ్చిన రిఫరెన్స్ నంబర్‌ను ఎంటర్ చేయాలి.ఆ తర్వాత రాష్ట్రం ఎంపిక చేసుకుని సబ్మిట్ చేసిన తర్వాత అప్లికేషన్ స్టేటస్ తెలుసుకోవచ్చు.

ఏక్‌నాథ్ షిండే అమిత్‌షాకు గుమస్తా : సంజయ్ రౌత్

ముంబై-నవభూమి:మహారాష్ట్ర మాజీ ముఖ్యమం త్రి ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను ఉద్దేశించి ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన పార్టీ ఎంపీ సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉద్ధవ్‌థాకరే రాజ్‌థాకరే చేతులు కలుపడంపై షిండే ఎగతాలి వ్యాఖ్యలు చేయడాన్ని రౌత్ తప్పుపట్టారు. %ఏక్‌నాథ్ షిండే కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాకు గుమస్తా అని ఎద్దేవా చేశారు. ఏక్‌నాథ్ షిండే వర్గం శివసేన పార్టీకి అధ్యక్షుడు అమిత్‌షానే అని, షిండే కేవలం ఆయన చేతికింద గుమస్తా అని వ్యాఖ్యానించారు. ఇద్దరు అన్నదమ్ములు చేతులు కలిపితే ఏక్‌నాథ్ షిండేకు ఈర్ష్య ఎందుకని ప్రశ్నించారు. అమిత్‌షాకు గుమస్తాగా మారినందుకు షిండే ఈర్ష్య చెందాలని అన్నారు.

బస్సులో 5 కోట్ల ఖరీదైన డ్రగ్స్ సీజ్.. ఓ మహిళ అరెస్టు

ముంబై-నవభూమి: ఢిల్లీ నుంచి ముంబై వెళ్తున్న బస్సు నుంచి సుమారు 5 కోట్ల ఖరీదైన మాదకద్రవ్యాలను సీజ్ చేశారు. నైజీరియాకు చెందిన మహిళ నుంచి ఆ డ్రగ్స్‌ను డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎవరి కోసమైతే డ్రగ్స్ తీసుకెళ్తున్నారో, ఆ వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. బస్సులో దొరికిన డ్రగ్స్‌లో మెటాంఫెటమైన్ ఉన్నది. నిషేధిత వస్తువులను.. ఫుడ్ ప్యాకెట్లలో పెట్టి తీసుకెళ్తున్నారు. ఓట్స్, జూస్ టెట్రా ప్యాకెట్లలో డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా.. ఢిల్లీ నుంచి వస్తున్న బస్సును డీఆర్ఐ అధికారులు అడ్డగించారు.ముంబైకి 50 కిలోమీటర్ల దూరంలోనే ఆ బస్సును తనిఖీ చేశారు. మహిళ నుంచి 2.56 కేజీల మెటాంఫటమైన్‌తో పాటు 584 గ్రాముల ఎక్స్‌టసీ ట్యాబెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ రెంటింటి విలువు 5 కోట్లు ఉంటుందని భావిస్తున్నారు. సాధారణంగా రేవ్ పార్టీల్లో మెటాంఫటమైన్, ఎక్స్‌టసీ ఎక్కువగా వాడుతుంటారు. నార్కోటిక్ డ్రగ్స్ చట్టం ప్రకారం నైజీరియా మహిళను అరెస్టు చేశారు. ప్రస్తుతం ఈ కేసులో విచారణ కొనసాగుతున్నది.

'గుండు సూది మొనపై ఒంటికాలుతో యోగాసనం వేస్తున్న మహిళ'



జగిత్యాల-నవభూమి: జగిత్యాల జిల్లా కు చెందిన ప్రముఖ సూక్ష్మ కళాకారుడు, డాక్టరేట్ గ్రహీత, గిన్నిస్ వరల్డ్ రికార్డు హెూల్డర్ గుర్రం దయాకర్ . యోగా గురించి అవగాహన కల్పించడానికి ప్రతి ఏడాది ఇంటర్నేషనల్ యోగా డేకు హాజరవుతుంటారు. ఈ సందర్భంగా ఒక ప్రత్యేకమైన సూక్ష్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తుంటారు.ఈ ఏడాది యోగా డే కోసం 'గుండు పిన్నుపై ఒంటికాలుతో నిలబడి బ్యాలెన్సింగ్ యోగాసనం వేస్తున్న మహిళ' విగ్రహాన్ని రూపొందించారు. ఈ విగ్రహం తయారీకి గుండు పిన్ను, మైనం, పెన్సిల్ కలర్స్ వినియోగించాడు. విగ్రహం తయారీకి 10 గంటల సమయం పట్టిందని డాక్టర్ గుర్రం దయాకర్ చెప్పారు.

మరో విమానంలో సాంకేతిక సమస్య.. చెన్నైలో ఎమర్జెన్సీ ల్యాండింగ్

చెన్నై-నవభూమి: విమానాల్లో సాంకేతిక సమస్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత పదిరోజులుగా ఎయిర్ ఇండియా సహా పలు విమానాల్లో సాంకేతిక సమస్యలు వెలుగు చూస్తున్నాయి. తాజాగా చెన్నై నుంచి మధురైకి బయల్దేరిన ఇండిగో విమానంలో టెక్నికల్ సమస్యలు బయటపడ్డాయి.విమానం 68 మంది ప్రయాణికులతో శుక్రవారం ఉదయం 6:44 గంటల సమయంలో చెన్నై నుంచి మధురైకి బయల్దేరింది. విమానం టేకాఫ్ అయిన 30 నిమిషాల తర్వాత సాంకేతిక సమస్య తెల్తింది. అప్రమత్తమైన పైలట్ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విమానాన్ని తిరిగి చెన్నైకి మళ్లించేందుకు అనుమతి కోరాడు. తిరిగి ఉదయం 7:17 గంటలకు విమానం చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. విమానం అక్కడ సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. అందులోని ప్రయాణికులను కిందకుదించి.. సమస్యను పరిష్కరిస్తున్నారు. ప్రయాణికుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ ఘటనపై ఇండిగో నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు.

తరగతి గదుల నిర్మాణం కుంభకోణం.. నేడు ఏసీబీ ముందుకు మనీశ్ సిసోడియా

న్యూఢిల్లీ-నవభూమి: పాఠశాల తరగతి గదుల నిర్మాణానికి సంబంధించిన కుంభకోణం కేసులో ఆమ్‌ఆద్మీ పార్టీ సీనియర్ నాయకుడు మనీశ్ సిసోడియా ఇవాళ ఏసీబీ ముందు హాజరుకానున్నారు. ఆప్ హయాంలో ఢిల్లీ లోని వివిధ పాఠశాలల్లో చేపట్టిన తరగతి గదుల నిర్మాణ పనుల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ అక్కడి బీజేపీ సర్కారు విచారణకు ఆదేశించింది.ఈ నేపథ్యంలో ఇవాళ మనీశ్ సిసోడియా ఏసీబీ విచారణకు హాజరుకానున్నారు. దీనిపై ఆయన మాట్లాడుతూ.. 'నేను ఇవాళ కేసుకు సంబంధించిన అన్ని వివరాలను ఏసీబీ ముందు ఉంచుతా. ఇది పూర్తిగా రాజకీయ ప్రేరిపిత కేసు. ప్రత్యర్థులపై తప్పుడు కేసులు బనాయించడం కేవలం బీజేపీకే సాధ్యం. ఈ కేసు పూర్తిగా తప్పుడు కేసు. ఈ కేసులో ఎలాంటి అవినీతి బయటపడే ఛాన్స్ లేదు.' అని సిసోడియా అన్నారు.

వివాహం లేకుండానే 100 మందికి పైగా సంతానం

నా ఆస్తంతా వారికే పంచేస్తా..: టెలిగ్రామ్ సీఈఓ పావెల్ దురోవ్

న్యూఢిల్లీ-నవభూమి:టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు, సీఈఓ పావెల్ దురోవ్ మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. తనకు ఇంకా వివాహం కానప్పటికీ, తనకు 100 మందికి పైగా సంతానం ఉన్నారని, వారందరికీ తన 20 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 1.6 లక్షల కోట్లు) సంపదను పంచేస్తానని సంచలన ప్రకటన చేశారు. ఈ అసాధారణ నిర్ణయం టెక్ ప్రపంచంలోనే కాదు, అంతర్జాతీయంగా విస్తృత చర్చకు దారితీసింది.దురోవ్ గతంలోనే తన వ్యక్తిగత జీవితం గురించి కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తనకు ముగ్గురు సహజీవన భాగస్వాముల ద్వారా ఆరుగురు పిల్లలు ఉన్నారని, అదనంగా తాను వీర్యదానం చేయడం ద్వారా 12 దేశాల్లో 100 మందికి పైగా పిల్లలు జన్మించారని వివరించారు. ఇప్పుడు, ఈ మొత్తం 100 మందికి పైగా తన సంతానానికి తన ఆస్తిని పంచాలని నిర్ణయించుకోవడం ద్వారా ఆయన మరో అడుగు ముందుకేశారు. తన సొంత పిల్లలతో పాటు బయోలాజికల్ సంతానాన్ని కూడా సమానంగా చూస్తానని, తన మరణానంతరం వారందరూ ఐక్యంగా ఉంటారని ఆశిస్తున్నానని దురోవ్ నొక్కి చెప్పారు.

40వ ఏటనే వీలునామా వెనుక దురోవ్ ఆలోచనతన 40వ ఏటనే వీలునామా రాయడానికి గల కారణాలను పావెల్ దురోవ్ స్వయంగా వివరించారు. డిజిటల్ ప్రపంచంలో భావప్రకటనా స్వేచ్ఛ, గోప్యత వంటి విలువలను కాపాడే తన పనిలో అనేక ప్రమాదాలు ఉన్నాయని, శక్తివంతమైన దేశాలతో సహా చాలా మంది శత్రువులు తనకు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. అందుకే తన పిల్లలను రక్షించుకోవడానికి, టెలిగ్రామ్ తన విలువలకు కట్టుబడి ఉండేలా చూసుకోవడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.తన తర్వాత టెలిగ్రామ్ ఒక లిలిలాభాపేక్ష లేని సంస్థ (నాన్-ప్రాఫిట్ ఫౌండేషన్)లిలిగా కొనసాగుతుందని దురోవ్ స్పష్టం చేశారు. ఇది తన స్థాపించిన విలువలు %-% గోప్యత, భావప్రకటనా స్వేచ్ఛ %-% లకు కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. ఇది ఆయన టెలిగ్రామ్ పట్ల తనకున్న అంకితభావాన్ని, మరియు వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ శ్రేయస్సు పట్ల తనకున్న నిబద్ధతను తెలియజేస్తుంది.

పిల్లల భవిష్యత్తుపై వినూత్న షరతు

దురోవ్ తన వీలునామాలో ఒక కీలకమైన షరతు కూడా పెట్టారు. తన పిల్లలకు తమ 30 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు తన సంపద అందుబాటులో ఉండదని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వెనుక లోతైన ఆలోచన ఉంది. వారు స్వతంత్రంగా జీవించాలని, సొంత మార్గాలను ఏర్పరచుకోవాలని ఆయన కోరుకుంటున్నారు. తన పిల్లలు కష్టపడి తమకంటూ ఒక గుర్తింపును ఏర్పరచుకోవాలని, కేవలం తన ఆస్తిపై ఆధారపడకుండా తమ సామర్థ్యాలను నిరూపించుకోవాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు.దాదాపు 15 సంవత్సరాల క్రితం, ఒక స్నేహితుడికి సహాయం చేయడానికి దురోవ్ స్పెర్మ్ డొనేషన్ చేయడం ప్రారంభించారని, దీని ఫలితంగానే 100 మందికి పైగా పిల్లలు జన్మించారని తెలుస్తోంది. టెక్ ప్రపంచంలో ఒక విజేతగా, అలాగే వ్యక్తిగత జీవితంలో ఒక వినూత్న ఆలోచనాపరుడిగా పావెల్ దురోవ్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఆయన నిర్ణయం వారసత్వం, కుటుంబం, సాంకేతికత భవిష్యత్తు గురించి కొత్త చర్చకు తెర తీసింది.

ప్రియుడితో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన కానిస్టేబుల్

వైశాలి-నవభూమి:భార్య అంటే విపరీతమైన ఇష్టం, ప్రేమ. ఆమెకు చదువంటే ఇష్టం అని తెలుసుకుని పెళ్లయ్యాక కూడా చదివించాడు. తల్లి నగలు అమ్మి మరీ ఆమెకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చే వరకు చదివించాడు. ఆమె కూడా భర్త కష్టాన్ని అర్థం చేసుకుని బాగా చదివింది. అనుకున్నట్లుగానే ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించింది. కానీ ఆ తర్వాతే ఆమె మరో వ్యక్తి మోజులో పడింది. తన కోసం ఎంతగానో కష్టపడి, ఎన్నో త్యాగాలు చేసిన భర్తను మర్చిపోయి.. ప్రియుడితో ఎంజాయ్ చేసింది. భర్త ఆమెను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాడు. మరి ఆ తర్వాత ఏం జరిగింది..?బీహార్ రాష్ట్రంలోని వైశాలి జిల్లాకు చెందిన పంకజ్ కుమార్ షాకు 2020 ఫిబ్రవరి 10వ తేదీన పూజా కుమారితో వివాహం జరిగింది. అయితే భార్య అంటే ఎంతో ప్రేమ ఉండగా.. ఆమె మనసు తెలుసుకుని ఇష్టాలన్నీ నెరవేర్చాలనుకున్నాడు. ఈ క్రమంలోనే భార్యకు చదువంటే ఇష్టమని తెలిసి.. ఎంతైనా సరే కష్టపడి ఆమె కల నెరవేర్చాలనుకున్నాడు.

భార్యను కష్టపడి చదివిస్తే.. కానిస్టేబుల్ అయ్యాక ప్రియుడితో ఇలా..ఇబ్బందులు ఎదురైనా తట్టుకుంటూ.. తన భార్య చదువుకు అండగా నిలిచాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగోలేకపోయినా.. తన తల్లి బంగారు నగలను అమ్మి మరీ ఆమెను చదివించాడు పంకజ్ కుమార్ షా. పోలీస్ ఉద్యోగాలకు శిక్షణ ఇప్పించాడు. పూజా కుమారి కూడా అతని ఆశలన్నీ నిజం చేస్తూ.. బీహార్ అగ్నిమాపక దళంలో కానిస్టేబుల్‌గా ఉద్యోగం సంపాదించింది. ఉద్యోగం వచ్చిన తర్వాత వారి జీవితం చక్కబడుతుందని ఆ భర్త ఆశించాడు. కానీ, పరిస్థితి తలకిందులైంది.ఇన్నాళ్లు తన పడ్డ కష్టానికి ప్రతిఫలం అనుభవించబోతున్నానని సంబుర పడిపోయాడు పంకజ్. కానీ ఉద్యోగం రాగానే పూజా కుమారి ప్రవర్తనలో మార్పు వచ్చింది. ముఖ్యంగా ఆమె పని చేసే చోటే రాహుల్ అనే ఓ వ్యక్తి పరిచయం కాగా.. అతడిపై మనసు పారేసుకుంది. అతడికి కూడా ఈమె నచ్చగా.. ఇద్దరూ చాటుమాటుగా వ్యవహారం సాగిస్తున్నారు. కొంత కాలంగా పూజా కుమారి ప్రవర్తనలో తేడాను గమనించిన పంకజ్ కుమార్.. ఆమెపై ఓ కన్నేశాడు. ఆమె రాహుల్‌తో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్లు గుర్తించాడు. ఈ క్రమంలో వారిద్దరూ ఏకాంతంగా గడుపుతుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాడు.భర్త అకస్మాత్తుగా ఇంట్లోకి రాగా.. ఆ పూజా కుమారి చాకచక్యంగా తన ప్రియుడు రాహుల్ ని మంచం కింద దాచి పెట్టింది. అంతేకాకుండా తాను డ్యూటీలో ఉన్నానని నమ్మించడానికి తన యూనిఫాం ధరించి భర్త ముందు నిలబడింది. అయితే భర్తకు అనుమానం వచ్చి మంచం కింద చూడగా.. రాహుల్ దొరికిపోయాడు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన పంకజ్ కుమార్ ఆమె ద్రోహాన్ని చూసి ఆవేదనకు గురయ్యాడు.నమ్మకద్రోహం చేసిన భార్యపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు పంకజ్ కుమార్. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కర్రలతో పొట్టుపొట్టు కొట్టుకున్న కేదార్‌నాథ్ యాత్రికులు

న్యూఢిల్లీ-నవభూమి:కేదార్‌నాథ్ పుణ్యక్షేత్ర దర్శనానికి వచ్చిన యాత్రికుల మధ్యే తీవ్ర ఘర్షణ చెలరేగింది. పార్కింగ్ విషయంలో ఏర్పడ్డ చిన్న గొడవతో.. భక్తులు ఒకరిపై ఒకరు కర్రలతో దాడి చేసుకున్నారు. తోటి యాత్రికులు వచ్చి ఆపినా ఆగకపోవడంతో.. స్థానిక పోలీసులు రంగంలోకి దిగారు. ముందుగా మాటలతో చెప్పారు. అయినా వారు శాంతించకపోవడంతో.. లాఠీఛార్జ్ చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకు వచ్చారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట తెగ వైరల్ అవుతుండగా.. నెటిజెన్లు షాక్ అవుతున్నారు. దైవ దర్శనానికి వెళ్లి ఇంత దారుణంగా కొట్టుకోవడం ఏంటి సామీ అంటూ కామెంట్లు చేస్తున్నారు.

కేదార్‌నాథ్ యాత్రలో అపశృతి చోటు చేసుకుంది. పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడానికి వచ్చిన యాత్రికుల మధ్యే తీవ్ర ఘర్షణ జరిగింది. పార్కింగ్ విషయంలో చెలరేగిన చిన్న వివాదంతో.. ఒకరిపై ఒకరు కర్రలతో దాడి చేసుకున్నారు. ఈ ఘటన ఉత్తరాఖండ్‌లోని సోన్‌ప్రయాగ్‌లో చోటుచేసుకుంది. ఈ గొడవకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర కలకలం రేగుతోంది. అసలు దైవ దర్శనానికి వెళ్లిన వీరు అంత దారుణంగా కొట్టుకోవడం ఏంటంటూ నెటిజెన్లు షాక్ అవుతున్నారు. కేదార్‌నాథ్ యాత్ర మార్గంలో కీలకమైన కూడలి అయిన సోన్ ప్రయాగ్‌లోని పార్కింగ్ ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. పార్కింగ్ విషయంలో చెలరేగిన చిన్న గొడవతో.. యాత్రికుల వాగ్వాదానికి దిగారు. అసభ్య పదజాలంతో ఇష్టం వచ్చినట్లుగా తిట్టుకున్నారు. ఈక్రమంలోనే కోపం ఎక్కువై భౌతిక ఘర్షణకు దిగారు. మొత్తంగా ముగ్గురు నలుగురు వ్యక్తులు.. పెద్ద పెద్ద కర్రలతో ఒకరినొకరు విపరీతంగా కొట్టుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అనేక మంది పర్యాటకులు వీరి గొడవను చూస్తూనే ఉండిపోయారు. కానీ ఏ ఒక్కరూ ఆపేందుకు ధైర్యం చేయలేదు.

వీడియో ఫూటేజ్‌లను ధ్వంసం చేయండి.. రాష్ట్రాలకు ఎలక్షన్ కమిషన్ ఆదేశం

న్యూఢిల్లీ-నవభూమి: కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు ఇచ్చింది. పోలింగ్ బూత్‌లకు చెందిన సీసీటీవీ కెమెరా, వెబ్ కాస్టింగ్, వీడియో ఫూటేజ్ లను.. ఎన్నికలు ముగిసిన 45 రోజుల తర్వాత ధ్వంసం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘాలకు ఆదేశాలు ఇచ్చింది. తమ వద్ద ఉన్న ఎలక్ట్రానిక్ డేటాను దుర్వినియోగం చేస్తున్నారని ఈసీ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే ఆ వీడియో ఫూటేజ్ డేటాను ధ్వంసం చేయాలని సూచించినట్లు ఈసీ చెప్పింది. మే 30వ తేదీన ఇదే అంశంపై రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్లకు ఈసీ లేఖలు రాసింది.

ఎన్నికల సమయంలో వేర్వేరు దశల్లో ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, సీసీటీవీ, వెబ్‌కాస్టింగ్ చేయాలని గతంలో రాష్ట్ర ఎన్నికల సంఘాలకు ఆదేశాలు ఇచ్చామని, వాస్తవాని ఎన్నికల చట్టాల ప్రకారం ఇలాంటి రికార్డింగ్‌లు తప్పనిసరి కాదు అని, కానీ ఆ వీడియోలను అంతర్గత అంచనా వేసేందుకు కమిషన్‌కు ఉపయోగపడుతాయని ఈసీ తెలిపింది. కానీ ఎన్నికల్లో పోటీ చేయని వారు.. తమ ఎలక్ట్రానిక్ డేటాను దుర్వినియోగం చేస్తున్నట్లు ఇటీవల గుర్తించామని ఈసీ పేర్కొన్నది. తమ డేటాతో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని, సోషల్ మీడియాలో విద్వేషకర ప్రచారం జరుగుతుందని ఈసీ చెప్పింది. ఈ నేపథ్యంలోనే సీసీటీవీ డేటా, వెబ్‌కాస్టింగ్, ఫోటోగ్రఫీకి సంబంధించిన డేటాను 45 రోజుల వరకు మాత్రమే నిల్వ చేయాలని, ఆ తర్వాత దాన్ని ధ్వంసం చేయాలని రాష్ట్ర సంఘాలకు ఆదేశాలు ఇచ్చినట్లు ఎన్నికల సంఘం పేర్కొన్నది.ఎన్నికల పోలింగ్ సరళిపై ఎలక్ట్రానిక్ డేటా కావాలని ఎవరైనా పిటీషన్ దాఖలు చేస్తానే ఆ డేటాను నిక్షిప్తం చేయాలని, లేదంటే ఆ నియోజకవర్గ డేటాను ధ్వంసం చేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు ఈసీ తెలిపింది. డేటాను దుర్వినియోగం చేయకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు ఈసీ చెప్పింది.

నిర్వహణపరమైన సమస్యలు.. పలు విమాన సర్వీసులను రద్దు చేసిన ఎయిర్ ఇండియా

న్యూఢిల్లీ-నవభూమి: టాటా గ్రూప్ ఆధ్వర్యంలోని ఎయిర్ ఇండియా సమస్యల వలయంలో చిక్కుకొన్నది. మొన్న జరిగిన విమాన ప్రమాదం ఘటన మరవకముందే ఈ సంస్థకు చెందిన పలు విమానాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తుతుండటం చర్చనీయాంశంగా మారింది. దీంతో సంస్థ ఎయిర్ ఇండియా విమానాల్లో రక్షణ తనిఖీలు చేపడుతోంది. ఈ క్రమంలో నిర్వహణపరమైన) ఇబ్బందులతో జాతీయ, అంతర్జాతీయంగా నడిచే పలు విమాన సర్వీసులను సంస్థ రద్దు చేస్తోంది. ఈ క్రమంలో శుక్రవారం కూడా పలు సర్వీసులను సంస్థ రద్దు చేసింది.నిర్వహణ, కార్యాచరణ కారణాల వల్ల నేడు జాతీయ, అంతర్జాతీయంగా నడిచే పలు విమానాలను రద్దు చేస్తున్నట్లు ఎయిర్ ఇండియా శుక్రవారం ప్రకటించింది. రద్దైన విమానాల్లో దుబాయ్ నుంచి చెన్నైకి రావాల్సిన AI906 విమానం, ఢిల్లీ నుంచి మెల్‌బోర్న్‌కు వెళ్లాల్సిన %ూ×%308 విమానం, మెల్‌బోర్న్ నుంచి ఢిల్లీకి రావాల్సిన %ూ×%309 విమానం, దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు రావాల్సిన %ూ×%2204 విమానం, పూణె నుంచి ఢిల్లీకి రావాల్సిన %ూ×%874 విమానం, అహ్మదాబాద్ నుంచి ఢిల్లీకి రావాల్సిన %ూ×%456 విమానం, హైదరాబాద్ టు ముంబైకి వెళ్లాల్సిన %ూ×%-2872 విమానం, చెన్నై నుంచి ముంబైకి వెళ్లాల్సిన %ూ×%571 విమానాలు ఉన్నాయి.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. ఇద్దరు మావోయిస్టులు మృతి

కొత్తగూడెం-నవభూమి: చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో భద్రతా దళాలు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. వివరాలిలా ఉన్నాయి.. చత్తీస్‌గఢ్ రాష్ట్రం కాంకేర్ జిల్లా చోటే భేతియా పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతాల్లో మావోయిస్టులు ఉన్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు బీఎస్ఎఫ్ డిఆర్జి భద్రతా దళాలు సంయుక్తంగా సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలో ఆమతోల కల్పార్ గ్రామాల మధ్య ఉన్న కొండ ప్రాంతాల్లో శుక్రవారం



విమానాన్ని కూల్చేస్తా.. ఎయిర్ ఇండియా పైలట్, సిబ్బందికి మహిళా డాక్టర్ బెదిరింపులు

న్యూఢిల్లీ-నవ భూమి: ఎయిర్ ఇండియా విమానాన్ని కూల్చేస్తానంటూ బెదిరింపులకు దిగిన ఓ మహిళా డాక్టర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆమెపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మంగళవారం ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం ఐఎక్స్2749లో ఈ ఘటన జరిగింది.వ్యాస్ హిరల్ అనే మహిళ ప్యాసెంజర్ విమానంలో రచ్చ రచ్చ చేశారు. తొలుత విమానమెక్కిన ఆమె తన లగేజీని ముందు వరుసలో వదిలేసి వెళ్లి తన సీటులో కూర్చున్నారు. ఇది గమనించిన క్రూ ఆమెను లగేజీని తన సీటుపై కంపార్ట్‌మెంట్‌లో పెట్టుకోవాలని సూచించారు. అక్కడి నుంచి మహిళ రచ్చ చేయడం ప్రారంభించారు. లగేజీని తన సీటు వద్దకు తీసుకురావాలంటూ సిబ్బందిని డిమాండ్ చేశారు. సిబ్బంది ఎంతగా నచ్చ చెప్పేందుకు ప్రయత్నించినా, చివరకు పైలట్ స్వయంగా రంగంలోకి దిగినా ఆమె లక్ష్య పెట్టలేదు.తొటి ప్రయాణికులు నచ్చ చెబుతున్నా వినిపించుకోకుండా వారిపై నోరు పారేసుకున్నారు. చివరకు విమానాన్ని కూల్చేస్తానంటూ బెదిరింపులకు దిగారు. దీంతో, సిబ్బంది వెంటనే అప్రమత్తమై సీఎస్ఐఎఫ్ పోలీసులకు సమాచారం అందించారు. వారు మహిళను విమానం నుంచి కిందకు దించేశారు. ఆమెపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బెంగళూరులోని యలహంకలోని శివనహళ్లిలో మహిళా డాక్టర్ ఉంటున్నట్టు తెలుస్తోంది.ఇదిలా ఉంటే, ఎయిర్ ఇండియా ప్రమాదం నుంచి బయటపడ్డ ఒకే ఒక ప్రయాణికుడు విశ్వాస్ అసత్యాలు చెబుతున్నాడంటూ నటి సుచిత్ర కృష్ణమూర్తి నెట్టింట తాజ్గా పోస్టు పెట్టడం కలకలం రేపింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

మోదీ 4 రోజుల్లో 3 దేశాల పర్యటన

న్యూఢిల్లీ-నవభూమి:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఇటీవల 3 దేశాల్లో పర్యటించారు. 4 రోజుల్లోనే సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాలను సందర్శించారు. ఈ 4 రోజుల పర్యటనల్లో భాగంగా కెనానాస్కిలో జరిగిన జీ7 సదస్సులో.. ప్రధాని మోదీ వివిధ దేశాలకు చెందిన అధినేతలను కలిశారు. ఈ సందర్భంగా భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వం, కళాత్మక సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండే హస్తకళలు, కళాఖండాలు, అపారమైన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచ నేతలకు గిఫ్ట్‌లుగా అందించారు. ఈ బహుమతులలో బిహార్‌కు చెందిన ఇత్తడి బోధి వృక్షం.. తమిళనాడు డోక్రా నంది.. ఒడిశా కోణార్క్ చక్రం.. మహారాష్ట్ర కొల్హాపూరి వెండి కుండ.. కాశ్మీరీ సిల్క్ కార్పెట్ వంటి వస్తువులు ఉన్నాయి. ఇవి కేవలం పలు దేశాల అధినేతలకు అందించిన గిఫ్ట్‌లుగా మాత్రమే చూడకుండా.. మన దేశంలోని వివిధ రాష్ట్రాలకు సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చూపించేందుకు జీ7 సదస్సు వేదికగా మారింది.కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీకి ప్రధాని మోదీ ఇత్తడి బోధి వృక్షాన్ని అందించారు. చేతితో చెక్కిన బిహార్‌కు చెందిన ఇత్తడి బోధి వృక్షం విగ్రహాన్ని మార్క్ కార్నీకి.. మోదీ బహుమతిగా ఇచ్చారు. ఇది ఆధ్యాత్మిక జ్ఞానోదయానికి చిహ్నం. దీని వెండి కుండపై పువ్వులు, పైస్లీ డిజైన్‌లు అద్భుతంగా చెక్కి ఉన్నాయి.

డోక్రా నంది:ఫ్రెంచ్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్‌కు ప్రధాని మోదీ డోక్రా నంది శిల్పాన్ని అందించారు. తమిళనాడుకు చెందిన మైనపు పోత పద్ధతిలో తయారు చేసిన ఈ ఇత్తడి నంది బహుమతిని ఇచ్చారు. శివుడి పట్ల భక్తికి ప్రతీకగా డోక్రా నంది ఎమ్మాన్యుయేల్ మాక్రాన్‌కు మోదీ అందించారు.

శాండ్‌స్టోన్ కోణార్క్ చక్రం

జర్మన్ ఛాన్సలర్ ఫ్రీడ్రిక్ మెర్జ్‌కు శాండ్‌స్టోన్ కోణార్క్ చక్రాన్ని ప్రధాని మోదీ బహూకరించారు. ఒడిశాకు చెందిన 13వ శతాబ్దపు కోణార్క్ చక్రం ప్రతిరూపాన్ని నరేంద్ర మోదీ ఫ్రీడ్రిక్ మెర్జ్‌కు బహుమతిగా ఇచ్చారు. ఈ కోణార్క్ చక్రం.. సమయం, కదలిక, విశ్వానికి చిహ్నంగా ఉంటుంది.

కొల్హాపురి వెండి కుండ

ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్‌కు ప్రధాని మోదీ.. కొల్హాపురి వెండి కుండను బహుమతిగా అందించారు. మహారాష్ట్రకు చెందిన ఘన వెండితో తయారు చేసిన కొల్హాపురి వెండి కుండను నరేంద్ర మోదీ గిఫ్ట్‌గా ఇచ్చారు. కొల్హాపురి వెండి కుండను కళాత్మకత, ఆచరణాత్మకత కలయికగా భావిస్తారు.

సిల్వర్ ఫిలిగ్రీ క్లచ్ పర్సు

కెనడా గవర్నర్ జనరల్ మేరీ సైమన్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. సిల్వర్ ఫిలిగ్రీ క్లచ్ పర్సును బహుమతిగా ఇచ్చారు. ఒడిశాలోని కటక్‌కు చెందిన సిల్వర్ ఫిలిగ్రీ వర్క్ క్లచ్ పర్సును మోదీ ఆయనకు అందించారు. ఈ సిల్వర్ ఫిలిగ్రీ వర్క్ క్లచ్ కళ 500 ఏళ్లకు పైగా చరిత్ర కలిగి ఉంది.

ఎబోనీ జాలీ వర్క్ బాక్స్

%అల్బెర్టా ప్రీమియర్ డానియెల్ స్మిత్‌కు ప్రధాని మోదీ ఎబోనీ జాలీ వర్క్ బాక్స్‌ను గిఫ్ట్‌గా అందించారు. రాజస్థాన్‌కు చెందిన వెండి నక్కాషీతో కూడిన ఎబోనీ వుడ్ జాలీ వర్క్ బాక్స్‌ను ప్రధాని మోదీ ఇచ్చారు. ఈ ఎబోనీ జాలీ వర్క్ బాక్స్ మూతపై చేతితో పెయింట్ చేసిన నెమలి చిత్రం ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

పాపియర్ మాషే బాక్స్

అల్బెర్టా లెఫ్టినెంట్ గవర్నర్ సల్మా లఖానీకి పాపియర్ మాషే బాక్స్‌ను ప్రధాని మోదీ బహుమతిగా ఇచ్చారు. జమ్మూ కాశ్మీర్‌కు చెందిన గోల్డ్ లీఫ్ వర్క్‌తో కూడిన పాపియర్ మాషే బాక్స్‌ను గిఫ్ట్‌గా అందించారు. ఇందులో పువ్వులు, చినార్ ఆకులు, పక్షులు, ప్రకృతి దృశ్యాలు చిత్రించి ఉండటంతో మరింత ఆకర్షణీయంగా మారింది.

కేన్ అండ్ బాంబూ బోట్

బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ సిల్వాకు కేన్ అండ్ బాంబూ బోట్ బహుమతిని ప్రధాని మోదీ ఇచ్చారు. మేఘాలయకు చెందిన స్వచ్ఛమైన పదార్థాలతో తయారు చేసిన వెదురు, రెల్లు పడవను నరేంద్ర మోదీ బహుమతిగా అందించారు.

ఇత్తడి డోక్రా గుర్రం

దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసాకు ప్రధాని మోదీ.. ఇత్తడి డోక్రా గుర్రం ఇచ్చారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఇత్తడి డోక్రా గుర్రాన్ని అందజేశారు. ఈ ఇత్తడి డోక్రా గుర్రం శక్తి, విధేయతకు ప్రతీకగా ఉంటుంది.

మధుబని పెయింటింగ్

దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్‌కు ప్రధాని మోదీ మధుబని పెయింటింగ్ గిఫ్ట్‌గా అందించారు. బిహార్‌కు చెందిన మధుబని పెయింటింగ్‌ను ఆయనకు మోదీ బహుమతిగా ఇచ్చారు. ఈ మధుబని పెయింటింగ్‌ను మిథిలా కళ అని కూడా పిలుస్తారు.

వార్లీ పెయింటింగ్

మెక్సికన్ అధ్యక్షురాలు క్లౌడియా షైన్‌బామ్ పార్డోకు ప్రధాని నరేంద్ర మోదీ వార్లీ పెయింటింగ్‌ను అందించారు. మహారాష్ట్రకు చెందిన వార్లీ పెయింటింగ్‌ను గిఫ్ట్‌గా ఇచ్చారు. ఈ వార్లీ పెయింటింగ్ ఆదివాసీ కళారూపం, దైనందిన జీవితాన్ని వర్ణిస్తుంది.

పఠచిత్ర పెయింటింగ్

క్రొయేషియా అధ్యక్షుడు జోరాన్ మిలనోవిక్‌కు పఠచిత్ర పెయింటింగ్‌ను ప్రధాని మోదీ బహుమతిగా ఇచ్చారు. ఒడిశాకు చెందిన పఠచిత్ర పెయింటింగ్‌ను గిఫ్ట్‌గా అందించారు. ఇది భారతీయ పురాణ కథలను, ముఖ్యంగా కృష్ణుడు, జగన్నాథ సంప్రదాయాన్ని పఠచిత్ర పెయింటింగ్ వర్ణిస్తుంది. క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెన్‌కోవిక్‌కు వెండి క్యాండిల్‌స్టాండ్ ఇచ్చారు.

బెంగాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. తొమ్మిది మంది మృతి

పురులియా-నవభూమి: పశ్చిమబెంగాల్‌లో ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. బొలేరో వాహనం ట్రక్కును ఢీ కొట్టింది. ఈ ఘటనలో తొమ్మిది మంది మృతి చెందారు. పురులియా జిల్లాలో శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బలరాంపూర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని నామ్షాల్ సమీపంలోని జాతీయ రహదారి 18పై ఈ ఘటన చోటు చేసుకుంది. పురులియాలోని బారాబజార్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోగల అడబానా గ్రామానికి చెందిన పలువురు జార?ండ్‌లోని నిమ్దిహ్ ప్రాంతంలో తిలైతాండ్‌లో జరుగుతున్న ఓ వివాహ కార్యక్రమానికి బొలెరో వాహనంలో వెళ్లారు. కార్యక్రమం ముగించుకుని తిరిగి వస్తుండగా.. వీరు ప్రయాణిస్తున్న బొలేరో వాహనం అదుపుతప్పి ట్రక్కును బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో బొలేరో వాహనంలోని తొమ్మిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా.. వారంతా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రపతి ముర్ముకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మోదీ

న్యూఢిల్లీ-నవభూమి: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు, నాయకులు రాష్ట్రపతికి బర్త్‌డే విషెష్ తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం ముర్ముకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.'ఆమె జీవితం, నాయకత్వం దేశవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. ప్రజా సేవ, సామాజిక న్యాయం, సమ్మళిత అభివృద్ధి పట్ల ఆమె అచంచలమైన నిబద్ధత అందరికీ ఆశ, బలాన్ని ఇస్తుంది. పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడానికి ముర్ము ఎనలేని కృషి చేశారు. ఆమెకు ఆ దేవుడు ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నా' అని మోదీ ఎక్స్‌లో రాసుకొచ్చారు.

ఎంపీ శశిథరూర్ వ్యాఖ్యలు.. స్పందించిన కాంగ్రెస్ పార్టీ

తిరువనంతపురం-నవభూమి: కేరళలోని నిలంబూర్ అసెంబ్లీ స్థానానికి ఇటీవల ఉప ఎన్నిక జరిగింది. ఈ ఉప ఎన్నికల వేళ ప్రచారానికి తనను కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించలేదంటూ తిరువనంతపురం ఎంపీ, ఆ పార్టీ సీనియర్ నేత శశిథరూర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ స్పందించింది. శుక్రవారం కేరళ కాంగ్రెస్ పార్టీ చీఫ్ సన్నీ జోసఫ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ ఉప ఎన్నికల ప్రచారం కోసం రూపొందించిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఎంపీ శశిథరూర్ పేరు ఉందన్నారు.అందుకు సంబంధించిన జాబితాను కేంద్ర ఎన్నికల సంఘానికి సైతం సమర్పించామని వివరించారు. అంతకు మించి ఈ వ్యవహారంపై తాను స్పందించ లేనంటూ ఆయన పేర్కొన్నారు. అయితే ఈ ఉప ఎన్నికల ప్రచారానికి కేంద్ర మాజీ మంత్రి ఏకే ఆంటోని తప్ప మిగిలిన నేతలంతా సహకరించారన్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన అర్యాదన్ షౌకత్‌ను మద్దతుగా రమేశ్ చన్నీతాల, కె సురేశ్ ఈ ప్రచారంలో పాల్గొన్నారని గుర్తు చేశారు.

ఓటమి భయంతో డీఎంకేలో వణుకు..

చెన్నై-నవభూమి: వచ్చే యేడాది జరుగనున్న శాసనసభ ఎన్నికలలోపే మిత్రపక్షాలు అధిక సీట్ల కోసం పట్టుబట్టి కూటమి నుంచి వెళ్లిపోతాయని, ఆ ఎన్నికల్లో ఘోరపరాజయం తప్పదని డీఎంకే నేతలకు వణుకు పట్టుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ విమర్శించారు. గురువారం ఉదయం ఆయన పార్టీ నేతలతో కలిసి వడపళనిలోని మురుగన్ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ డీఎంకే కూటమిలో ఇప్పటికే డీపీఐ అలకపాన్పు వహిస్తోందని, ఈసారి 15 స్థానాలను కేటాయించాలంటూ పట్టుబడుతోందన్నారు.

మదురైలో ఈ నెల 22న జరుగనున్న మురుగన్ భక్తుల మహానాడు కోసం తామంతా పక్షం రోజులపాటు వ్రతమాచరిస్తున్నామని, ఆ కారణంగానే రోజూ సమీప ప్రాంతాల్లో ఉన్న మురుగన్ ఆలయాలను దర్శించుకుంటున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా మురుగన్ భక్తుల మహానాడుకు హాజరుకానుండడంతో ఆయన కూడా దీక్ష కొనసాగిస్తున్నారని నయినార్ నాగేంద్రన్ తెలిపారు.

మా పార్టీలో సంక్షోభానికి డీఎంకే కారణం కాదు..

చెన్నై-నవభూమి: పాట్టాలి మక్కల్ కట్చి (పీఎంకే)లో ప్రస్తుతం నెలకొన్న సంక్షోభానికి డీఎంకే కారణం కాదని ఆ పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ రాందాస్(స్పష్టం చేశారు. నగరంలో అస్వస్థతకు గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న పార్టీ గౌరవాధ్యక్షుడు జీకే మణి, ఎమ్మెల్యే అరుళ్‌ను పరామర్శించేందుకు గురువారం రాందా స్ దిండివనం నుం డి నగరానికి చేరుకున్నారు. ఆ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... పార్టీ కార్యాచరణ అధ్యక్షుడు అన్బుమణి ఆరోపించినట్లు పార్టీలోని సంక్షోభ పరిస్థితులకు డీఎంకే సంబంధం లేదని,

భర్తకు మత్తుమందు ఇచ్చి నగలతో పరారైన భార్య

న్యూఢిల్లీ-నవభూమి:ఇటీవలి కాలంలో సరికొత్త ట్రెండ్ వెలుగులోకి వచ్చింది. పెళ్లి చేసుకుని భర్తతో కొన్ని రోజులు గడిపి.. ఆ తర్వాత ప్రియుడితో పారిపోతున్న ఘటనలు తరచూ బయటికి వస్తున్నాయి. ఇందులో కొందరు భర్తలను వదిలేసి వెళ్తుండగా.. మరికొందరు భర్తలను అడ్డు తప్పించుకుని వెళ్తున్నారు. దీంతో ఇప్పుడు పెళ్లిళ్లు అంటేనే యువకులు భయపడే పరిస్థితి నెలకొంది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మేఘాలయ హనీమూన్ మర్డర్ కేసు తర్వాత ఇలాంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల జార?ండ్‌లో ఓ మహిళ పెళ్లైన 10 రోజులకే భర్తకు విషమిచ్చి చంపేసి.. వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. ఇక ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ యువతి పెళ్లైన 36 రోజులకే హనీమూన్‌కు ముందై భర్తను వదిలేసి ప్రియుడితో వెళ్లిపోయింది. అది తెలిసి ఆ భర్త హమ్మయ్య బతికిపోయా అంటూ ఊపిరి పీల్చుకున్నాడు. తాజాగా అదే ఉత్తర్‌ప్రదేశ్‌లో మరో సంచలన ఘటన చోటు చేసుకుంది.ఉత్తర్‌ప్రదేశ్ హాపూర్ జిల్లాలోని సిటీ కొత్వాలి ప్రాంతం సారవా గ్రామంలో ఈ సంఘటన జరిగింది. వివాహం జరిగిన దాదాపు 50 రోజుల తర్వాత.. ఆ నవ వధువు తన ప్రియుడితో లేచిపోయింది. అయితే తన భార్య పోతూ పోతూ లక్షల విలువైన నగలు, డబ్బుతో పారిపోయిందని ఆ భర్త పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు.. అతని భార్యను పట్టుకుని.. ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు.సారావా గ్రామానికి చెందిన సల్మాన్ వడ్రంగి పనిచేస్తూ జీవిస్తున్నాడు. ఏప్రిల్ 25వ తేదీన లోనీ ప్రాంతంలో నివసించే సనా అనే యువతితో సల్మాన్ పెళ్లి చేసుకున్నాడు. మే 13వ తేదీన రాత్రి సనా.. తన భర్త, కుటుంబ సభ్యులకు లస్సీ చేసి అందించింది. ఆ లస్సీ తాగిన తర్వాత అంతా స్పృహ తప్పి పడిపోయారు. ఉదయం 7 గంటల ప్రాంతంలో.. ఇంటి చుట్టుపక్కల వారు తలుపు తెరిచి వారిని నిద్రలేపారు. అయితే తన భార్య కనిపించకపోవడంతో సల్మాన్‌కు అనుమానం వచ్చింది. తన ఇంట్లో ఉన్న రూ.44,500 నగదు, లక్షల విలువైన నగలు కూడా మాయమయ్యాయని వారు గుర్తించారు.

దీంతో ఆ పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను సల్మాన్ కుటుంబం చెక్ చేయగా అసలు విషయం బయటికి వచ్చింది. రాత్రి 12:30 గంటలకు సనా.. ఓ యువకుడితో బైక్‌పై వెళ్తున్నట్లు ఆ వీడియోలో గుర్తించారు. దీని ఆధారంగా లస్సీలో సనా మత్తు పదార్థాలు కలిపి తాగించి.. ఆపై తన ప్రియుడితో పారిపోయిందని కుటుంబ సభ్యులు పసిగట్టారు. ఇదే విషయాన్ని సనా కుటుంబ సభ్యులకు చెప్పినా వారి నుంచి సరైన సమాధానం రాలేదు. దీంతో వారు హాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. హాపూర్ కొత్వాలిలో కేసు నమోదు చేసిన పోలీసులు ఎట్టకేలకు సనాను పట్టుకున్నారు. ఆ తర్వాత తన భర్తతో వెళ్లేందుకు సనా నిరాకరించడంతో పోలీసులు ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించారు.

లామ్నుంథెం సింగ్సన్‌కు కడసారి వీడ్కోలు.. భారీగా తరలి వచ్చిన ప్రజలు

ఇంఫాల్-నవభూమి: అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన ఘటనలో మరణించిన లామ్నుంథెం సింగ్సన్ మృతదేహం స్వస్థలానికి చేరుకుంది. గురువారం రాత్రి ఆమె మృతదేహాన్ని మణిపూర్‌లోని కాంగ్పోక్పి పట్టణానికి చేరింది. అంతకుముందు అహ్మదాబాద్ నుంచి దిమ్మాపూర్‌లోని విమానాశ్రయానికి ఆమె మృతదేహాన్ని ఇండిగో విమానంలో తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఈ మృతదేహాన్ని తీసుకు వెళ్లేందుకు ఆమె కుటుంబ సభ్యులు, కూకీ తెగకు చెందిన ప్రజలతోపాటు ఉన్నతాధికారులు భారీ ఎత్తున విమానాశ్రయానికి తరలి వచ్చారు. అనంతరం దిమ్మాపూర్ నుంచి ఆమె స్వస్థలం కాంగ్పోక్పికి భారీ ఊరేగింపుగా తీసుకు వెళ్లారు.

ఆ క్రమంలో రాష్ట్ర రాజధాని ఇంఫాల్‌లో కొద్దిసేపు ఆమె మృతదేహాన్ని నిలిపారు. స్థానికులు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అయితే ఆమె అంత్యక్రియలు శుక్రవారం నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు వివరించారు. రాత్రి సమయంలో అంత్యక్రియలు నిర్వహించడం కూకీ తెగకు విరుద్ధమని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రార్థనలు, ప్రజల సందర్శన అనంతరం శుక్రవారం అంత్యక్రియలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆమె మృతదేహానికి కూకీ కమ్యూనిటీ దిమ్మాపూర్, కూకీ స్టూడెంట్స్ యూనియన్ నాగాలాండ్, నాగా కౌన్సిల్ దిమ్మాపూర్, దిమ్మాపూర్ డిస్ట్రిక్ట్ సిటిజన్స్ ఫోరమ్‌తోపాటు పలు రాజకీయ సంఘాల నేతలు ఘన నివాళులర్పించారు.విమానంలో అటెండెంట్‌గా లామ్నుంథెం సింగ్సన్ విధులు నిర్వహిస్తున్నారు. ఆమె కుటుంబం గతంలో ఇంఫాల్‌లోని ఓల్డ్ లంబులేన్ కాలనీలో నివాసముండేది. అయితే 2023లో మైతేయి, కూకీ జాతుల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆమె కుటుంబం కాంగ్పోక్పి పట్టణానికి తరలి వెళ్లింది. మరో వైపు ఇదే విమాన ప్రమాదంలో మైతేయి తెగకు చెందిన మరో యువతి మరణించింది. ఆమె సైతం విమానంలో అటెండెంట్‌గా విధులు నిర్వహిస్తోంది. ఆమె మృతదేహం ఇంకా ఇంఫాల్ చేరుకోలేదు.జూన్ 12వ తేదీ అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కొన్ని నిమిషాలకే కుప్పకూలి దగ్ధమైంది. ఈ విమానం బీజే హాస్టల్‌పై కూలింది. దీంతో విమానంలో ఒక్కరు మినహా మిగిలిన 229 మంది మరణించారు. అలాగే విమాన సిబ్బంది 12 మంది సైతం మరణించారు. అదే విధంగా బీజే హాస్టల్‌లో భోజనం చేస్తున్న 29 మంది మెడికోలు సైతం మృతి చెందారు. అయితే వీరి మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలిపోయాయి. ఈ నేపథ్యంలో ఆ మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి.. కుటుంబ సభ్యలకు అప్పగిస్తున్నారు. ఇప్పటి వరకు 198 మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించారు. వాటని వారి కుటుంబ సభ్యులు అందజేశారు. మరికొద్ది రోజుల్లో ఈ డీఎన్ఏ పరీక్షల ప్రక్రియ పూర్తికానుంది అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రి వెల్లడించింది.

పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయా?

ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వేళ కేంద్రమంత్రి కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ-నవభూమి:ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య రోజురోజుకూ తీవ్రతరం అవుతున్న యుద్ధంతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ యుద్ధంలోకి అమెరికా, చైనాలు రంగంలోకి దిగనున్నాయనే వార్తలు వస్తుండటం మరింత ఆందోళనకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ యుద్ధం మరింత తీవ్రం అయితే అంతర్జాతీయ చమురు ధరలపై ఈ యుద్ధం ప్రభావం తీవ్రంగా ఉంటుందని.. ఇప్పటికే నిపుణులు అంచనా వేశారు. దీంతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఆకాశాన్నంటుతాయనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఒకవేళ అదే జరిగితే దేశంలోనూ పెట్రోల్, డీజిల్ ధరలపై ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇవన్నీ ఊహాగానాలకు తెరదించుతూ కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ స్పందించారు. అంతర్జాతీయంగా చమురు ధరలపై ఇజ్రాయెల్ ఇరాన్ యుద్ధం ప్రభావం ఉంటుందని హర్దీప్ సింగ్ పూరీ అంగీకరించినప్పటికీ.. ప్రస్తుతానికి ఎటువంటి ముప్పు లేదని తేల్చి చెప్పారు. పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా, నియంత్రణలోనే ఉన్నాయని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. అంతర్జాతీయంగా చమురు కొరత లేదని.. ఈ పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం నిశితంగా గమనిస్తుందని తెలిపారు. అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగితే భారత్‌లోనూ పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతాయని జరుగుతున్న ప్రచారంపై హర్దీప్ సింగ్ పూరీ క్లారిటీ ఇచ్చారు.జూన్ 13వ తేదీ నుంచి ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని.. ఇది అంతర్జాతీయంగా బ్యారెల్ చమురు ధర పెరగడం ఖాయమని వార్తలు వస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా భారత్‌లోనూ పెట్రోల్, డీజిల్ ధరలపై పెంపు పక్కా అనే ఊహానాగాలను హర్దీప్ సింగ్ పూరీ కొట్టిపారేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చెలరేగుతున్న వేళ.. తీవ్ర అనిశ్చితి వాతావరణం ఏర్పడిందని.. అయితే ఈ పరిస్థితి నుంచి బయటపడగలమనే నమ్మకం కేంద్ర ప్రభుత్వానికి ఉందని స్పష్టం చేశారు. ప్రస్తుతానికైతే దేశంలో చమురు ధరల్లో ఎలాంటి మార్పు లేదని చెప్పిన కేంద్రమంత్రి.. అంతర్జాతీయంగా చమురుకు కొరత కూడా లేదని.. అందుకే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. ఇంజిన్ల భద్రత, తనిఖీలపై ఎయిరిండియా కీలక ప్రకటన

న్యూఢిల్లీ-నవభూమి:అహ్మదాబాద్ విమానాశ్రయంలో జూన్ 12న జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ప్రమాదానికి కారణాలు, ఇంజిన్ల భద్రత, నిర్వహణపై పలు ఊహగానాలు వెలువడుతున్న వేళ ఎయిరిండియా సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ కాంప్‌బెల్ విల్సన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అహ్మదాబాద్ సర్దార్ వల్లభభాయ్ ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన 36 సెకన్లకే కూలిపోయిన విమానం కుడివైపు ఇంజిన్‌కు 2025 మార్చిలో మరమ్మతులు చేశారని, ఎడమవైపు ఇంజిన్‌ను 2025 ఏప్రిల్‌లో తనిఖీ చేశారని ఆయన వెల్లడించారు. ప్రమాదానికి గురైన -171 విమానం ప్రధాన తనిఖీ చివరిసారిగా 2023 జూన్‌లో జరిగిందని, తదుపరి తనిఖీ 2025 డిసెంబరులో జరగాల్సి ఉందని చెప్పారు. విమానంలో ముందుగా ఎలాంటి లోపాలు గుర్తించలేదని, పైలట్లు కెప్టెన్ సుమీత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్ క్లైవ్ కుందర్‌లకు 13,400 గంటల ఫ్లయింగ్ అనుభవం ఉందని ఆయన తెలిపారు. ఈ ఘటనలో బ్లాక్ బాక్స్ లభ్యం కావడంతో విశ్లేషణ కోసం విదేశాలకు పంపే యోచనలో ఉన్నారు.ఈ విమాన ప్రమాదం తర్వాత ఎయిరిండియాకు చెందిన 128 విమానాల బృందంలో 33 బోయింగ్ 787 డ్రీమ్లైనర్లు ఉన్నాయని (ఇప్పుడు 32), వాటి భద్రతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. విమానం టేకాఫ్ అనం

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
10 హైదరాబాద్ శనివారం 21 జూన్ 2025

టీ/కాఫీ అలవాటును తగ్గించుకోవడానికి చిట్కాలు

మీరు ప్రతిరోజూ అధికంగా టీ లేదా కాఫీ తాగుతున్నట్లయితే, ఈ అలవాటును తగ్గించుకోవడానికి ఇక్కడ కొన్ని ఆచరణాత్మక చిట్కాలు ఉన్నాయి:

క్రమంగా తగ్గించండి: ఒక్కసారిగా మానేయడం కష్టం కాబట్టి, నెమ్మదిగా తగ్గించండి. ఉదాహరణకు, రోజుకు మీరు తాగే కప్పుల సంఖ్యను ఒకటి లేదా రెండు తగ్గించుకుంటూ రండి.పరిమాణాన్ని తగ్గించండి: పెద్ద కప్పులకు బదులుగా చిన్న కప్పులు వాడటం మొదలుపెట్టండి.

నీరు ఎక్కువగా తాగండి: మీకు టీ లేదా కాఫీ తాగాలనిపించినప్పుడు, మొదట ఒక గ్లాసు నీళ్లు తాగండి. కొన్నిసార్లు శరీరానికి ద్రవాలు అవసరమైనప్పుడు మనం వాటిని టీ/కాఫీగా పొరబడుతుంటాం.

హెర్బల్ టీలకు మారండి: కెఫిన్ లేని హెర్బల్ టీలు, గ్రీన్ టీ లేదా ఇతర సుగంధ టీలను ప్రయత్నించండి. ఇవి తాగే అలవాటును కొనసాగిస్తూనే కెఫిన్ తీసుకోవడాన్ని తగ్గిస్తాయి.

భోజనంతో పాటు తీసుకోండి: ఖాళీ కడుపుతో కాకుండా, భోజనం చేసిన తర్వాత టీ లేదా కాఫీ తీసుకోండి. ఇది యాసిడ్ ఉత్పత్తిని తగ్గిస్తుంది.

నిద్రకు ముందు వద్దు: నిద్రలేమి సమస్యలు ఉన్నవారు సాయంత్రం లేదా రాత్రిపూట టీ/కాఫీ తాగడం మానేయాలి. నిద్రపోవడానికి కనీసం 4-6 గంటల ముందు కెఫిన్ తీసుకోవడం ఆపేయాలి.

వేరే పనులతో దృష్టి మళ్లించండి: టీ/కాఫీ తాగాలనిపించినప్పుడు, వేరే పనులపై దృష్టి పెట్టండి వాకింగ్ వెళ్లడం, పుస్తకం చదవడం, లేదా ఇంకేదైనా మీకు ఆనందాన్నిచ్చే పని చేయడం.

నేస్తాల అక్షర యజ్ఞం



"ఒకసారి సంపాదిస్తే మనతోనే ఉండేది, ఎవరూ తీసుకోలేనిదీ, ఎంత పంచినా తరగనిది విద్య మాత్రమే. ఎన్నో కారణాలతో విద్యకు దూరమవుతున్న వారిలో భరోసా కల్పించాలనే చిన్న ప్రయత్నం మాది" అంటారు అదితి శ్రీవత్సన్, నేహా గోవిందరాజన్. ఈ చెన్నై అమ్మాయిలు ఏర్పాటు చేసిన 'బ్లూ లిలాక్ ఫౌండేషన్'... పుస్తక విరాళాలు, ఇతర కార్యక్రమాలతో సర్కారు బడుల్లో చదివే అట్టడుగు వర్గాల పిల్లల వికాసానికి దోహదం చేస్తోంది.

"పుస్తకాలను విరాళంగా సేకరించి, పేద పిల్లలకు పంచాలనే ఆలోచనను నా స్నేహితురాలు అదితి శ్రీవత్సన్ చెప్పినప్పుడు... నేను సంకోచించాను. ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలను చేపట్టడానికి తగినంత వయసు మాకు లేదనేది నా అభిప్రాయం. అప్పుడు అదితి "సమాజానికి ఏదైనా సేవ చెయ్యాలంటే ముప్ఫయ్యేళ్ళో, నలభయ్యేళ్ళో రానవసరం లేదు. మనస్ఫూర్తిగా చేసినప్పుడు ఎలాంటి అనుమానాలు అవసరం లేదు" అంది. 'నిజమే కదా!' అనిపించింది. ఆలస్యం చెయ్యకుండా మా 'బ్లూ లిలాక్ ఫౌండేషన్'కు శ్రీకారం చుట్టాం" అని గుర్తు చేసుకుంది నేహా గోవిందరాజన్. చెన్నైలో పుట్టి, పెరిగిన ఈ పదిహేడేళ్ళ అమ్మాయిలిద్దరూ మంచి స్నేహితులు. ప్లస్ వన్ విద్యార్థులు. పుస్తకాలంటే ఇష్టం. కనీస చదువులకు నోచుకోని పేద పిల్లలను చూసి ఇద్దరూ బాధపడేవారు. ఎలాంటి సాయమైనా విద్యకు సంబంధించినదే చెయ్యాలని గట్టిగా నిర్ణయించుకున్నారు. కిందటి ఏడాది వేసవి సెలవుల్లో... తమ ఆలోచనలకు ఒక రూపం ఇచ్చారు. తాతయ్య స్ఫూర్తితో...

"చదువుకొనే స్థోమత లేనివారికి ఏదైనా సాయం చేయాలనేది ఒక్కరోజులో నాకు కలిగిన ఆలోచన కాదు. సామాజిక ఒత్తిడుల కారణంగా మా అమ్మమ్మ అయిదో తరగతితోనే చదువు ఆపేయాల్సి వచ్చింది. ఈ సంగతి నాతో ఎన్నోసార్లు చెప్పి బాధపడింది. బాగా చదువుకోవాలనే కోరిక ఉన్నా... కుటుంబ, ఆర్థిక పరిస్థితుల వల్ల, మౌలిక వనరులు లేకపోవడం వల్లా ఎందరో తమ కలను నెరవేర్చుకోలేకపోతున్నారనే వాస్తవం నన్ను కలవరపెట్టేది. అయితే నా వంతుగా ఏదో చెయ్యాలనే స్ఫూర్తి... రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ అధికారి అయిన మా తాతయ్య ఎ.ఆర్.శ్రీధర్ నుంచి పొందాను. "మనకు ఉన్నదాన్ని పదిమందితో పంచుకోవడం మన బాధ్యత" అని ఆయన చెప్పిన మాటలు నాలో నాటుకుపోయాయి. ఒక రోజు మా ఇంట్లో పాత పుస్తకాలను సర్దుతున్నప్పుడు... దాదాపు వందకు పైగా నా పాత తరగతుల పుస్తకాలు కనిపించాయి. అవన్నీ దుమ్ము కొట్టుకుపోయాయి. వాటిని అవసరం ఉన్నవారికి ఇస్తే ప్రయోజనం ఉంటుందనిపించింది" అంటోంది అదితి. నేహాతో కలిసి ఆ పుస్తకాలను ఒక అనాథాశ్రమానికి తీసుకువెళ్ళింది. అక్కడ అట్టడుగువర్గాల అమ్మాయిలు కూడా ఆశ్రయం పొందుతున్నారు. వారికి ఈ పుస్తకాలను స్నేహితులిద్దరూ పంచిపెట్టారు. ఆ పిల్లల్లో ఉత్సాహాన్ని, ఆనందాన్ని చూసిన తరువాత... ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్ళాలనుకున్నారు.

మొదట్లో భయపడినా...

తొలి ప్రయత్నంగా.. షోలింగనల్లూర్‌లోని ఒక అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌కు వెళ్ళారు. పుస్తకాలు విరాళాలుగా ఇవ్వాలని కోరుతూ వాటి సేకరణ వెనుక ఉద్దేశాన్ని వివరించారు. ఎలాంటి స్పందన వస్తుందోనని మొదట భయపడ్డారు. కానీ అక్కడ నివసిస్తున్నవారు ఉత్సాహంగా స్పందించారు. తమ దగ్గర ఉన్న పాత పుస్తకాలు, తమకు అవసరం లేదనుకున్న పుస్తకాలు ఇచ్చారు. "కొద్ది రోజుల్లోనే 350 పుస్తకాలు వచ్చాయి. వాటిలో పాఠ్య పుస్తకాల నుంచి కాల్పనిక సాహిత్యం వరకూ ఉన్నాయి. వాటిని ఒక బాలికల పాఠశాలకు అందజేశాం. మా గురించి విన్న వారు పిలిచి మరీ పుస్తకాలు ఇవ్వడం ఆరంభించారు" అని చెప్పారు అదితి, నేహా.. క్రమంగా స్థానికంగా పనిచేసే సంస్థలు, ఇంటి యజమానుల సంఘాల్లో వారు భాగస్వాములయ్యారు. ఏడాది కాలంలో దాదాపు 4,700కు పైగా పుస్తకాలను పాఠశాలలకు అందజేశారు. వీటివల్ల 3,000 మందికి పైగా పిల్లలు ప్రయోజనం పొందుతున్నారు. అంతేకాదు, ఆరు లైబ్రరీల ఏర్పాటుకు కూడా ఈ స్నేహితులు దోహదం చేశారు.

ఆంగ్లం... ఆర్థికం

"ఇప్పుడు ఫౌండేషన్ కార్యకలాపాల పరిధిని విస్తరించాం. ప్రధానంగా రెండు అంశాల మీద దృష్టి పెట్టాం. అవి ఆంగ్ల భాషలో నైపుణ్యం, ఆర్థిక అక్షరాస్యత. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఎంతోమంది పిల్లలు ఇంగ్లీష్ విషయంలో ఇబ్బంది పడుతున్నారు. తప్పులు మాట్లాడతామనే భయంతో మాట్లాడడానికి సందేహిస్తున్నారు. ఈ పరిస్థితిని మార్చి, వారిలో ఆత్మవిశ్వాసం పెంచడం కోసం కార్యక్రమాలు చేపడుతున్నాం. ఆంగ్ల సంభాషణా నైపుణ్యాలను పెంచడం కోసం విద్యావేత్తలతో కలిసి ఒక పాఠ్య ప్రణాళిక రూపొందించాం" అంటోంది అదితి. అలాగే "జీవితం సక్రమంగా సాగాలన్నా, సురక్షితమైన భవిష్యత్తు కావాలన్నా ఆర్థిక విషయాల్లో నైపుణ్యం ఎంతో ముఖ్యం. అందుకే ఇంటి బడ్జెట్, ఆదా చేసుకోవడం, ఆర్థిక మోసాల బారిన పడకుండా ఉండడం లాంటి అంశాలను బోధిస్తున్నాం" అని చెబుతోంది నేహా. 'బ్లూ లిలాక్ ఫౌండేషన్' చేపడుతున్న కార్యక్రమాలు పలువురు విద్యార్థులను ఆకర్షించాయి. వారు తమ పాఠశాలల్లో 'బుక్‌డ్రైవ్'లను ఏర్పాటు చేస్తున్నారు. తద్వారా మరింతమందికి పుస్తకాలు ఉచితంగా అందించడానికి వీలవుతోంది. "మా స్నేహితురాలు తనుశ్రీ... ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఫౌండేషన్ వ్యవహారాల్లో మాకు తోడుగా ఉంది. ఏడాది క్రితం ఫౌండేషన్‌ను ప్రారంభించినప్పుడు ఇంత స్పందన వస్తుందని మేమనుకోలేదు. ఇప్పుడు ఇదొక పూర్తిస్థాయి ఉద్యమంగా రూపుదిద్దుకుంది. అవసరం ఉన్న ప్రతి విద్యార్థికి సాయం అందించాలన్నది మా లక్ష్యం. దాని కోసం కృషి చేస్తాం" అని చెబుతున్నారు అదితి, నేహా.

తెల్లసొనతో మెరుపులు..

గుడ్డులోని తెల్లసొనలో మేనిఛాయను పెంచే పోషకపదార్థాలు చాలా ఉంటాయి. అవి శిరోజాల టెక్చర్‌ని మెరిసేలా చేస్తాయి. జుట్టును ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుతాయి. చర్మంలో దెబ్బతిన్న టిష్యూలను బాగు చేసి చర్మం బిగువుగా ఉండేలా తోడ్పడతాయి. శిరోజాల పెరుగుదలకు సైతం సహకరిస్తాయి. తెల్లసొన చిట్కాలు కొన్ని...

. కీర పేస్టులో తెల్లసొన వేసి మెత్తగా చేసి ఆ పేస్టును ముఖానికి రాసుకొని 20 నిమిషాలు అలాగే ఉంచుకోవాలి. ఆ తర్వాత గోరువెచ్చటి నీళ్లతో ముఖాన్ని కడుక్కోవాలి. అలా వారానికి రెండుసార్లు చేయాలి. దీనివల్ల చర్మంలో కొల్లాజన్ పెరుగుతుంది. చర్మంలో రక్తప్రసరణ బాగా జరుగుతుంది. చర్మం మెరుస్తుంది.

చర్మకాంతిని తెల్లసొన పెంచుతుంది. తెల్లసొనలో ఒక టేబుల్‌స్పూను నిమ్మరసం, రెండు టేబుల్‌స్పూన్ల ఆలివ్ ఆయిల్ వేసి బాగా కలిపి ఆ పేస్టును ముఖానికి రాసుకుని పదిహేను నిమిషాలు అలాగే ఉంచుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం మృదువుగా తయారవడమే కాకుండా మేనిఛాయ కూడా పెరుగుతుంది.

వయసు కనిపించకుండా ఉండడానికి ఒక ఎగ్ తెల్లసొనలో చక్కెర, పెరుగు ఒక్కొక్క టేబుల్‌స్పూను వేసి పేస్టులా చేసి ముఖానికి రాసుకొని పదిహేను నిమిషాలు అలాగే ఉంచుకోవాలి. ఆతర్వాత ముఖాన్ని చల్లటి నీళ్లతో కడగాలి. దీనివల్ల చర్మం బిగువుగా అవడమే కాదు టోనింగ్ కూడా బాగా ఉంటుంది. చర్మంపై మచ్చలు పోతాయి. ఈ మాస్కు చర్మాన్ని బాగా శుభ్రం చేస్తుంది. దీనివల్ల వయసు కనపడదు. ఇలా వారానికి రెండుసార్లు మాస్కు వేసుకుంటే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

తెల్లసొనలోని పోషకాల వల్ల శిరోజాలు మెరవడంతోపాటు బాగా పెరుగుతాయి. దీనికి చేయాల్సిందేమిటంటే, తెల్లసొనలో కొద్దిగా ఆలివ్ ఆయిల్ వేసి మాడు బాగా మర్దనా చేసి అరగంటపాటు అలాగే ఉంచుకోవాలి. ఆ తర్వాత మైల్డ్ షాంపుతో తల రుద్ది, నీటితో శుభ్రపరచాలి.

పండ్లు తింటే బరువు తగ్గుతామా?

బరువు తగ్గడం కోసం రాత్రి భోజనానికి బదులుగా పండ్లు తినే ధోరణి ఇటీవల ఊపందుకుంది. అయితే పండ్లతో నిజంగానే బరువు తగ్గే వీలుందా? తెలుసుకుందాం!





మధ్యాహ్నం భారీగా భోంచేసినప్పుడు, రాత్రికి అంతగా ఆకలి వేయకపోవచ్చు. అలాంటి సందర్భాల్లో, లేదా అజీర్తి తలెత్తినప్పుడు రాత్రి భోజనానికి బదులుగా పండ్లతో సరిపెట్టుకోవడం మంచిదే! అయితే ప్రతి రాత్రీ పండ్లతో సరిపెట్టుకోవడం ఆరోగ్యకరం కాదంటున్నారు వైద్యులు. పండ్లలో ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు లోపిస్తాయి కాబట్టి ఇదే అలవాటును కొనసాగిస్తే పోషక లోపం తలెత్తే వీలుంటుంది. అలాగే రాత్రి పండ్లతో పొట్ట నింపుకోవడంతో, మరుసటి ఉదయానికి ఆకలి ఎక్కువై భారీ బ్రేక్‌ఫాస్ట్ చేసే అవకాశం ఉంటుందనీ, దాంతో అదనపు క్యాలరీలు శరీరంలోకి చేరిపోయే ప్రమాదం ఉంటుందని కూడా వైద్యులు హెచ్చరిస్తున్నారు. అలాగే పండ్లలో విటమిన్లు, పీచు, ఖనిజ లవణాలతో పాటు, సహజ చక్కెరలు కూడా ఎక్కువే! ఇవి రక్తంలోని చక్కెర మోతాదులను పెంచేస్తాయి. ఇదే అలవాటును దీర్ఘకాలం పాటు కొనసాగిస్తే, ఇన్సులిన్ రెసిస్టెన్స్ తలెత్తే ప్రమాదం కూడా ఉంటుంది. ఈ శక్తిని ఉపయోగించుకోలేకపోతే, కొవ్వుగా శరీరంలో పేరుకుపోతుంది. కాబట్టి ఈ సమస్యలు తలెత్తకుండా ఉండడం కోసం పండ్లను పెరుగు, నట్స్‌తో కలిపి తీసుకోవాలి. అలాగే రాత్రిపూట పండ్లను తినడానికి ఇష్టపడేవారు గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే, బెర్రీస్, యాపిల్స్, బొప్పాయి, పియర్స్ మొదలైన పండ్లను ఎంచుకోవాలి.

అతిగా టీ, కాఫీలు తాగితే వచ్చే సమస్యలు

కొందరికి ఉదయం, సాయంత్రం టీ లేదా కాఫీ తాగడం అలవాటు. అయితే వర్షాకాలంలో వాతావరణం మారి చిరుజల్లులు మొదలవగానే సమయంతో సంబంధం లేకుండా టీ తాగుతుంటారు....

అతిగా తాగితే

కొందరికి ఉదయం, సాయంత్రం టీ లేదా కాఫీ తాగడం అలవాటు. అయితే వర్షాకాలంలో వాతావరణం మారి చిరుజల్లులు మొదలవగానే సమయంతో సంబంధం లేకుండా టీ తాగుతుంటారు. ఇలా అతిగా టీ, కాఫీలు తీసుకోవడం వలన పలు అనారోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..టీ, కాఫీల్లో కెఫిన్ ఉంటుంది. ఇది కడుపులో యాసిడ్ ఉత్పత్తిని పెంచుతుంది. దాంతో గుండెలో మంట వచ్చే ప్రమాదముంది.

కడుపు ఉబ్బరం, ఎసిడిటి సమస్యలు కూడా వస్తాయి.

టీ, కాఫీలు అతిగా తాగడం వలన శరీరంలో చక్కెర స్థాయులు పెరిగిపోతాయి. ఫలితంగాడయాబెటిస్, ఊబకాయం వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

టీ, కాఫీ వలన కొలెస్ట్రాల్ పేరుకుపోయి, గుండె సంబంధిత వ్యాధులకు దారితీయవచ్చు.

కెఫిన్ మెలటోనిన్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. దాంతో నిద్ర సరిగా పట్టదు.టీ, కాఫీల్లో ఉండే సుక్రోజ్ కాలేయం, చిన్న ప్రేగు మీద చెడు ప్రభావం చూపుతుంది.

జీర్ణ సమస్యలు

టీ, కాఫీల్లో ఉండే కెఫిన్ కడుపులో యాసిడ్ ఉత్పత్తిని గణనీయంగా పెంచుతుంది. దీనివల్ల గుండెలో మంట (ఎసిడిటీ), కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయి. దీర్ఘకాలికంగా ఈ అలవాటు జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపి, అసౌకర్యాన్ని కలిగిస్తుంది.

రక్తంలో చక్కెర స్థాయులు, ఊబకాయం

అతిగా టీ, కాఫీలు తాగడం వలన శరీరంలో చక్కెర స్థాయులు పెరిగిపోతాయి. ముఖ్యంగా చక్కెర కలిపిన టీ లేదా కాఫీని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఇది జరుగుతుంది. ఫలితంగా, డయాబెటిస్, ఊబకాయం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఇది దీర్ఘకాలంలో శరీర మెటబాలిజంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది.

గుండె సంబంధిత వ్యాధులు

కొన్ని అధ్యయనాల ప్రకారం, టీ, కాఫీలు అతిగా తీసుకోవడం వలన కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగే అవకాశం ఉంది. ఇది రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోయి, గుండె సంబంధిత వ్యాధులకు దారితీస్తుంది. కాబట్టి, గుండె ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించేవారు టీ, కాఫీ వినియోగాన్ని నియంత్రించుకోవడం మంచిది.

నిద్రలేమి

కెఫిన్ అనేది ఒక ఉద్దీపన. ఇది నిద్రను ప్రేరేపించే మెలటోనిన్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. దాంతో రాత్రిపూట నిద్ర సరిగా పట్టదు, నిద్ర చక్రం దెబ్బతింటుంది. ఇది అలసట, ఏకాగ్రత లోపం వంటి ఇతర సమస్యలకు దారితీస్తుంది.

కాలేయం, చిన్న ప్రేగుపై ప్రభావం

టీ, కాఫీల్లో అధికంగా ఉండే సుక్రోజ్ (చక్కెర) కాలేయం చిన్న ప్రేగుపై చెడు ప్రభావం చూపుతుంది. చక్కెర అధికంగా తీసుకోవడం కాలేయానికి హానికరం, మరియు ఇది కాలక్రమేణా వివిధ ఆరోగ్య సమస్యలకు దారి తీయవచ్చు.

మార్కెట్లో మూడో రోజూ నష్టాలే

ముంబై-నవభూమి: భారత స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజు నష్టపోయాయి. గురువారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 82.79 పాయింట్లు కోల్పోయి 81,361.87 వద్దకు జారుకోగా.. నిఫ్టీ 18.80 పాయింట్ల నష్టంతో 24,793.25 వద్ద ముగిసింది. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధం రోజురోజుకూ తీవ్రతరమవుతుండటం, తత్ఫలితంగా ముడిచమురు ధరలు ఎగబాకుతున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అమ్మకాలను కొనసాగించడం ఇందుకు కారణమైంది. ప్రధాన కంపెనీలతో పోలిస్తే చిన్న, మధ్య స్థాయి షేర్లలో అమ్మకాల ఒత్తిడి అధికమైంది. దాంతో బీఎసఈ స్మాల్‌క్యాప్ సూచీ 1.77 శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.64 శాతం క్షీణించాయి.

హైదరాబాద్‌కు చెందిన కాంట్రాక్ట్ డ్రగ్ రీసెర్చ్, మాన్యుఫాక్చరింగ్ కంపెనీ సాయి లైఫ్ సైన్సెస్ లిమిటెడ్‌లో అంతర్జాతీయ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ టీపీజీ ఏషియా వాటా తగ్గించుకోనుంది. సాయి లైఫ్‌లో 6 శాతం వాటాకు సమానమైన 1.25 కోట్ల షేర్లను టీపీజీ ఏషియా బ్లాక్ డీల్స్ ద్వారా ఓపెన్ మార్కెట్లో విక్రయానికి పెట్టినట్లు తెలిసింది. షేరు కనీస ధరను రూ.710గా నిర్ణయించినట్లుగా సమాచారం. కంపెనీ ప్రస్తుత మార్కెట్ ధర కంటే 2.5 శాతం తక్కువ ఇది. తద్వారా టీపీజీ ఏషియాకు రూ.885 కోట్ల వరకు సమాకూరనుంది. సాయి లైఫ్ సైన్సెసలో టీపీజీ ఏషియా ప్రస్తుతం 24.73 శాతం వాటా కలిగి ఉంది. బీఎసఈలో సాయి లైఫ్ షేరు గురువారం 1.26 శాతం క్షీణించి రూ.729.20 వద్ద ముగిసింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

స్కూటీ ధర రూ.లక్ష.. ఫ్యాన్సీ నెంబర్ కోసం రూ.14 లక్షలు చెల్లించిన వ్యక్తి..!

ముంబై-నవభూమి: ఫ్యాన్సీ నెంబర్ల కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. చిన్న బండి కొన్నా సరే వాహనదారులు దానికి ఫ్యాన్సీ నెంబర్ ఉండేలా చూసుకుంటారు. ఇందుకోసం ఎంత ఖర్చు చేసేందుకైనా వెనకాడరు. తాజాగా హిమాచల్ ప్రదేశ్ కు చెందిన ఓ వ్యక్తి ఫ్యాన్సీ నెంబర్ కోసం ఏకంగా రూ.14 లక్షలు చెల్లించాడు. అది కూడా రూ.లక్ష విలువ చేసే యాక్టివా కోసం ఇంత చెల్లించాడు.

హమీర్‌పూర్)కు చెందిన సంజీవ్ కుమార్ రూ.లక్ష విలువైన యాక్టివా కొన్నాడు. అయితే, హిమాచల్ ప్రదేశ్ రవాణా శాఖ నిర్వహించిన ఆన్‌లైన్ వేలం ద్వారా HP21C-0001 నంబర్ ప్లేట్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ వేలంలో ఇద్దరు మాత్రమే పాల్గొనగా.. మరో వ్యక్తి ఈ నంబర్ ప్లేట్ కోసం రూ.13.5 లక్షలు చెల్లించేందుకు ముందుకొచ్చాడు. అయితే, సంజీవ్ కుమార్ దాన్ని రూ.14 లక్షలకు దక్కించుకున్నాడు. ఈ మొత్తాన్ని అతను రాష్ట్ర ప్రభుత్వ ఖాతాకు జమ చేయాల్సి ఉంటుంది. ఆ రాష్ట్రంలో ద్విచక్ర వాహనం కోసం జారీ చేసిన అత్యంత ఖరీదైన రిజిస్ట్రేషన్ నంబర్ ఇదే కావడం విశేషం. ఈ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు ఒక్కసారిగా అవాక్కవుతున్నారు. 'ఆ డబ్బుతో లగ్జరీ కారే వస్తుంది కద..', 'కేవలం యాక్టివాకు ఇంత డబ్బు పెట్టి నెంబర్ ప్లేటా..?', 'ఇదెక్కడి పిచ్చి' అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

చరిత్రలోనే అతిపెద్ద డేటా లీక్.. 16 బిలియన్ల పాస్‌వర్డ్‌లు హ్యాకర్ల చేతికి

ముంబై-నవభూమి: డేటా లీక్ ప్రస్తుతం అతిపెద్ద సమస్యగా మారింది. తాజాగా ఇంటర్నెట్ చరిత్రలోనే అతిపెద్ద డేటా లీక్) వెలుగులోకి వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 16 బిలియన్ల పాస్‌వర్డ్‌లు లీకైనట్లు తేలింది. చరిత్రలో అతిపెద్ద డేటా ఉల్లంఘనలో ఇది ఒకటని సైబర్ భద్రతా పరిశోధకులు తెలిపారు.

ఫోర్బ్స్‌లోని ఓ నివేదిక ప్రకారం.. ఆపిల్ ఫేస్‌బుక్, గూగుల్, గిట్‌హబ్, టెలిగ్రామ్ సహా వివిధ ప్రభుత్వ వెబ్‌సైట్ల యూజర్ల లాగిన్ వివరాలు హ్యాకర్ల చేతికి చేరాయి. అంతేకాదు వివిధ రకాల సామాజిక మాధ్యమాల యూజర్లకు సంబంధించిన వివరాలు కూడా లీకైనట్లు తేలింది.

గతంలో 184 మిలియన్ల యూజర్ల లాగిన్ వివరాలు, పాస్‌వర్డ్‌లు లీకైనట్లు సైబర్ సెక్యూరిటీ నిపుణులు తెలిపారు. ఇప్పుడు 16 బిలియన్‌ల లాగిన్ వివరాలు లీకైనట్లు వెల్లడించారు. అంతేకాదు, సైబర్ భద్రతా పరిశోధకులు మొత్తం 30 డేటాసెట్‌లను కూడా కనుగొన్నారు. ఒక్కో డేటాసెట్‌లో 3.5 బిలియన్ రికార్డులు ఉన్నట్లు గుర్తించారు. ఇందులో సోషల్ మీడియా, డెవలపర్ పోర్టల్స్, అనేక ప్రధాన కంపెనీల ఖాతాల లాగిన్ ఆధారాలు ఉన్నాయి. ఆయా సంస్థలకు చెందిన ఖాతాల్లో 2025 ప్రారంభం నుంచి లాగిన్ ఖాతాల వివరాలు డేటాసెట్‌లో రికార్డ్ అవుతున్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ డేటా లీక్ వెనుక అనేక గ్రూపుల ప్రమేయం ఉందని సైబర్ భద్రతా పరిశోధకులు భావిస్తున్నారు.

మళ్లీ పెరిగిన బంగారం ధరలు

ముంబై-నవభూమి: భౌగోళిక రాజకీయ అస్థిరతలు, వాణిజ్య యుద్ధాల నడుమ బంగారానికి డిమాండ్ అంతకంతకూ పెరుగుతూనే ఉంది. ఈ ఏడాది బంగారం ధరలు ఇప్పటివరకూ 30 శాతం మేర పెరిగాయి. ఇక నిన్నటితో పోలిస్తే నేడు కూడా బంగారం ధరల్లో స్వల్ప పెరుగుదల నమోదైంది. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం, శుక్రవారం ఉదయానికి దేశంలో 10 గ్రాముల 24 క్యారెట్‌ల బంగారం ధర స్వల్పంగా పెరిగి రూ. 1,01,080కు చేరుకుంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.92660గా ఉంది. ఇక 18 క్యారెట్‌ల 10 గ్రాముల బంగారం ధర రూ.75820గా ఉంది. కిలో వెండి ధర కూడా నిన్నటితో పోలిస్తే రూ.100 మేర పెరిగి రూ.1,12,100కు చేరుకుంది. పది గ్రాముల ప్లాటినం ధర రూ.37,340గా ఉంది.వివిధ నగరాల్లోని 10 గ్రాముల బంగారం (24కే,22కే,18కే) ధరలు ఇలా

చెన్నై: రూ.1,01,090బీ రూ.92,660బీ రూ.76,260
ముంబై: రూ.1,01,090బీ రూ.92,660బీ రూ.75,820
ఢిల్లీ: రూ.1,01,220బీ రూ.92,810బీ రూ.75,940
కోల్‌కతా: రూ.1,01,090బీ రూ.92,660బీ రూ.75,820
బెంగళూరు: రూ.1,01,090బీ రూ.92,660బీ రూ.75,820
హైదరాబాద్: రూ.1,01,090బీ రూ.92,660బీ రూ.75,820
కేరళ: రూ.1,01,090బీ రూ.92,660బీ రూ.75,820
పుణె: రూ.1,01,090బీ రూ.92,660బీ రూ.75,820
వడోదరా: రూ.1,00,980బీ రూ.92,710బీ రూ.75,860
అహ్మదాబాద్: రూ.1,00,980బీ రూ.92,710బీ రూ.75,860

అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 3,371.15 డాలర్లుగా ఉంది. అయితే, రాబోయే రెండు నెలల్లో ధరలు 8 నుంచి 10 శాతం మేర కరెక్షన్‌కు గురయ్యే అవకాశం కనిపిస్తోంది. ఏడాదిలోపు ధర 2800 డాలర్లకు పడిపోవచ్చన్న అంచనాలు ఉన్నాయి. భౌగోళిక అనిశ్చితులు మరింత సడలిస్తే ధర 2,400 డాలర్ల దిగువకు పడిపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదని మార్కెట్ నిపుణులు అంటున్నారు.

ఆకట్టుకునే శైలి, స్పోర్టీ క్యారెక్టర్‌తో కొత్త సిటీ స్పోర్ట్‌ను విడుదల చేసిన హెూండా

న్యూఢిల్లీ-నవభూమి: భారతదేశంలో ప్రీమియం కార్ల తయారీలో అగ్రగామిగా ఉన్న హెూండా కార్స్ ఇండియా లిమిటెడ్ న్యూ సిటీ స్పోర్ట్‌ను విడుదల చేసింది. ఇది తన ప్రసిద్ధ మిడ్-సైజ్ సెడాన్ హెూండా సిటీకి ఒక సరికొత్త బోల్డ్ ఎడ్జ్‌ను అందిస్తుంది. వివేకవంతులైన యువ కొనుగోలు దారులను వ్యక్తిత్వ నైపుణ్యంతో ఆకర్షించేలా తయారు చేసిన సిటీ స్పోర్ట్, నలుపు రంగు యాక్సెంట్‌లతో, స్పోర్టీ ఎక్స్‌టీరియర్ స్టైలింగ్, కాంట్రాస్టింగ్ ఎరుపు హైలైట్‌లతో ప్రీమియం ఆల్ బ్లాక్ ఇంటీరియర్‌లు, ప్రత్యేకమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందించే యాంబియంట్ లైటింగ్‌ను అందిస్తుంది. 'లైఫ్ ఈజ్ ఎ స్పోర్ట్' అనే ట్యాగ్‌లైన్‌ను ప్రతిధ్వనిస్తూ, కొత్త సిటీ స్పోర్ట్ శక్తి, విశ్వాసం, రహదారిపై అలాగే జీవితం రెండింటిలోనూ ప్రత్యేకంగా నిలబడాలనే అభిరుచితో జీవించే వారు వేడుక చేసుకునేలా ఉంటుంది.సిటీ స్పోర్ట్ పరిమిత యూనిట్లలో సిటీ లైనప్‌లో కొత్త గ్రేడ్‌గా అందుబాటులో ఉంటుంది. ఇది ప్రత్యేకతను కోరుకునే వారి కోసం తయారైంది. ఇది (ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్)లో 3 వర్ణాల ఎంపికలు: రేడియంట్ రెడ్ మెటాలిక్, ప్లాటినం వైట్ పెర్ల్ మెటియోరాయిడ్ గ్రే మెటాలిక్‌లలో లభిస్తుంది.కొత్తగా విడుదల చేస్తున్న దాని గురించి హెూండా కార్స్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ సేల్స్ వైస్ ప్రెసిడెంట్ కునాల్ బెహ్ల్ మాట్లాడుతూ, "న్యూ సిటీ స్పోర్ట్ వ్యక్తిత్వాన్ని, ఉత్సాహభరితమైన డ్రైవింగ్ అనుభవాన్ని విలువైనదిగా భావించే యువ కొనుగోలుదారుల ఆకాంక్షలను తీర్చేలా రూపుదిద్దు కుంది. ఇది స్పోర్టీ ఎక్స్‌టీరియర్, ఇంటీరియర్ స్టైల్, డ్రైవింగ్ చేయడానికి సరదాగా ఉండే పనితీరును, హెూండా సిటీ ప్రసిద్ధి చెందిన రోజువారీ వినియోగాల పరిపూర్ణ మిశ్రమాన్ని ఇది మరింత ఆకర్షణీయమైన ధరతో అందుబాటులోకి వస్తోంది" అని వివరించారు.

హెూండా సిటీ స్పోర్ట్ ముఖ్యాంశాలు:

డైనమిక్ ఎక్స్‌టీరియర్ ప్రెజెన్స్ -

సిటీ స్పోర్ట్ దాని అద్భుతమైన ఎక్స్‌టీరియర్‌తో దృష్టిని ఆకర్షిస్తుంది. స్పోర్టీ బ్లాక్ గ్రిల్ వెంటనే బోల్డ్ టోన్‌ను సెట్ చేస్తుంది. ఇది స్పోర్టీ బ్లాక్ ట్రంక్ లిప్ స్పాయిలర్, గ్లోసీ బ్లాక్ షార్క్ ఫిన్ యాంటెన్నా, ప్రత్యేకమైన స్పోర్ట్ చిహ్నంతో అనుసంధానమై ఉంటుంది. సిల్హౌట్ మల్టీ-స్పోక్ స్పోర్టీ గ్రే అల్లాయ్ వీల్స్, బ్లాక్‌లు (వెలుపల వెనుక వీక్షణ మిర్రర్లు) ద్వారా మరింత మెరుగుపరచబడింది.

క్రీడా స్ఫూర్తితో నడిచే ఇంటీరియర్ క్రాఫ్ట్‌మ్యాన్‌షిప్ - ప్రీమియం లెదర్ బ్లాక్ సీట్లు ప్లష్ సాఫ్ట్ డోర్ ఇన్సర్ట్‌లతో ఇమ్మర్సివ్ స్పోర్టీ బ్లాక్ క్యాబిన్ ఇంటీరియర్‌లో ఉంటుంది. సీట్లు, డోర్ ఇన్సర్ట్‌లు మరియు స్టీరింగ్ వీల్‌పై కాంట్రాస్టింగ్ రెడ్ స్టిచ్ ప్యాటర్న్ కలిగి ఉంటాయి. డార్క్ థీమ్ బ్లాక్ రూఫ్ లైనింగ్ పిల్లర్‌లకు మరింత విస్తరించి ఉంటుంది. స్పోర్టీ డార్క్ రెడ్ డాష్ గార్నిష్ గ్లోసీ బ్లాక్ ఏసీ వెంట్స్‌తో డైనమిజం శక్తివంతమైన టచ్ జోడించి, దాని స్పోర్టీ క్యారెక్టర్, ఖచ్చితమైన వివరాలను చాటి చెబుతుంది. స్పోర్టీ క్యాబిన్, ఎనర్జిటిక్ డ్రైవ్ సౌందర్యానికి సరిపోయేలా సంక్లిష్టంగా ఉంచబడిన 7-కలర్ రిథమిక్ యాంబియంట్ లైట్ క్యాబిన్ అనుభవాన్ని ఒక మెట్టు పైకి తీసుకెళ్తుంది.

ఎనర్జిటిక్ డ్రైవ్ -హెూండా రిఫైన్డ్ 1.5 ఱ- పెట్రోల్ ఇంజిన్ 20 కంప్లైంట్ ద్వారా , ప్యాడిల్ షిఫ్ట్‌తో జతచేయబడి 121 పవర్, 145 టార్క్ మరియు 18.4 ఇంధన మైలేజీని అందిస్తుంది. సిటీ స్పోర్ట్ మృదువుగా ఉంటూ, ఉత్సాహభరితమైన పనితీరును అందిస్తుంది. ఆకర్షణీయమైన డ్రైవ్‌తో సామర్థ్యాన్ని సంపూర్ణంగా సమతుల్యం చేస్తుంది. హెూండా సెన్సింగ్ స్మార్ట్, ఇంట్యూటివ్ అధునాతన భద్రతను అందించడంతో ఇది ప్రతి సవాలును ముందుగానే ఎదుర్కొంటుంది.

ధర రూ.లో:ఆకర్షణీయమైన ప్రారంభ ధరకు అందించబడిన సిటీ స్పోర్ట్, అత్యుత్తమ శైలి పనితీరును సులభంగా అందుబాటులోకి తెస్తుంది:

మారన్ సోదరుల మధ్య వివాదం.. సన్ టీవీ షేర్లు 4 శాతం పతనం

ముంబై-నవభూమి: మారన్ సోదరుల మధ్య వివాదం.. సన్ టీవీ షేర్ల పతనానికి కారణమైంది. ఇవాళ ఆ ఛానల్ షేర్లు 4 శాతం డౌన్ అయ్యాయి. డీఎంకే ఎంపీ, మాజీ కేంద్ర మంత్రి దయానిధి మారన్.. తన సోదరుడు కళానిధి మారన్‌కు లీగల్ నోటీసులు పంపారు. సన్ టీవీ నెట్‌వర్క్ చైర్మెన్‌గా కళానిధి మారన్ వ్యవహరిస్తున్నారు. 2003లో జరిగిన షేర్ల లావాదేవీలపై అంశంపై కళానిధి మారన్‌తో పాటు ఆయన భార్య కావేరి కళానిధికి దయానిధి మారన్ లీగల్ నోటీసులు ఇచ్చారు. సన్ టీవీ టేకోవర్ సమయంలో తప్పుడు విధానాలు, తప్పుడు పాలనతో అక్రమాలకు పాల్పడినట్లు కళానిధి మారన్‌పై దయానిధి మారన్ విమర్శలు చేశారు.కోఆర్డినేటెడ్ పద్ధతిలో ఆర్థిక నేరాలకు తన సోదరుడు పాల్పడినట్లు దయానిధి మారన్ తన అఫిడవిట్‌లో తెలిపాడు. చీటింగ్, మనీ ల్యాండరింగ్‌కు కూడా పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసు ఆ కేసులో దర్యాప్తు చేపట్టనున్నట్లు నోటీసులో పేర్కొన్నారు. తండ్రి మురసోలీ మారన్ 2003లో మృతిచెందారు. అయితే ఆ తర్వాత జరిగిన సన్ టీవీ షేర్లు అప్పగింతలో వివాదం నెలకొన్నట్లు తెలుస్తోంది.వీలునామా రాయకుండానే తండ్రి చనిపోయారని, అందుకే 2003 నాటి ప్రకారం షేర్ల పంపకం జరగాలన్నారు. సెబీ, ఆర్బీఐ, ఎస్ఎఫ్ఐఓ, ఈడీ, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీలు ఈ విచారణలో పాల్గొనాలని కళానిధికి నోటీసులో తెలిపారు. కంపెనీలో కళానిధి మారన్‌కు 75 శాతం వాటా ఉన్నది. అది మార్కెట్ విలువ 25 వేల కోట్లు. సన్ టీవీ నెట్‌వర్క్ లో తమిళం, తెలుగు, హిందీ, బెంగాలీ భాషలు ఉన్నాయి. ఎఫ్ఎం రేడియో స్టేషన్లు ఉన్నాయి. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఉంది.

తమిళనాడులోని చెన్నైలో ఫోక్స్‌వ్యాగన్ ఇండియా
తన మొదటి పెర్ఫార్మెన్స్ సెంటర్‌ను ప్రారంభించింది

చెన్నై-నవభూమి: ఫోక్స్‌వ్యాగన్ ఇండియా తమిళనాడులోని చెన్నైలో దేశంలోనే మొట్టమొదటి పెర్ఫార్మెన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. గోల్ఫ్ టిగువాన్ -లైన్ కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వినియోగదారులకు మెరుగైన రిటైల్ అనుభవాన్ని అందిస్తుంది. చెన్నైలోని మౌంట్ రోడ్‌లో ప్రారంభించిన కొత్త పెర్ఫార్మెన్స్ సెంటర్ భారతదేశం అంతటా ప్రారంభించబడే నూతన మల్టీ టచ్‌పాయింట్‌లలో మొదటిది. బ్రాండ్ రాష్ట్రంలో తన రెండవ పెర్ఫార్మెన్స్ సెంటర్‌గా ఫోక్స్‌వ్యాగన్ చెన్నైని కూడా ప్రారంభించింది.ఈ రెండు కొత్త ప్రారంభోత్సవాలతో తమిళనాడులో బ్రాండ్ నెట్‌వర్క్ బలం ఇప్పుడు 27 విక్రయాలు, 19 సర్వీస్ టచ్‌పాయింట్‌లకు చేరుకుంది. భారతదేశంలోని మార్కెట్లలో మెరుగైన రిటైల్ అనుభవాన్ని అందించేందుకు బ్రాండ్ వ్యూహాత్మక దృష్టికి ఇది నాంది పలికింది.ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిన టిగువాన్ %=%-లైన్, ఐకానిక్ గోల్ఫ్ ం ఇటీవల ప్రవేశపెట్టడంతో, ఫోక్స్‌వ్యాగన్ 'ప్రోగ్రెసివ్ పెర్ఫార్మెన్స్' అనే తన దార్శనికతను భారతీయ వినియోగదారులకు అందించి, ఈ ప్రపంచ స్థాయి కార్లను సొంతం చేసుకునే అవకాశాన్ని కల్పించింది.ఫోక్స్‌వ్యాగన్ ఇండియా బ్రాండ్ డైరెక్టర్ నితిన్ కోహ్లీ మాట్లాడుతూ, "టిగువాన్ -లైన్, గోల్ఫ్ వంటి గ్లోబల్ ఐకాన్‌ల ఇటీవలి విడుదల ఇప్పుడు ఉన్నతమైన భారతీయ కస్టమర్ ఆకాంక్షలకు ఉపయోగపడుతోంది. ప్రీమియం, ప్రోగ్రెసివ్ పెర్ఫార్మెన్స్ వ్యూహానికి అనుగుణంగా, ఈ పెర్ఫార్మెన్స్ సెంటర్‌ల ద్వారా మా రిటైల్ అనుభవాన్ని మెరుగుపరచాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. కొత్త టచ్‌పాయింట్‌లు వినియోగదారులు, ప్రాస్పెక్ట్‌లతో నిమగ్నమవ్వయ్యేందుకు మాకు సహాయపడతాయి. ఇవి మరింత ప్రోగ్రెసివ్, ప్రీమియం కొనుగోలు అనుభవాన్ని అందిస్తాయి" అని వివరించారు.కొత్త పెర్ఫార్మెన్స్ సెంటర్ ప్రారంభోత్సవం గురించి ఫోక్స్‌వ్యాగన్ మౌంట్ రోడ్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ ఉప్పుస్వామి మాట్లాడుతూ, "ఫోక్స్‌వ్యాగన్ ఇండియాతో భాగస్వామ్యం చేసుకుని దేశంలో మొట్టమొదటి పెర్ఫార్మెన్స్ సెంటర్‌ను ప్రారంభించడం మాకు సంతోషంగా ఉంది. కొత్త గోల్ఫ్ టిగువాన్ -లైన్ ప్రదర్శనలో ఉండటంతో, ఫోక్స్‌వ్యాగన్ నుంచి మెరుగైన రిటైల్ అనుభవానికి వినియోగదారులను స్వాగతించేందుకు మేము సంతోషిస్తున్నాము, మా మౌంట్ రోడ్ షోరూమ్‌లో అద్భుతమైన కొత్త వాతావరణంలో బ్రాండ్ తాజా ప్రీమియం, ప్రోగ్రెసివ్, పెర్ఫార్మెన్స్ మొబిలిటీ ఆఫర్‌లను హైలైట్ చేస్తున్నాము" అని తెలిపారు.కొత్త పెర్ఫార్మెన్స్ సెంటర్‌లను వినియోగదారులకు దృశ్యం, ధ్వని, వాసన, స్పర్శ రుచిపై దృష్టి సారించిన ఉన్నతమైన రిటైల్ అనుభవాన్ని అందించడానికి రూపొందించి, అభివృద్ధి చేశారు. ఈ పెర్ఫార్మెన్స్ సెంటర్‌లు ఇటీవల ప్రారంభించబడిన కార్‌లైన్‌లు, టిగువాన్ లైన్, గోల్ఫ్ కోసం వివేకవంతమైన వినియోగదారుల సమూహాన్ని తీర్చగలవు. ఇవి ప్రీమియం సౌందర్యంతో పాటు, ప్రత్యేక అనుభవాలను అందిస్తాయి. ఈ కొత్త ఫెసిలిటీలలోని మానవశక్తి ఈ ఐకానిక్ కార్‌లైన్‌ల సాంకేతిక సామర్థ్యాలు, లైనేజ్‌ను అర్థం చేసుకోవడానికి బాగా సన్నద్ధమై ఉందని ఫోక్స్‌వ్యాగన్ నిర్ధారించింది.

దళపతి విజయ్ ఒక ఏడాదిని మరింత గొప్పగా మార్చారు!
టాటా ప్లే బింగేలో ఆయన నటించిన అతిపెద్ద హిట్‌లను వీక్షించండి!

తన అద్భుతమైన ఆకర్షణ, హై-ఆక్టేన్ యాక్షన్, ప్రేక్షకులను మెప్పించే డ్యాన్స్ మూవ్‌లకు గుర్తింపు దక్కించుకున్న ఈ తమిళ సూపర్‌స్టార్, ఒక ఏడాది పెద్దవాడు కాగా, భారతీయ సినిమాలో అతని వారసత్వం కాలక్రమేణా దృఢంగా వేళ్లూనుకుంటోంది. యాక్షన్ బ్లాక్‌బస్టర్‌ల నుంచి భావోద్వేగ డ్రామాల వరకు, విజయ్ స్థిరంగా బాక్సాఫీస్‌ను బంగారంగా మార్చారు. ఆయన సినిమాలు లక్షలాది మంది హృదయాలలో చోటు సంపాదించాయి. ఈ ప్రత్యేక రోజున, దళపతి పరిణామాన్ని ప్రదర్శించే నాలుగు అద్భుతమైన చిత్రాలను- నటుడు, ఐకాన్ మరియు మార్పు క్రమాన్ని మళ్లీ అవలోకిద్దాం. ఈ వారాంతంలో %ఝ్ఘ్రాశ్రీఖఎ దీఱఅస్త్రవ%లో 30ం ఓటీటీ ప్లాట్‌ఫారాలలో అతని ఐకానిక్ బ్లాక్‌బస్టర్‌లతో మీరు వేడుక చేసుకోండి. లెజెండ్‌లు కొవ్వొత్తులు, కేక్ కన్నా ఎక్కువ అర్హులు కనుక, వారు పూర్తి స్థాయి సామూహిక వేడుకకు అర్హులు!

వారిసు:ఫ్యామిలీ స్టార్ మాస్ అప్పీల్, కుటుంబంలోని భావోద్వేగాల మరొక పరిపూర్ణ సమ్మేళనంతో తిరిగి వస్తాడు. తన తండ్రి అనారోగ్యం అతన్ని ఆ సందర్భానికి ఎదగమని బలవంతం చేసిన తర్వాత కార్పొరేట్ యుద్ధభూమిలోకి తిరిగి తప్పనిసరిగా వచ్చిన తప్పిపోయిన కొడుకు కథను వారిసులో చూడవచ్చు. విజయ్ ఆకర్షణీయమైన విజయ్ రాజేంద్రన్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రం భావోద్వేగాలు, బోర్డు రూమ్ యుద్ధాలు, సోదరభావ నాటకాల రోలర్ కోస్టర్. వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించిన వారిసు హృదయం, వీరత్వం, హై డ్రామాను సమానంగా అందిస్తుంది - టాటా ప్లే బింజ్‌లో మాత్రమే చూడండి!మాస్టర్..

క్లాష్ ఆఫ్ ది టైటాన్స్ గందరగోళం నియంత్రణలోకి వచ్చినప్పుడు, మాస్టర్ పుడతాడు. ఈ యాక్షన్-ప్యాక్డ్ బ్లాక్‌బస్టర్‌లో, విజయ్ యువ నేరస్థులను సంస్కరించేందుకు పంపబడిన, వెంటాడే గతంతో కూడిన నిశ్చల ప్రొఫెసర్‌గా జేడీ పాత్రను పోషించారు- కానీ త్వరలోనే అతను ప్రమాదకరమైన, క్రూరమైన విరోధితో ఘర్షణ పడతాడు. విజయ్ సేతుపతి పరిపూర్ణ శత్రువుగా నటించడంతో, ఈ లోకేష్ కనగరాజ్ దర్శకత్వం అభిమానులకు ఒక విందుగా నిలిచింది. స్టైలిష్ స్లో-మోషన్ షాట్‌లు, ఉత్తేజకరమైన సంగీతం, ఇద్దరు విజయ్‌ల మధ్య ఎపిక్ ముఖాముఖితో నిండి ఉంది. తెరపై దళపతి ఉనికి దేనికీ తక్కువ కాదని మాస్టర్ అందరికీ గుర్తు చేశాడు. ఈ మాస్టర్(పీస్)ని- టాటా ప్లే బింజ్‌లో మాత్రమే పట్టుకోండి!తలైవా..కొంతమంది పురుషులు అనుసరించడానికి, మరికొందరు నాయకత్వం వహించేందుకు జన్మిస్తారు. తలైవా ఒక నిర్లక్ష్య యువకుడిని తన తండ్రి స్థానంలోకి అడుగుపెట్టి, నగరంలోని నేరస్థుల అండర్ వరల్డ్‌ను ఎదుర్కోవడానికి ఇష్టపడని నాయకుడిగా ఎలా మారుతాడో చూపిస్తుంది. ఎ.ఎల్.విజయ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పంచ్ డైలాగ్‌లు, రాజకీయ నేపథ్యాలు, దృఢమైన భావోద్వేగ బీట్‌లు ఉన్నాయి, ఈ ఉత్కంఠభరితమైన డ్రామా విజయ్‌ను పరిణతి చెందిన, పొరలు, యాక్షన్‌తో నిండిన అవతారంలో చూపిస్తుంది. అతని 'నేను లీడర్‌ను కాదు రా, అంతకు మించి!' (నా లీడర్ ఇల్లడా, తలైవా!) అనే డైలాగ్ ఇప్పటికీ అభిమానుల మనస్సులలో ప్రతిధ్వనిస్తుంది. ఆ స్టార్ అభిమానులకు అదో గీతంగా మారింది.

రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గినా.. ఎగిసిపడుతున్న ఆహార-ఇంధనేతర ఉత్పత్తుల ధరలు

కోల్‌కతా-నవభూమి: వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం గత నెలలో తగ్గుముఖం పట్టడం దేశ ఆర్థిక వ్యవస్థకు శుభ శకునమే అయినప్పటికీ.. ఆహారేతర, ఇంధనేతర ద్రవ్యోల్బణాలు ఇంకా ఎక్కువగానే ఉండటం ఆందోళనకరమేనని ప్రముఖ రేటింగ్స్ ఏజెన్సీ క్రిసిల్ లిమిటెడ్ అభిప్రాయపడింది. మే నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 2.8 శాతంగానే ఉన్నది. ఆహార ద్రవ్యోల్బణం దిగిరావడం కలిసొచ్చింది. అయితే వరుసగా 4 నెలల నుంచి ఆహార-ఇంధనేతర ద్రవ్యోల్బణాలు 4 శాతంపైనే కదలాడుతుండటం మాత్రం ఆమోదయోగ్యం కాదని క్రిసిల్ అంటున్నది. ఆహార, ఇంధన ఉత్పత్తులు మినహా మిగతా వాటి ధరలు ఎక్కువగా ఉన్నాయని గుర్తుచేస్తున్నది. ఈ పరిస్థితులు ఇలాగే ఉంటే కీలకమైన రిటైల్ ద్రవ్యోల్బణం మళ్లీ విజృంభించే ప్రమాదం ఉందని, ఇదే జరిగితే దేశ ఆర్థిక వ్యవస్థకు ఇబ్బందేనని వ్యాఖ్యానించింది. ద్రవ్యోల్బణం పెరుగుదల దేశంలో బలపడుతున్న డిమాండ్‌కు అద్దం పడుతుందని అంటూనే.. ధరలకు కళ్లెం వేయాల్సిన అవసరం ఉందనీ చెప్తున్నది. కాగా, దేశీయ పరిస్థితుల కంటే అంతర్జాతీయ ఆర్థిక ఒడిదొడుకులే ద్రవ్యోల్బణం పెరుగుదలకు దారితీస్తున్నాయని క్రిసిల్ పేర్కొన్నది.

బంగారం ధరలపై..

దేశంలో బంగారం ధరలు అంతర్జాతీయ పరిణామాలకు అనుగుణంగా కదులుతున్నాయని క్రిసిల్ తెలిపింది. గోల్డ్ రేట్లపై దేశీయ కారణాల ప్రభావం చాలా తక్కువేనని కూడా పేర్కొన్నది. అయితే రిటైల్ ద్రవ్యోల్బణంలో బంగారం ధరల వాటా 1.1 శాతంగా ఉంటుందన్నది. కానీ ఆహార-ఇంధనేతర ద్రవ్యోల్బణాలపై పసిడి విలువ ప్రభావం ఎక్కువేనని వివరించింది. ఇతర దేశాలతో పోల్చితే భారత్‌లో బంగారం వినియోగం ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణంగా పేర్కొన్నది.

రెండు నెలల కనిష్ఠానికి రూపాయి

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 హైదరాబాద్ శనివారం 21 జూన్ 2025

ఎవరినీ కించపరచలేదు

'కన్నప్ప' చిత్రంలో బ్రాహ్మణులనుగాని, ఇతర కులాల వారికిగాని కించపరచలేదని చిత్ర రచయితల్లో ఒకరైన ఆకెళ్ల శివప్రసాద్ అన్నారు. మంచు విష్ణు టైటిల్ రోల్‌లో నటిస్తున్న భక్తిరస ప్రధాన చిత్రం 'కన్నప్ప' ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమాలోని బ్రహ్మానందం, సప్తగిరి పాత్రల పేర్లు తమ వర్గాన్ని అపహాస్యం చేసేలా ఉన్నాయని బ్రాహ్మణ సంఘాలు కోర్టుకెక్కాయి.

ఈ వివాదంపై రచయిత ఆకెళ్ల శివప్రసాద్ మాట్లాడుతూ 'ఈ చిత్రాన్ని ధూర్జటి రచించిన శ్రీకాళహస్తి మహాత్మ్యం ఆధారంగా తెరకెక్కించాం. ఇందులోని ప్రతి పాత్రను అద్భుతంగా తీర్చిదిద్దారు. ఈ చిత్రాన్ని శ్రీకాళహస్తి దేవస్థానం ప్రధాన అర్చకులకు చూపించాం. వారు ఎంతో గొప్పగా ఉందని ప్రశంసించారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఈ సినిమాను తీశారు. ఏ వర్గం వారిని కించపరిచే ఉద్దేశ్యం చిత్రబృందానికి లేదు. దయచేసి వదంతులను నమ్మొద్దు' అని కోరారు. ఈ చిత్రానికి ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు.

సినిమా

డ్రాగన్‌లో టాలీవుడ్ నేచురల్ బ్యూటీ!

యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో పాన్ ఇండియాలో డ్రాగన్- తెరకె క్కుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో తారక్‌కి జోడీగా రుక్మిణీ వసంత్ నటిస్తోంది. సౌత్ భామల్ని హీరో యిన్లగా ఎంపిక చేయడం అన్నది ప్రశాంత్ నీల్ కి సెంటిమెంట్. కేజీఎఫ్‌లో శ్రీనిధి శెట్టి అలాగే ఛాన్స్ అందుకుంది. అటుపై తీసిన సలార్ లోనూ శ్రుతి హాసన్ కి అలాగే అవకాశం వచ్చింది.-డ్రాగన్ సెట్స్ లో ఉన్న సమయంలో రుక్మిణీ వసంత్ కి తెలుగు ఆఫర్లు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. నిర్మాతలు అడ్వాన్స్ లు చెల్లించడానికి రెడీగా ఉన్నారు. ఇంకా ఈ సినిమాలో చాలా బలమైన పాత్రలు కనిపించనున్నాయి. ఇదే చిత్రంలో తెలుగు నటి ఆనంది కి కూడా ఛాన్స్ వచ్చిందిట. అమ్మడిని ఓ కీలక పాత్రకు ఎంపిక చేసినట్లు సమాచారం. ఫ్లాష్ బ్యాక్ లో వచ్చే కొన్ని సన్నివేశాల్లో ఆనంది పాత్ర కీలకంగా ఉంటుందని అంటున్నారు.ఇదే నిజమైతే ఆనంది కెరీర్ టర్నింగ్ తీసుకున్నట్లే . ఇప్పటికే తెలుగు, తమిళ్ లో చాలా సినిమాలు చేసింది. కానీ స్టార్ హీరోల చిత్రాల్లో అవకాశాలకు మాత్రం దూరంగానే ఉంది. ట్యాలెంటెడ్ బ్యూటీ అయిన సరైన అవకాశాలు రాకపోవడంతో పెద్దగా వెలుగులో కి రాలేకపోయింది. కానీ డ్రాగన్ అవకాశం గనుక నిజమైతే ఆనంది కెరీర్ కొత్త టర్నింగ్ తీసుకుంటుంది. సక్సస్ అయితే పాన్ ఇండియాలో గుర్తింపు దక్కుతుంది.ఇటీవలే రిలీజ్ అయిన భైరవంలో ఆనంది నటించిన సంగతి తెలిసిందే. కానీ ఆ సినిమా అంచనాలు అందుకోలేదు. ప్రస్తుతానికి తమిళ్ అవకాశాలు కూడా చేతిలో లేవు. ఈ నేపథ్యంలో డ్రాగన్ ఛాన్స్ అమ్మ డికి బిగ్ రిలీఫ్ అనొచ్చు. ఆనంది కెరీర్ ప్రారంభించి ఇప్పటికే దశాబ్దం దాటిన సంగతి తెలిసిందే.

యోగా డే.. తరలివచ్చిన సినీతారలు

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన యోగా డే కౌంట్‌డౌన్ శుక్రవారం కలర్‌ఫుల్‌గా మారింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు లతో పాటు పలువురు కేంద్రమంత్రులు, బీజేపీ నేతలు,పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు యోగాసనాలు వేశారు.ఆపై సినీ తారలు తేజ సజ్జా సాయుధరమ్ తేజ్ , మీనాక్షి చౌదరి ఖుష్బూ వంటి తారలు సైతం తరలివచ్చి ప్రొగ్రాంకు కొత్త కళ తీసుకు వచ్చారు. తమ ప్రసంగంతో అక్కడికి చ్చిన వారిలో ఉత్తేజం నింపారు. అందరితో పాటుగా యోగా చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మోదీ ప్రధాని అయిన తర్వాత భారత దేశం ప్రపంచానికి ఇచ్చిన అద్భుతమైన బహుమతి యోగా అని అన్నారు. ఈ యోగాను ప్రపంచవ్యాప్తంగా గుర్తించారని.. మోదీ నాయత్వంలో యావత్ ప్రపంచంలో ఉన్న 2 వందల దేశాల నాయకులు, ప్రజలు యోగాను ఆచరిస్తున్నారంటే.. ప్రతి భారతీయుడు గర్వించాల్సిన విషయమని కిషన్ రెడ్డి అన్నారు.

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన యోగా దినోత్సవ కౌంట్‌డౌన్ శుక్రవారం కలర్‌ఫుల్‌గా మారింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులతో పాటు సినీ తారలు కూడా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ నేతలు పెద్ద సంఖ్యలో హాజరై యోగాసనాలు వేశారు. వారితో పాటు భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు కూడా ఉత్సాహంగా యోగా చేశారు.సినీ తారల మెరుపులుతేజ సజ్జా, సాయి ధరమ్ తేజ్, మీనాక్షి చౌదరి, ఖుష్బూ వంటి సినీ తారలు ఈ కార్యక్రమానికి విచ్చేసి కొత్త కళను తీసుకువచ్చారు. వీరు అందరితో పాటు యోగా చేయడమే కాకుండా, తమ ప్రసంగాలతో అక్కడికి వచ్చిన వారిలో ఉత్తేజం నింపారు. వీరు

మెగా ఫోన్ పట్టనున్న చందమామ?

నటి కాజల్ అగర్వాల్ మెగా ఫోన్ పట్టనున్నారు. కెరీర్ పీక్స్ ఉన్నప్పుడే తన చిరకాల మిత్రుడు గౌతమ్ కిచ్లుని పెళ్లాడేసి, వైవాహిక బంధంలోకి అడుగుపెట్టిన ఈ అందాల చందమామ.. 'భగవంత్ కేసరి'తో సెకండ్ ఇన్నింగ్స్ మొదలపెట్టారు. ఆ సినిమా ఘన విజయం సాధించినా ఆ క్రెడిట్ అంతా బాలకృష్ణ, అనిల్ రావిపూడిల ఖాతాలో పడిపోవడంతో కాజల్‌కి మాత్రం ఆ స్థాయి అవకాశం మళ్లీ రాలేదు.ఈ నెలలోనే ఆమె పార్వతీదేవి పాత్రలో నటించిన 'కన్నప్ప' చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే రెండు దశాబ్దాల తన అనుభవాన్నంతా క్రోడీకరించి, ఓ చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించేందుకు కాజల్ సిద్ధమయ్యారని బీటౌన్ టాక్. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికార ప్రకటన విడుదల కానుంది.

కుబేరా ఎలా ఉందంటే..

నాగార్జున ధనుష్ రష్మిక కాంబినేషన్‌లో రూపొందిన సౌత్ ఇండియా మోస్ట్ ఏవైటెడ్ మూవీ కుబేర ఎన్నో అంచనాల మధ్య ప్రపంచవ్యాప్తంగా నేడు (శుక్రవారం 20 జూన్)న ప్రేక్షకుల ఎదుటకు వచ్చింది. ఇప్పటికే విదేశాలలో ఈ చిత్రం ప్రదర్శితం అవగా మరికొన్ని ప్రాంతాల్లో ప్రీమియర్స్ వేశారు. దీంతో సినిమా చూసిన వారంతా ఎలా ఉందో చెబుతూ తమ అనుభవాలను, ఎలా అనిపించిందనే అంశాలను పంచుకుంటూ సోషల్ మీడియా వేదికగా పోస్టులు చేస్తున్నారు.

మరి వారి రివ్యూలు ఎలా ఉన్నాయో చూద్దాం.శుక్రవారం తెల్లవారుజాము నుంచే ఈ సినిమాపై వీక్షకులు తమ అభిప్రాయాలు పంచుకుంటుండగా చాలామంది సినిమాను ఆకాశానికి ఎత్తేస్తున్నారు. ఫస్టాప్ మైండ్ బ్లోయింగ్‌గా ఉందని, ముఖ్యంగా ధనుష్ ఎంట్రీ తర్వాత మూవీ అదిరిపోయిందని పోస్టులు పెడుతున్నారు. ధనుష్ తప్ప మరెవరూ ఈ పాత్ర చేయలేరని, మరోసారి నేషనల్ అవార్డ్ రావడం పక్కా అంటూ చాలామంది కామెంట్స్ సైతం చేస్తున్నారు. ఇక నాగార్జున రోల్ కూడా ఊహించని విధంగా ఎక్స్ట్రార్డినరీగా ఉందని క్యారెక్టర్ ఫర్‌పక్ట్‌గా సూట్ అయిందని అంటున్నారు. రష్మికకు కూడా గత శేఖర్ కమ్ముల సినిమాలలోని పాత్రల లాగానే మంచి పాత్ర పడిందని తన కెరీర్ బెస్ట్ ఇచ్చిందని ప్రశంసలు కురిపిస్తున్నారు.అయితే ఫస్టాప్ కన్నా సెకండాఫ్ అది కూడా ఫ్రీ క్లైమాక్స్‌లో కాస్త లాగ్ అనిపించిందని, అదేవిధంగా మూవీ రన్ టైం మినహా సినిమా అద్భుతంగా ఉందని, శేఖర్ కమ్ముల తన స్టామినాను నిరూపించుకున్నాడని, తను ఎందుకు ప్రత్యేకమో ఈ చిత్రంతో మరోమారు చాటి చెప్పాడని అంటున్నారు. ప్రధానంగా మూవీ కథ, డైలాగ్స్, దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం సినిమాను ఓ రేంజ్‌కు తీసుకెళ్లాయని పేర్కొంటున్నారు. సెకండాఫ్‌లో వచ్చే ఎమోషన్ సీన్లు సినిమాకు ప్రాణమని ఇది ప్రతి ఒక్కరూ చూడాల్సిన చిత్రమని తెలుపుతూ అనేక మంది 3 నుంచి 4.5 పాయింట్ల వరకు రేటింగ్ ఇస్తూ కుబేర బ్లాక్‌బస్టర్ అని తేల్చేస్తున్నారు.

ప్రియాంక చోప్రాతో మహేష్ రొమాన్స్!

గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా- సూపర్ స్టార్ మహేష్ రొమాన్స్ కి ఛాన్స్ ఉందా? ఆ ఛాన్స్ రాజమౌళి తీసు కునే తీసుకుంటున్నాడా? అంటే అవుననే చిన్న లీక్ అందుతుంది. సాధారణంగా రాజమౌళి సినిమాల్లో రొమాన్స్ కనిపించదు. ఉన్నా? ఉన్నాదా? లేదా? అన్నట్లే ఉంటుంది. అంటే బాహుబలిలో ప్రభాస్-తమన్నా మధ్య చెరువు గట్టున సాగిన రొమాన్స్ లా. జక్కన్న సినిమాల్లో అశ్వీల సన్నివేశాలకు ఛాన్స్ ఇవ్వరు. ఆయన ఫోకస్ అంతా పాత్రలు..కథపైనే పెట్టి పనిచేస్తాడు. అవసరమైతే అర గంట సినిమా నిడివి పెంచు తానంటాడు తప్ప! బోల్డ్ సన్నివేశాలు తనవల్ల కాదంటాడు. బాహుబలి, ఆర్ ఆర్ ఆర్ ద్వారా ఆ విషయం అర్థమైంది. అంతకు ముందు తీసిన సినిమాల్లో కూడా ఎలాంటి రొమాన్స్ ఉండదు. కానీ ఎస్ ఎస్ ఎంబీ 29 లో మాత్రం హీరో-హీరోయిన్ మధ్య రొమాన్స్ డిమాండ్ చేస్తోందిట. %శ్రీంశీ =ఖుఎ% - అజిత్ తో మరో బిగ్ స్టార్.. కన్నప్ప తరువాత ఇలా.. ఆఫ్రికన్ బ్యాక్ డ్రాప్ లో సాగే స్టోరీ కావడం.. కథ చాలా వరకూ అడవిలో సాగుతుంది. పైగా అడ్వెంచర్ థ్రిల్లర్ . సోలోగా సాగే కౌబోయ్ ప్రయాణంలో మెరుపులా తారసపడిన ప్రియాంక మధ్య పరిచయ సన్నివే శాల్లోనే కొంత రొమాన్స్ రాసినట్లు లీకులందుతున్నాయి. కథ తయారీలో రాజేంద్ర ప్రసాద్ ఇలా ఉండా లని డిజైన్ చేసారుట. పెద్దాయన అంత క్లారిటీ రాసారంటే? రాజమౌళి కూడా నో ఛాన్స్ అనే అవకాశం ఉండదు. కన్విన్స్ అయి తీసే అవకాశం ఉంటుంది. సీన్స్ విషయంలో రాజమౌళి రాజీ పడరు. కానీ రొమాంటిక్ సన్నివేశాలంటే కాస్త తెగించి తీయాల్సి ఉంటుంది. ఈ సినిమా ద్వారా కొన్ని రూల్స్ ను రాజమౌళి బ్రేక్ చేయక తప్పేలా లేదు. ఇప్పటికే రెండు షెడ్యూళ్ల షూటింగ్ పూర్తయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం థర్డ్ షెడ్యూల్ జరుగుతుంది. తదుపరి కెన్యా పయనం ఉంటుంది.

గ్యాప్‌ను బ్యాలెన్స్.. కీర్తి

మహానటి సినిమాతో తిరుగులేని నటిగా ప్రూవ్ చేసుకున్న కీర్తి, కెరీర్ బాగా రన్ అవుతున్న టైమ్ లో పెళ్లి చేసుకుని మ్యారేజ్ లైఫ్ లోకి అడుగుపెట్టింది. పెళ్లికి ముందు కీర్తి సురేష్ బాలీవుడ్ లో ఎంట్రీ ఇస్తూ చేసిన బేబీ జాన్ సినిమాలో కెరీర్లో ఎన్నడూ లేనంతగా గ్లామర్ ఒలకబోసింది. కానీ ఆ సినిమా ఫ్లాప్ అవడంతో కీర్తి చేసిన గ్లామర్ షో మొత్తం వేస్ట్ అయిపోయింది. బేబీ జాన్ తో పాటూ పెళ్లికి ముందు కీర్తి చేసిన అక్క వెబ్ సిరీస్ లో కూడా అమ్మడు కాస్త హాట్ గానే కనిపించనుందని తెలుస్తోంది. అయితే పెళ్లి తర్వాత కొన్నాళ్ల పాటూ మ్యారేజ్ లైఫ్ ను ఎంజాయ్ చేయాలనే ఉద్దేశంతో రెస్ట్ లో ఉన్న కీర్తి ఇప్పుడు మళ్లీ కెరీర్ ను ఫుల్ స్పీడ్ లో పరుగులు పెట్టించాలని చూస్తోందట. అందులో భాగంగానే మళ్లీ తన కెరీర్ పై ఫోకస్ చేయబోతుందని తెలుస్తోంది. బాక్సాఫీస్ వద్ద వచ్చిన గ్యాప్ ను బ్యాలెన్స్ చేయడానికి కీర్తి వరుస సినిమాలతో ప్రేక్షకుల్ని పలకరించబోతున్నట్టు సమాచారం. అందులో భాగంగానే లేడీ ఓరియెంటెడ్ సినిమాగా తెరకెక్కిన రివాల్వర్ రీటా సినిమాను ఆగస్ట్ 27న రిలీజ్ చేయనున్నట్టు రీసెంట్ గా అనౌన్స్‌మెంట్ వచ్చింది. దీని కంటే ముందుగా సుహాస్ తో చేసిన ఉప్పు కప్పురంబు సినిమాతో ఆడియన్స్ ను పలకరించనుంది కీర్తి. అయితే ఉప్పు కప్పురంబు సినిమా థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలో రిలీజ్ కానుంది. జులై 4 నుంచి ప్రైమ్ వీడియోలో ఉప్పు కప్పురంబు స్ట్రీమింగ్ కు రానున్నట్టు మేకర్స్ రీసెంట్ గానే అనౌన్స్ చేశారు.

క్రీడా

గిల్ సేనకు కఠిన సవాల్

లీడ్స్-నవభూమి: పాతికేళ్ల కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా తొలిసారిగా సుదీర్ఘ ఫార్మాట్‌లో ఆడబోతోంది. క్రీడాభిమానులు ఆత్రు తగా ఎదురుచూస్తున్న ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ సిరీస్ శుక్రవారం నుంచే ఆరంభం కాబోంది. అలాగే ఇందులో భాగంగా జరిగే తొలి టెస్టుకు హెడింగ్లీ వేదిక కానుంది. అయితే దశాబ్దాలుగా జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, స్పిన్నర్ అశ్విన్ లేకుండానే భారత జట్టు ఇప్పుడు బరిలోకి దిగాల్సిన పరిస్థితి. అదికూడా అత్యంత కఠిన పరిస్థితులు ఎదురయ్యే ఇంగ్లండ్ గడ్డపై కావడం గమనార్హం. ప్రస్తుతం సంధిదశలో ఉన్న జట్టును కోచ్ గంభీర్ సహకారంతో కెప్టెన్ గిల్ ఎలా ముందుకు తీసుకెళ్లగలడన్న ఆసక్తి నెలకొంది. గత 93 ఏళ్లుగా ఇక్కడ పర్యటిస్తున్నా.. కేవలం మూడు సార్లు (1971, 1986, 2007) మాత్రమే భారత జట్టు సిరీసను సాధించిందంటేనే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇక హెడింగ్లీలో భారత జట్టు ఏడుసార్లు ఆడితే ఓ మ్యాచ్ డ్రా చేసుకుని కేవలం రెండింట్లోనే నెగ్గింది.

స్వర్ణాల వేటలో షణ్ముఖి గణేశ్

సింగపూర్-నవభూమి: ఆసియా కప్ స్టేజ్-2లో ఆంధ్రప్రదేశ్ ఆర్చర్లు అదరగొడుతున్నారు. విజయవాడకు చెందిన షణ్ముఖి నాగసాయి బుద్ధి మరో రెండు పతకాలు ఖరారు చేసుకోగా.. నాయుడుపేట ఆర్చర్ గణేశ్ మణిరత్నం తిరుమూరు టీమ్ స్వర్ణ పోరుకు చేరుకొంది. గురువారం మొత్తంగా ఐదు టీమ్ ఈవెంట్లలో భారత జూనియర్ ఆర్చర్లు ఫైనల్స్‌కు చేరుకొన్నారు. మహిళల కాంపౌండ్ టీమ్ సెమీసలో షణ్ముఖి, తేజల్, తనిక్షతో కూడిన భారత జట్టు 230-229తో నాలుగో సీడ్ కజకిస్థాన్‌పై గెలిచింది. కాంపౌండ్ మిక్స్‌డ్‌లో షణ్ముఖి-కుశాల్ జంట 155-154తో ఇండోనేసియా జంట నురిసా డియాన్ అష్రఫ్-ప్రిమా విష్ణు వర్ధనపై నెగ్గి ఫైనల్‌కు చేరుకొంది. కాంపౌండ్ పురుషుల టీమ్ సెమీసలో కుశాల్ దలాల్, గణేశ్ తిరుమూరు, మిహిర్ అపార్‌ల త్రయం షూటాఫలో ఆస్ట్రేలియాపై నెగ్గింది. విష్ణు చౌదరి, పరాజ్ హుడా, జుయెల్ సర్కార్‌లతో కూడిన పురుషుల రికర్వ్ టీమ్ 5-1తో బంగ్లాదేశ్‌ను ఓడించింది. స్వర్ణ పోరులో జపాన్‌తో భారత్ తలపడనుంది. రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ సెమీసలో వైష్ణవి పవార్-విష్ణు చౌదరి జంట 5-3తో సింగపూర్ జోడీపై గెలిచింది.

సీజన్ తొలి టైటిల్‌పై నీరజ్ గురి

పారిస్-నవభూమి: ఇటీవలే 90 మీటర్ల మార్క్‌ను అందుకున్న భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా ఇప్పుడికసీజన్ తొలి టైటిల్‌పై దృష్టి సారించాడు. ఈక్రమంలో శుక్రవారం జరిగే పారిస్ డైమండ్ లీగ్‌లో విజేతగా నిలవాలని పట్టుదలగా ఉన్నాడు. కానీ జర్మనీ దిగ్గజం జులియన్ వెబర్, రెండుసార్లు వరల్డ్ చాంపియన్ అండర్సన్ పీటర్స్ (గ్రెనడా) నుంచి చోప్రాకు తీవ్ర పోటీ ఎదురు కానుంది. పారిస్ డైమండ్ లీగ్ బరిలో దిగుతున్న ఏడుగురు త్రోయర్లలో ఐదుగురు 90 మీ. మార్క్‌ను చేరుకున్న వారే కావడం గమనార్హం. ఈ లీగ్ 'వాండా డైమండ్ లీగ్' యూ ట్యూబ్ చానెల్‌లో ప్రత్యక్ష ప్రసారమవుతుంది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**